పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

N 24 NEWS AWJA NEWS MEDIA TODAY


Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 109 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మంగళవారం 21-7-2026 పేజీలు 12 వెల 5/-


# 11 లక్షలతో ఒక్కో ఇల్లు

## ప్రభుత్వ వాటా రూ.5 లక్షలు.. రిజిస్ట్రేషన్ ఉచితం

**లబ్ధిదారుల వాటా రూ.6 లక్షలు**
**నాలుగు దఫాల్లో చెల్లించేలా వెసులుబాటు**
**528 చ.అడుగుల ఫ్లాట్.. క్యూర్‌లో ఇందిరమ్మ ఇళ్లకు విధివిధానాలు**
**నేటి నుంచి ఆగస్టు 10 వరకు దరఖాస్తులు**
**ఆన్‌లైన్, వాట్సాప్ ద్వారా అవకాశం**
**ఫీజు రూ.100.. ఈఎండీ రూ.10 వేలు**
**24 నియోజకవర్గాల్లో లక్ష ఎల్ఐజీ ఇళ్లు**
**బహుళ అంతస్తుల విధానంలో నిర్మాణం**
**తొలి దశలో 16 సెగ్మెంట్‌ల్లో 480 ఇళ్ల చొప్పున**
**వచ్చే ఏడాది ఈ ఇళ్లనుంచే బోనాలు: పొంగులేటి**




**హైదరాబాద్, జూలై 20 మీడియా టుడే**
కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పరిధిలో 'ఇందిరమ్మ ఇండ్లు' పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. క్యూర్ పరిధిలోని 24 నియోజకవర్గాలకుగాను తొలి విడతగా 16 నియోజకవర్గాల్లో ఎల్ఐజీ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. పైలట్ ప్రాజెక్టుగా నియోజకవర్గానికి 480 ఇళ్ల చొప్పున నిర్మాణం చేపట్టనుంది. బహుళ అంతస్తుల విధానంలో నిర్మించే ఈ ఇళ్లను ఫ్లాట్‌ల రూపంలో లబ్ధిదారులకు అందించనుంది. ఒక్కో ఫ్లాట్ విస్తీర్ణం 528 చదరపు అడుగులు ఉండనుండగా.. దీని నిర్మాణ వ్యయం రూ.11 లక్షలు కానుంది. ఇందులో రూ.5 లక్షలు ప్రభుత్వ వాటా కాగా, రూ.6లక్షలు లబ్ధిదారుల వాటాగా నిర్ణయించారు. అయితే ఈ రూ.6 లక్షలను నాలుగు విడతలుగా చెల్లించే వెసులువాటు కల్పించనున్నారు. మొత్తంగా ఒక్కో చదరపు అడుగుకు రూ.1,136 చొప్పున ధరకు లబ్ధిదారులకు ఇళ్లు అందనున్నాయి. ఈ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి విధివిధానాలు, అర్హతలు, మార్గదర్శకాలను సోమవారం సచివాలయంలో క్యూర్ పరిధిలోని పలువురు ఎమ్మెల్యేలు, హౌసింగ్ శాఖ కమిషనర్ వి.పి.గౌతమ్‌తో కలిసి మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. క్యూర్ పరిధిలో తొలి విడతగా ఇప్పటికే స్థలాలు గుర్తించిన 16 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్టుగా ఇళ్ల నిర్మాణం చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ ఇళ్ల కోసం దరఖాస్తులను ఈ నెల 21 నుంచి ఆగస్టు 10 వరకు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ హౌసింగ్ బోర్డు వెబ్‌సైట్, మీ-సేవ, వాట్సాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు నన్నారు. దరఖాస్తు ఫీజు రూ.100, ఇంటి (టోకెన్ అడ్వాన్స్) ఈఎండీ రూ.10 వేలు కలిపి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ప్రాజెక్టు పూర్తయ్యాక లాటరీ విధానంలో ఇళ్లను కేటాయిస్తామని, ఇల్లు దక్కనివారికి దరఖాస్తు ఫీజు మినహా ఈఎండీ నగదును వెంటనే చెల్లిస్తామని అన్నారు. కాగా, ఇంటి రిజిస్ట్రేషన్‌ను లబ్ధిదారు పేరుపై ఉచితంగా చేస్తున్నామని, అయితే 10 ఏళ్లు ఇంటిని విక్రయించుకునే అవకాశం లేదని చెప్పారు. రుణాల కోసం మాత్రం బ్యాంకుల్లో ఆ సేల్‌డీడ్‌ను పెట్టుకోవచ్చన్నారు. గతంలో ప్రభుత్వాల నుంచి ఎలాంటి ప్రయోజనం పొందినా ఈ పథకం వర్తించబోదని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి వచ్చిన దరఖాస్తులను 360 డిగ్రీల కోణంలో పరిశీలించాకే ఆమోదిస్తామన్నారు. తొలి విడతలో 7,680 ఫ్లాట్లను నిర్మించనున్నట్టు పేర్కొన్నారు.గుర్తించిన నియోజకవర్గాల్లో 10 అంతస్తుల్లో భవనాలను నిర్మించనున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. అందులో ఒక్కో ఫ్లాటు (హాలు, ఒక బెడ్‌రూమ్, కిచెన్, టాయిలెట్) కలిపి 528 చదరపు అడుగులు ఉంటుందన్నారు. గత పాలకుల అనాలోచిన నిర్ణయంతో హైదరాబాద్‌కు 30-35 కిలోమీటర్ల దూరంలో ఇళ్లను నిర్మించడం వల్ల తమ జీవనోపాధికి ఇబ్బందిగా మారిందన్న ఉద్దేశంతో లబ్ధిదారులెవరూ ఆ ఇళ్లలోకి వెళ్లలేదన్నారు. కేవలం 8-9వేల మంది మాత్రమే ఆ నివాసా ల్లోకి వెళ్లారని, మిగిలిన వారు మంజూరు పత్రాలు మాత్రమే తీసుకున్నారని వెల్లడించారు. క్యూర్ పరిధిలోని 24 నియో జకవర్గాలను ఒక యూనిట్‌గా తీసుకుని, ఆ నియోజకవర్గంలో ఉంటున్న వారికి అక్కడే ఇల్లు అందించేలా బహుళ అంతస్తుల విధానంలో ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నట్టు వివరించారు. రూ.100-200 కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలాల్లో పేదలకు ఇళ్లను నిర్మించి ఇస్తున్నామని, ఇంటితోపాటు ఇంటి కింద వచ్చే అన్‌డివైడెడ్ ల్యాండ్ కింద రూ.40-60 లక్షల విలువ చేసే స్థలాన్ని ఆ ఇంటి మహిళ పేరుతో రిజిస్ట్రేషన్ చేసి ఇస్తామని చెప్పారు.

# త్రిపుర డీజీపీ ఆత్మహత్య!

**తన కార్యాలయంలోని వాష్‌రూమ్‌లో**
**ఉరివేసుకొన్న ఉన్నతాధికారి ధన్‌ఖడ్**
**వివరాలను వెల్లడించిన సీఎం మాణిక్ సాహా**
**విచారణ జరపాలని ప్రతిపక్షాల డిమాండ్**



**అగర్తలా, జూలై 20:**
త్రిపుర డీజీపీ అనురాగ్ ధన్‌ఖడ్ (60) ఆత్మహత్య చేసుకున్నారు. సోమవారం అగర్తలాలోని పోలీస్ ప్రధాన కార్యాలయంలోని తన వాష్‌రూమ్‌లో ఉరి వేసుకొని ప్రాణాలు తీసుకున్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి మాణిక్ సాహా వెల్లడించారు. 'తన చాంబర్‌లోని వాష్‌రూమ్‌లో డీజీపీ ధన్‌ఖడ్ ఉరివేసుకున్న స్థితిలో కనిపించారు. ఆస్పత్రికి తరలించగా అప్పటికే ఆయన మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ధన్‌ఖడ్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాను. ఆయన కుటుబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా' అని సాహా ఫేస్‌బుక్‌లో పేర్కొన్నారు. పోస్టుమార్టం అనంతరం ధన్‌ఖడ్ మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించామని.. వారు ఉత్తరప్రదేశ్ మీరట్‌లోని పూర్వీకుల ఇంటికి తీసుకెళ్లనున్నారని అధికారులు తెలిపారు. 1994 బ్యాచ్ త్రిపుర క్యాడర్‌కు చెందిన అనురాగ్ ధన్‌ఖడ్‌కు భార్య, ఓ కుమారుడు ఉన్నారు. గతేడాది మేలో డీజీపీగా బాధ్యతలు చేపట్టిన ఆయన.. 11 నెలల్లో పదవి విరమణ చేయాల్సి ఉంది. ధన్‌ఖడ్ అంతకుముందు త్రిపుర డైరెక్టర్ జనరల్ (ఇంటెలిజెన్స్)గా విధులు నిర్వర్తించారు. ఇటు సీబీఐలోనూ పనిచేసిన ధన్‌ఖడ్.. పలు కీలక కేసులను దర్యాప్తు చేశారు. డీజీపీ అనురాగ్ ఆత్మహత్యపై నిష్పాక్షిక విచారణ జరపాలని ప్రతిపక్ష పార్టీలు సీపీఎం, కాంగ్రెస్ డిమాండ్ చేశాయి. ఘటనపై విచారణకు త్రిపుర హైకోర్టు పర్యవేక్షణలో సిట్ ఏర్పాటు చేయాలని అసెంబ్లీలో ప్రతిపక్ష నేత జిత్రేంద చౌదరి కోరారు. డీజీపీ మరణం చుట్టూ ఉన్న రహస్యాన్ని ఛేధించాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే సుద?పరాయ్ బర్మన్ అన్నారు. ధన్‌ఖడ్ ఇలా చేస్తారని ఎప్పుడూ అనుకోలేదని.. పోస్టుమార్టం నివేదిక వచ్చే వరకు సంయమనం పాటించాలని త్రిపుర బీజేపీ అధ్యక్షుడు అభిషేక్ దేబ్రాయ్ కోరారు.

# దీక్షను కొనసాగిస్తా..

## పోలీసుల చర్య కలచివేసింది: వాంగ్ చుక్



**న్యూఢిల్లీ, జూలై 20: మీడియా టుడే**
కాక్రోచ్ జనతాపార్టీ పిలుపుతో చేపట్టిన చలో పార్లమెంటు ప్రదర్శనపై పోలీసుల దమనకాండకు నిరసనగా తన నిరశన దీక్ష కొనసాగిస్తానని వాంగ్ చుక్ స్పష్టం చేశారు. "ఎంపీలతో పార్లమెంటులో మాట్లాడేందుకు కాక్రోచ్ జనతాపార్టీ యువ నాయకులను అనుమతించాలి. లేదంటే ఆస్పత్రిలో తనను కలిసేందుకు వారిని అనుమతించాలి" అని తేల్చిచెప్పారు. ఈ మేరకు ఆయన చేతిరాతతో కూడిన ప్రకటనను వాంగ్ చుక్ భార్య గీతాంజలి 'ఎక్స్‌లో పోస్టు చేశారు. శాంతియుత ప్రదర్శనను అడ్డుకుని యువకులను నిర్బంధించిన పద్ధతి తనను కలచివేసిందని అందులో వాంగ్‌చుక్ తెలిపారు. కాగా, యువకుల ప్రదర్శన నడుస్తుండగానే, కాక్రోచ్ జనతాపార్టీ నాయకులు సౌరవ్ దాస్, అశుతోశ్ రెంకాలతో కేంద్ర మంత్రి జేపీ నడ్డా భేటీ అయ్యారు. తమ డిమాండ్ల జాబితాను ఆయనకు నాయకులు అందించారు. ఆ తర్వాత కొద్దిసేపటికే తన నిరశనను కొనసాగించాలని వాంగ్‌చుక్ నిర్ణయం తీసుకున్నారు. అంతకుముందు... చలో పార్లమెంటులో పాల్గొనేందుకు తాత్కాలికంగా డిశ్చార్జి చేయాలంటూ సఫ్దర్‌జంగ్ ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు వాంగ్‌చుక్ లేఖ రాశారు. కాగా, సఫ్దర్‌గంజ్ ఆస్పత్రిలో వాంగ్‌చుక్‌కు అందిస్తున్న వైద్యంపై నివేదిక ఇవ్వాలని ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. మెరుగైన వైద్యం కోసం వాంగ్ చుక్‌ను ప్రైవేటు ఆస్పత్రికి తరలించాలని ఆయన భార్య గీతాంజలి వేసిన పిటిషన్ మంగళవారం విచారణకు రానుంది.

# గంజాయి మత్తులో యువకుల బీభత్సం


## కారు టైరు ఊడినా నిప్పులు చెరుగుతూ ముందుకే.. ఇద్దరి అరెస్టు

**చెన్నై, జూలై 20 మీడియా టుడే**
తమిళనాడులోని సేలం జిల్లా ఎరుమపాళ్యం రహదారిలో గంజాయి మత్తులో భయాందోళనలు కలిగించేలా కారును నడిపిన ఇద్దరు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. మరో ఇద్దరి కోసం గాలిస్తున్నారు. కారు టైరు ఊడిపోయినా పట్టించుకోకుండా వేగంగా వెళ్తున్న కారు, ఎగిసిపడుతున్న నిప్పు రవ్వల దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మొదట ఓ కారును బలంగా ఢీకొట్టడంతో కారు టైరు పగిలి విడిపోయింది. అయినా కారును ఆపకుండా రిమ్ముతో వేగంగా ముందుకు వెళ్లారు. దీంతో రహదారిపై ఆ కారు నిప్పులు చెరుగుతూ సాగింది. కొద్ది దూరం పోయాక కారు ఆగిపోయింది. అప్పటికే కారును వెంబడించిన కొందరు ద్విచక్ర వాహనదారులు కారు వద్దకు వెళ్లారు. ఆలోగా కారులో ఉన్న ఇద్దరు యువకులు పారిపోయారు. మరో ఇరువురిని వాహనదారులు బంధించి పోలీసులకు అప్పగించారు. పోలీసుల విచారణలో వారు సేలంకు చెందిన దీపక్ గురు, తిరుమురుగన్‌గా గుర్తించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు పారిపోయిన ఇద్దరు యువకుల ఆచూకీ కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు.

# ఆక్వా రంగాన్ని ఆదుకోండి

## సోయాబీన్ మీల్ దిగుమతికి అనుమతివ్వండి.. ఫిష్ మీల్ ఎగుమతిని నియంత్రించండి

**ఎఫ్‌సీవీ పొగాకు ఎగుమతిని ప్రోత్సహించండి**
**ఏరియేటర్లు, ప్రాసెస్ చేయని పొగాకుపై జీఎస్టీ తగ్గించాలి**
**కిసాన్ క్రెడిట్ కార్డులపై వన్‌టైమ్ టాప్‌అ?పలు ఇవ్వాలి**
**ముగ్గురు కేంద్ర మంత్రులకు సీఎం చంద్రబాబు లేఖలు**
**సీఎం లేఖలను కేంద్ర మంత్రులకు అందజేసిన రాష్ట్ర మంత్రులు**



**అమరావతి, న్యూఢిల్లీ, జూలై 20 మీడియా టుడే**
పొగాకు, ఆక్వా రంగాలు ఎదుర్కొంటున్న సమస్యలపై సీఎం చంద్రబాబు ముగ్గురు కేంద్ర మంత్రులకు సోమవారం వేర్వేరుగా లేఖలు రాశారు. సోయాబీన్ మీల్ దిగుమతికి అనుమతివ్వాలని, డీజీఎ?ఫటీ ద్వారా ఫిష్ మీల్ ఎగుమతిని నియంత్రించాలని, ఎఫ్‌సీవీ పొగాకు ఎగుమతిని ప్రోత్సహించాలని, ఏరియేటర్లు, ప్రాసెస్ చేయని పొగాకుపై జీఎస్టీ తగ్గించాలని, అమరావతిలో ఎన్ఎ?ఫడీబీ ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రులను కోరారు. జన్యుపరంగా మార్పు చేసిన సోయాబీన్ మీల్‌ను దిగుమతి చేసుకునేందుకు రొయ్యల మేత తయారీదారులకు అనుమతి ఇవ్వాలని కేంద్ర మత్స్య శాఖ మంత్రి రాజీవ్ రంజన్‌సింగ్‌కు లేఖ రాశారు. దేశంలో రొయ్యల మేత కొరత తీర్చేందుకు, ధరల నియంత్రణకు సోయాబీన్ మీల్ దిగుమతికి అనుమతివ్వాలని కోరారు.

**నిర్యాత్ ప్రోత్సాహన్ పథకాన్ని వర్తింపజేయాలి**
ఏపీ నుంచి ఎఫ్‌సీవీ పొగాకు ఎగుమతులకు ప్రోత్సాహకాలు కల్పించాలని సీఎం కేంద్రాన్ని కోరారు. సమాన వడ్డీ పథకం, నిర్యాత్ ప్రోత్సాహన్ లాంటి పథకాల కింద ఎఫ్‌సీవీ పొగాకుకు సబ్సిడీ లేకపోవడంతో ఎగుమతిదారులపై భారం పడుతోందని వివరించారు. ప్రాసెస్ చేయని పొగాకు రకాలను ఇతర వ్యవసాయ ఉత్పత్తులతోపాటు రోడ్ టెప్ పథకం కింద ప్రయోజనాలను వర్తింపజేయాలన్నారు. ఆక్వా రంగాన్ని ఆదుకునేలా ఏరియేటర్లపై జీఎస్టీని 18 నుంచి 5 శాతానికి తగ్గించాలని కేంద్ర ఆర్థిక మంత్రిని కోరారు. కిసాన్ క్రెడిట్ కార్డుపై రూ.5లక్ష వరకు వన్ టైమ్ టాప్ అప్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

**కేంద్ర మంత్రులకు వినతులు**
కేంద్ర మంత్రులకు సీఎం చంద్రబాబు రాసిన లేఖలను సోమవారం ఢిల్లీలో రాష్ట్ర మంత్రులు ఆయా శాఖలకు మంత్రులకు అందజేశారు. రాష్ట్రంలో ఆక్వా, పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రుల బృందం విజ్ఞప్తి చేసింది. కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, భూపతిరాజు శ్రీనివాస వర్మ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు, ఇంధన మంత్రి గొట్టిపాటి రవికుమార్, సామాజిక సంక్షేమ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, పలువురు ఎంపీలు ఇక్కడ కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమల శాఖ మంత్రి రాజీవ్ రంజన్‌సింగ్‌ను, కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్‌ను వేర్వేరుగా కలిసి సీఎం లేఖలను అందజేశారు. ఈ సమావేశాలలో ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు, సానా సతీశ్, భరత్, మాగుంట శ్రీనివాసులు రెడ్డి, పురందేశ్వరి, బీద మస్తాన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

**బ్లూ ఎకానమీకి సహకరించండి**
జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డు (ఎన్ఎఫ్‌డీబీ) ప్రాంతీయ కార్యాలయాన్ని అమరావతిలో ఏర్పాటు చేయాలని సీఎం కోరారు. దీనికోసం అమరావతిలోని నెక్కల్లు గ్రామంలో 7.89 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించామని తెలిపారు. ఈ ప్రాంతీయ కార్యాలయం బ్లూ ఎకానమీ అభివృద్ధికి ప్రధాన కేంద్రంగా మారుతుందని తెలిపారు. ఏపీలో ఆక్వా రంగాన్ని కాపాడేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు సీఎం లేఖ రాశారు. దేశంలో ఫిష్‌మీల్ లభ్యతను క్రమబద్ధీకరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జీఎం సోయాబీన్ మీల్ దిగుమతికి అనుమతివ్వాలన్నారు.

# రంగనాథ్‌ను అరెస్ట్ చేయండి


**ప్రైవేటు భూమిలోకి హైడ్రా**
**వెళ్లొద్దన్న ఆదేశాలను మూడు సార్లు ధిక్కరించారు**
**అలవాటుపడ్డ నేరగాడిలా తీరు**
**న్యాయవ్యవస్థతో తలపడాలని చూస్తున్నట్టుంది**
**హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు**
**న్యాయవాదుల వినతితో అరెస్టు ఆదేశాల ఉపసంహరణ**




**హైదరాబాద్, జూలై 20 మీడియా టుడే**
హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై సోమవారం హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఓ ప్రైవేటు కంపెనీకి చెందిన స్థలంలోకి వెళ్లరాదన్న ఆదేశాలను మూడుసార్లు ధిక్కరించినందుకు అరెస్టు చేయాలని కూడా ఆదేశించింది. ప్రభుత్వ న్యాయవాదుల విజ్ఞప్తితో అరెస్టు ఆదేశాలను విరమించుకున్నప్పటికీ వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశాలు జారీచేసింది. దీంతో ఆయన సాయంత్రం 6.30 గంటలకు జస్టిస్ జూకంటి అనిల్‌కుమార్ ధర్మాసనం ఎదుట వ్యక్తిగతంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ధర్మాసనం రంగనాథ్ వ్యవహారశైలిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ అలవాటుపడ్డ నేరగాడిలా మారారని వ్యాఖ్యానించింది. మల్కాజ్‌గిరి మండలం లోతుకుంటలోని సర్వే నెంబర్లు 1, 2లలో ఉన్న భూమి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, శాంత శ్రీరాం కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థకు మధ్య కొంతకాలంగా వివాదం నడుస్తోంది. సివిల్ సూట్, మొదటి అప్పీల్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఓడిపోయింది. అయినప్పటికీ ఆ భూమిలో ప్రభుత్వం హైడ్రా ద్వారా జోక్యం చేసుకుంటోందని పేర్కొంటూ రెండుసార్లు కోర్టు ధిక్కరణ పిటిషన్లు దాఖలయ్యాయి. ఆ భూమిలోకి ఎట్టిపరిస్థితుల్లో ప్రవేశించరాదని రెండు సార్లు కూడా హైకోర్టు గట్టి హెచ్చరిక జారీచేసింది.

# తర్కంతో చర్చిస్తే గందరగోళం ఉండదు!

**పార్లమెంటులో ప్రతి ఒక్కరికీ మాట్లాడే**
**అవకాశం రావాలి: ప్రధాని**



**న్యూఢిల్లీ, జూలై 20: మీడియా టుడే**
పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ఫలప్రదంగా జరగాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. సభలో తార్కికంగా, వాస్తవాలతో చర్చిస్తే జరిగితే గందరగోళానికి, అరుపులు, కేకలకు ఆస్కారం ఉండదన్నారు. నీట్ పేపర్ లీక్, అయోధ్య రామాలయ విరాళాల చోరీ, ఈ-20 పెట్రోల్‌పై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు ప్రతిపక్షాలు సమాయత్తమైన నేపథ్యంలో సోమవారం వర్షాకాల సమావేశాల ప్రారంభ దినాన పార్లమెంటు ప్రాంగణంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'రుతుపవనాలు సానుకూల ప్రభావం చూపడం మొదలుపెట్టాయి. అలాగే పార్లమెంటు వర్షాకాల సమావేశాలు మొదలయ్యాయి. రెండూ ఫలప్రదమైనప్పుడు జాతి ఉన్నతిలో, ప్రజల అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తాయి. ఈఆశతోనే రుతుపవ నాలు మరింత క్రియాశీలమవుతాయని.. పార్లమెంటు సమావేశాలు కూడా ఫలప్రదమవుతాయని ప్రార్థిస్తున్నా' అని తెలిపారు. సభలో అర్థవంతమైన చర్చలు జరగాలని, దేశాన్ని ముందుకు తీసుకెళ్లే సమష్టి తీర్మానాలు చేయాలని నొక్కిచెప్పారు. పార్లమెంటులో అర్థవంతమైన చర్చలు, సమష్టి నిర్ణయాలు జరగాలని.. ప్రస్తుత కాలానికి ఇది అవసరమని, యువత ఆకాంక్ష కూడా ఇదేనని తెలిపారు. దేశభక్తి, జాతీయ అంకిత భావంతో కూడిన గళాలకు పార్లమెంటులో మాట్లాడే అవకాశం రావాలన్నది ప్రస్తుత డిమాండ్‌గా పేర్కొన్నారు. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీపై ప్రధాని ఈ సందర్భంగా సెటైర్లు వేశారు. భారత తొలి ప్రైవేటు రాకెట్ విక్రమ్-1 విజయవంతంలో యువత కీలక పాత్ర పోషించారని.. హైదరాబాద్‌కు చెందిన స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థ పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన ఈ రాకెట్ ప్రయోగం సక్సెస్ అయిందని.. ఇది యువ ఆవిష్కర్తల విజయమని, ఈ స్టార్టప్ బృంద సభ్యుల సగటు వయసు 28 ఏళ్లని వ్యాఖ్యానించారు. తాను 56 ఏళ్ల యువకుడి గురించి మాట్లాడడం లేదని రాహుల్‌ను ఉద్దేశించి వ్యంగ్యంగా అన్నారు.

# హైడ్రాకు రెండేళ్లు నగరంలో సంబరాలు

## నెక్లెస్ రోడ్డులో ర్యాలీ తీసిన నగర ప్రజలు - ప్రభుత్వానికి అనుకూలంగా నినాదాలు




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూలై 20:** హైడ్రాకు రెండేళ్లు.. నగరవ్యాప్తంగా సంబరాలు.. శనివారం రోజు వివిధ ప్రాంతాల్లో జరిగిన వేడుకలు నిరూపించాయి. పార్కులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను కాపాడి మా కాలనీలకు జీవం పోశారని కొన్ని కాలనీల్లో వేడుకలు చేసుకోగా.. చెరువులను పునరుద్ధరించి అక్కడ ఆహ్లాదకర వాతావరణం ఉండేలా హైడ్రా చర్యలు తీసుకుందని మరి కొన్ని ప్రాంతాల వారు సంబరాలు చేసుకున్నారు. కొండలు గుట్టలతో పచ్చని వాతావరణం ఉన్న ప్రభుత్వ భూములు కబ్జాలు కాకుండా చర్యలు తీసుకున్నారంటూ మరి కొంతమంది వేడుక చేసుకున్నారు. హైడ్రా ఫెన్సింగ్ వేసి కాపాడిన ప్రభుత్వ భూముల్లో టపాసులు పేల్చి కేరింతలు కొట్టారు.నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి హుస్సేన్‌సాగర్, నెక్లెస్ రోడ్డుకు చేరుకుని భారీ ర్యాలీ తీశారు. ఎన్‌టీఆర్ గార్డెన్ నుంచి లుంబినీ పార్కు వరకూ భారీ ర్యాలీ నిర్వహించి ప్రభుత్వానికి అనుకూలంగా నినాదాలు చేశారు. హైడ్రాను ఏర్పాటు చేసి నగరానికి భవిష్యత్తునిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిలువెత్తు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా దేశానికే ఆదర్శమంటూ పలువురు ఈ సందర్భంగా కితాబునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా హైడ్రాను విస్తరించి జిల్లాల్లో కూడా చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూములు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేశారు. రెండేళ్లలో 3315 ఎకరాల భూమిని కాపాడిన హైడ్రాను అభినందించారు. ఈ భూముల విలువ లెక్కల్లో చూస్తే రూ. 1.50 లక్షల కోట్లు అయినా.. ప్రాణవాయువును అందించే పార్కుల రూపంలో.. భూగర్భ జలాలను పెంపొందించి.. వరదల కట్టడి చేసిన చెరువుల విభాగంలో చూస్తే విలువ అనంతమంటూ కీర్తించారు. హైడ్రా ఏర్పాటు చేయడం ప్రభుత్వ సాహసోపేత నిర్ణయంగా పలువురు అభివర్ణించారు. అనంతరం సచివాలయంలో వివిధ శాఖల అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

# BLA\T సమర్ధవంతంగా పని చేయాలి

**కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి 17 మంది ఇన్చార్జులు, 4 మంది అబ్జర్వర్లతో ప్రత్యేక సమావేశం**

**- ఆగస్టు 3 వరకు క్షేత్రస్థాయిలో పనిచేయాలని పిలుపు**

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్) జూలై 20:**
మహేశ్వరం నియోజకవర్గంలో ఓటర్ ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు బూత్ స్థాయిలో సమర్థవంతంగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ□¦ (KLR) పిలుపునిచ్చారు. ఈ మేరకు 17 మంది డివిజన్ ఇన్చార్జులు, 4 మంది అబ్జర్వర్లతో తుక్కుగూడలోని పార్టీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలË TPCC అబ్జర్వర్ జగదీష్, SIR నియోజకవర్గ ఇన్చార్జి దేప భాస్కర్ రెడ్డి, మండల ఇన్చార్జులు, బూత్ స్థాయి దీూలు, అబ్జర్వర్లు పాల్గొన్నారు.సమావేశంలో TPCC అబ్జర్వర్ జగదీష్ మాట్లాడుతూ, ఓటర్ జాబితాలో తప్పులు, నకిలీ ఓట్లు లేకుండా SIR ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి ఇంటికి కాంగ్రెస్ నాయకత్వం చేరేలా అబ్జర్వర్లు, ఇన్చార్జులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఇన్చార్జి, అబ్జర్వర్ రోజుకు కనీసం 25 ఇళ్లను సందర్శించి ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు అందజేయాలని సూచించారు. ముఖ్యమంత్రి ఇచ్చిన మార్గదర్శకాలను వివరిస్తూ, ఆగస్టు 3 వరకు పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయిలోనే పనిచేయాలని స్పష్టం చేశారు. అలాగే ఇవాళ సాయంత్రం నుంచి బూత్ స్థాయి పర్యటనలు చేపట్టి కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని అబ్జర్వర్లకు ఆదేశించారు.నియోజకవర్గ స్థాయిలో SIR



అబ్జర్వర్లుగా దేప భాస్కర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, పుట్టగళ్ల జగన్, బొక్క జంగారెడ్డిలను నియమించినట్లు తెలిపారు. 17 మంది డివిజన్ అధ్యక్షులు, 17 మంది అబ్జర్వర్లు, 540 మంది బూత్ స్థాయి BLA\T, 98 మంది SIR ఇన్చార్జులు సమన్వయంతో పనిచేసి ఓటర్ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని KLR పిలుపునిచ్చారు.

# బడా పెట్టుబడిదారుల చూపు

## అప్ప జంక్షన్--మన్నెగూడ వైపు- ఫోర్‌లేన్ రూట్ భూములకు కొత్త డిమాండ్




**వికారాబాద్ మీడియా టుడే జూలై 20:-** అప్ప జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు నాలుగు లైన్ల రహదారి విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ రంగానికి భారీ డిమాండ్ ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. రోడ్డు విస్తరణ పూర్తయితే ఈ మార్గం భవిష్యత్తులో హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోనే అత్యంత కీలకమైన రియల్ ఎస్టేట్ కారిడార్‌గా మారే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు .ఇప్పటికే అప్ప జంక్షన్--మన్నెగూడ మార్గంలోని భూములపై పెద్ద వ్యాపారవేత్తలు, బిజినెస్‌మెన్లు, రియల్ ఎస్టేట్ పెట్టుబడిదారులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తోంది. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో భూముల ధరలు భారీగా పెరిగే అవకాశాలను ముందుగానే అంచనా వేస్తున్న పెట్టుబడిదారులు, తమ పెట్టుబడులకు అనువైన స్థలాల కోసం అన్వేషణ ప్రారంభించినట్లు సమాచారం.నాలుగు లైన్ల రహదారి నిర్మాణం పూర్తయిన తర్వాత ఈ మార్గంలో రాకపోకలు మరింత పెరగడంతో పాటు వాణిజ్య కార్యకలాపాలు కూడా వేగం పుంజుకునే అవకాశం ఉంది. దీంతో షాపింగ్ కాంప్లెక్స్‌లు, వాణిజ్య సముదాయాలు, గోదాములు, కార్యాలయాలు, నివాస ప్రాంతాలు తదితర అభివృద్ధి పనులు పెరిగే అవకాశాలు ఉన్నాయని రియల్ ఎస్టేట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.ప్రస్తుతం ప్రశాంతంగా కనిపిస్తున్న అప్ప జంక్షన్--మన్నెగూడ మార్గం రాబోయే రోజుల్లో భారీ అభివృద్ధికి కేంద్రంగా మారే అవకాశాలు ఉన్నాయని పలువురు చెబుతున్నారు. రోడ్డు విస్తరణ పనులు పూర్తయిన తర్వాత ఈ ప్రాంతానికి హైదరాబాద్ నగరంతో మరింత మెరుగైన అనుసంధానం ఏర్పడనుంది. దీంతో భూములపై డిమాండ్ పెరగడంతో పాటు ధరలు కూడా గణనీయంగా పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. పెద్ద వ్యాపారవేత్తలు, రియల్ ఎస్టేట్ సంస్థలు, పెట్టుబడిదారుల చూపు ఇప్పటికే ఈ రూట్‌పై పడిందనే చర్చ సాగుతోంది. రాబోయే రోజుల్లో అప్ప జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు భూములకు రెక్కలు రావడం ఖాయమని స్థానిక రియల్ ఎస్టేట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## గురుకుల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు

# క్రమశిక్షణ, పోషకాహారం అందించాలి

**విద్యా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలి - ప్రతిరోజూ పఠనాభ్యాసం చేయాలి**

**పోషకాహారంపై విద్యార్థులకు అవగాహన - మెనూ ప్రకారమే భోజనం అందించాలి**

**పరిశుభ్రత, భోజన నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి- కొడకండ్ల మండలంలోని మొండ్రాయి మహాత్మా జ్యోతి భా పూలే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ**

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే జూలై 20:** గురుకుల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, పోషకాహారం అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. సోమవారం రోజు , జిల్లాలోని కొడకండ్ల మండలంలోని మొండ్రాయి మహాత్మా జ్యోతి భా పూలే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా సందర్శించి, విద్యా బోధన, మౌలిక సదుపాయాలు, విద్యార్థుల అభ్యాస సామర్థ్యం, పరిశుభ్రత, ఆహార నాణ్యత, తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.పాఠశాలలోని స్టోర్ రూమ్‌ను తనిఖీ చేసిన కలెక్టర్ , అక్కడ నిల్వ ఉంచిన పాత పుస్తకాలను పరిశీలించారు.ఉపయోగంలో లేని పాత పుస్తకాలను వెంటనే వేరు చేసి, ఈరోజు సాయంత్రం లోగా స్టోర్ రూమ్‌ను పూర్తిగా శుభ్రం చేసి, అవసరం లేని వస్తువులను తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలలో ప్రతి గది పరిశుభ్రంగా, క్రమబద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం కంప్యూటర్ ల్యాబ్‌ను పర్యవేక్షించి, కంప్యూటర్ల వినియోగం, విద్యార్థులకు అందుతున్న డిజిటల్ విద్యా సదుపాయాల గురించి ఆరా తీశారు. ప్రతి విద్యార్థి కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించుకునేలా ప్రణాళికాబద్ధంగా శిక్షణ అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.తదుపరి 10వ తరగతి గదిని సందర్శించిన కలెక్టర్, బోధన విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. గణిత ఉపాధ్యాయురాలికి ఒక గణిత సమస్యను ఇచ్చి దాన్ని సాధించాలని తెలిపారు .విద్యార్థులకు కూడా మాథ్స్ లోని కొన్ని సమస్య లను ఇచ్చి వాటిని పరిష్కరించాలని తెలియజేసి..వారి పరిజ్ఞానాన్ని పరిశీలించారు అనంతరం కలెక్టర్ స్వయం గా ఆ సమస్య లను సులభంగా ఎలా చేదించాలో వారికి బోధించారు ప్రతి అంశాన్ని భావనతో వివరించేలా ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని సూచించారు.అదే విధంగా హిందీ పాఠ్య పుస్తకంలోని కొన్ని పాఠాలను కలెక్టర్ స్వయంగా చదివి వినిపించారు. పదాల ఉచ్చారణ, చదివే తీరు, భావవ్యక్తీకరణ ఎలా ఉండాలో విద్యార్థులకు వివరించి చూపించారు.ప్రతిరోజూ విద్యార్థులతో పాఠ్య పుస్తకాల పఠనంపై ప్రత్యేకంగా సాధన నిర్వహించాలని, తద్వారా భాషా నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడిన కలెక్టర్, “సోమవారం రోజు బ్రేక్‌ఫాస్ట్‌లో ఏమి తిన్నారు?” అని అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ అందించే ఆహారాన్ని పూర్తిగా తీసుకోవాలని, ముఖ్యంగా పాలను తప్పకుండా తాగాలని విద్యార్థులకు సూచించారు. ఆరోగ్యవంతమైన శరీరం ఉన్నప్పుడే చదువులో మంచి ఫలితాలు సాధించగలరన్నారు.అనంతరం వంట శాల వద్ద ప్రదర్శించిన మెనూ చార్ట్‌ను పరిశీలించిన కలెక్టర్, అందులో పేర్కొన్న విధంగానే ఆహారం వండుతున్నారా?లేదా? అని తనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన, పోషకాహారం అందించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యతలో గాని... మెనూ ప్రకారం గా భోజనం అందించకపోతే చర్యలు తప్పవన్నారు పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య, క్రమశిక్షణ, పరిశుభ్రమైన వాతావరణం, పోషకాహారం, ఆధునిక విద్యా సదుపాయాలు అందుబాటులో ఉండేలా అధికారులు, ఉపాధ్యాయులు



నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వికారాబాద్ జిల్లాలో రెండు రోజుల పర్యటన



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూలై 20:** ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రేపటి నుంచి రెండు రోజుల పాటు వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో ప్రధానంగా దుద్యాల్ మండలం హకీంపేటలో ఎడ్యుకేషన్ హబ్ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు. అనంతరం ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షిస్తారు.రాత్రి కొడంగల్‌లో బసచేసి మరుసటి రోజు (22వ తేదీన) నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను సమీక్షిస్తారు. SIR కొనసాగుతున్న తీరును ముఖ్యమంత్రి పరిశీలిస్తారు. మధ్యాహ్నం తర్వాత తిరిగి హైదరాబాద్‌కు బయలుదేరుతారు.

## ఉమామహేశ్వర ఆలయంల్లో ప్రత్యేక అభిషేక పూజ చేసిన టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

**నిజామాబాదు జులై 20 (మీడియా టుడే ప్రతినిధి):**



నిజామాబాద్ నగరంలోని శ్రద్ధానంద్ గంజ్ ఉమామహేశ్వర ఆలయంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ప్రత్యేక అభిషేక పూజల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య నిర్వహించిన అభిషేకం, ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని పరమేశ్వరుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మేయర్ శ్రీమతి ఉమారాణి, జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు నగేష్ రెడ్డి, కేశ వేణు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతి నిధులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## డాక్టర్ కవ్వంపల్లి అనురాధ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహింపు

**బాలాపూర్ మండల్ (మీడియా టుడే రిపోర్టర్), జూలై 20:**



సోమాజిగూడలో అంకిత హాస్పిటల్స్ అధినేత, మానకొండూరు శాసనసభ్యులు, టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సతీమణి డాక్టర్ కవ్వంపల్లి అనురాధ జన్మదిన వేడుకలను వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ అనురాధతో కేక్ కట్ చేయించి, పూలగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని నాయకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ సీనియర్ నాయకులు, మాజీ ౖాూజా డైరెక్టర్ రావుల లింగం, వీవీజ ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ ఛైర్మన్ మైత్రి ఆనంద్, యువ నాయకులు చింతపట్ల పవన్ కుమార్, సీనియర్ నాయకులు మదారి భాస్కర్, యువ నాయకులు తడకల నితీష్ తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి రూరల్ జిల్లా బీజేపీ యువ మోర్చా అధ్యక్షుడిగా బుర్ర అభినయ్ గౌడ్ నియామకం

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 20 న్యూస్,**



రంగారెడ్డి రూరల్ జిల్లా బీజేపీ యువ మోర్చా అధ్యక్షుడిగా బుర్ర అభినయ్ గౌడ్ గారు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజ ేస్తున్నారు. పార్టీ బలోపేతానికి, యువతను సంఘటితం చేయడంలో ఆయన సమర్థవంతంగా పనిచేసి, పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తారని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయన నియామకాన్ని స్వాగతిస్తూ అభినందనలు తెలిపారు.

## SIR ప్రక్రియలో ప్రతి ఓటరు భాగస్వామి కావాలి

### మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 20 న్యూస్,**



భారత ఎన్నికల కమిషన్ చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ప్రక్రియలో ప్రతి అర్హత కలిగిన పౌరుడు భాగస్వామి కావాలని మాజీ గవర్నర్, బీజేపీ అగ్రనేత శ్రీ బండారు దత్తాత్రేయ పిలుపునిచ్చారు.సోమవారం ఉదయం బీజేపీ రాష్ట్ర కో-ఆపరేటివ్ సెల్ కన్వీనర్ కోలన్ శంకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయను కలిశారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిషన్ చేపట్టిన SIR ప్రక్రియపై వారు చర్చించారు.ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ చేపట్టిన ూ×= కార్యక్రమంలో ప్రతి సమాజ సేవకుడు చురుకుగా పాల్గొని, అర్హత కలిగిన ప్రతి భారత పౌరుడు ఓటరుగా నమోదు అయ్యేలా అవగాహన కల్పించాలని సూచించారు. దేశంలోని ప్రతి నిజమైన పౌరుడు ఓటరు జాబితాలో నమోదు కావడం ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని అన్నారు.ఎన్నికల కమిషన్ తీసుకున్న ఈ నిర్ణయం దేశ ప్రజలకు, అన్ని రాజకీయ పార్టీలకు ప్రయోజనకరమైనదేనని ఆయన పేర్కొన్నారు. ఇది దేశానికి ఎంతో క్షేమదాయకమని, ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత పటిష్టం చేసే చర్య అని అభిప్రాయపడ్డారు.ూ×= ప్రక్రియ విజయవంతం కావడానికి ప్రతి దేశభక్తుడు బాధ్యతగా పాల్గొని, ప్రజల్లో అవగాహన కల్పించాలని బండారు దత్తాత్రేయ పిలుపునిచ్చారు

## టీపీసీసీ ఫిషెర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ మెట్టు సాయి కుమార్ గారికి జన్మదిన శుభాకాంక్షలు

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 20 న్యూస్**



టీపీసీసీ ఫిషెర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ మెట్టు సాయి కుమార్ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సేవలో శ్రీ మెట్టు సాయి కుమార్ గారు మరిన్ని విజయాలు సాధించాలని, ఆయురా రోగ్యాలు, సుఖసంతోషాలతో దీర్ఘాయుష్షుతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రజలకు మరింత సేవ చేసే అవకాశాలు లభించాలని కోరుతూ, వారి నాయకత్వంలో సంస్థ మరింత అభివృద్ధి చెందాలని అభినందనలు తెలియజేశారు

## గ్రీన్ హిల్స్ కాలనీ సాయిబాబా ఆలయాన్ని దర్శించుకున్న టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 20 న్యూస్**

మహేశ్వరం నియోజకవర్గం ఎన్టీఆర్ నగర్ డివిజన్ పరిధిలోని గ్రీన్ హిల్స్ కాలనీలోనీ శ్రీ సాయిబాబా ఆలయాన్ని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి గారు దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు స్థానిక కాలనీ వాసులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి గారు సాయిబాబా స్వామి వారికి ప్రత్యేక పూజలు మరియు అర్చనలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలందరూ బాబా ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో, భోగభాగ్యాలతో వర్ధిల్లాలని, కాలనీ సమస్యల పరిష్కారానికి, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ చిలుక ఉపేందర్ రెడ్డి రామకృష్ణాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేష్ నేత, ముప్పిడి లింగస్వామి గౌడ్, తలాటి రమేష్ నేత, రామకృష్ణ గౌడ్,సుదర్శన్, రమేష్ గౌడ్, కాలిని వాసులు కృష్ణారావు, నాగేష్ నేత,రఘువీర్, ఎల్లారెడ్డి, వీరారెడ్డి, పురుషోత్తం, యాదయ్య, నరసింహ, శ్రీనివాస్ గౌడ్ మరియు కాలనీ వాసులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్షాబావ పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ పంటల సాగే మేలని సూచించిన వ్యవసాయ శాఖ అధికారులు

**మీడియా టుడే వలిగొండ జూలై : 20**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రైతులకు ఎవరినో ఇఎల్ వాతావరణ పరిస్థితులపై, ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఇఓ) రమేష్ మాట్లాడుతూ రైతులు ఒక ఎకరం వరి పండించే నీటితో మూడు నాలుగు ఎకరాలు ఆరుతడి పంటలు పండించవచ్చునని తెలియజేశారు. వరి పంటకు బదులుగా ఆరుతడి పంటలైన కందులు, పెసర్లు, మినుములు, జొన్నలు, ఆముదం పంటలతో పాటు కూరగాయల సాగు కూడా చేపట్టాలని తెలియజేశారు. అదేవిధంగా నీటి వనరులు అందుబాటులో ఉన్న దగ్గర వరికి బదులుగా ఆయిల్ ఫామ్ పంటను సాగు చేసుకోవచ్చని తెలిపారు. ఒక ఎకరం వరి పంటకు కావాల్సిన నీటితో రెండు ఎకరాల వరకు ఆయిల్ ఫామ్ పంట సాగు చేసుకోవచ్చని తెలియజేశారు. ఆయిల్ ఫామ్ పంటకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుక్క ముత్యాలు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, జిపిఓ, రైతులు బిక్షపతి, మొగులయ్య, మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

## SIR ప్రక్రియలో ఓటర్ల సవరణ కార్యక్రమాన్ని పరిశీలించిన టీపీసీసీ నేత సామిడి గోపాల్ రెడ్డి



**బాలాపూర్ మండల్, జూలై 20 (మీడియాటుడే):**

భారత ఎన్నికల కమిషన్ చేపట్టిన SIR (Special Intensive Revision) కార్యక్రమంలో భాగంగా ఓటర్ల సవరణ ప్రక్రియను టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని ప్రశాంతి హిల్స్ డివిజన్-58 పరిధిలోని రత్న గ్రామర్ స్కూల్ పోలింగ్ స్టేషన్, బూత్ నంబర్లు 204, 214లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా దీూాలు వరికుప్పల శివ, గడి వేముల కృష్ణ, అలాగే దీూాలతో కలిసి ఇంటింటికి వెళ్లి ఓటర్ల నుంచి ఎన్యూమరేషన్ ఫారాలను స్వీకరించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఓటర్ల వివరాలు సక్రమంగా నమోదు చేయాలని, ప్రతి అర్హ ఓటరు తమ వివరాలను పరిశీలించి అవసరమైన సవరణలు చేయించుకోవాలని సామిడి గోపాల్ రెడ్డి సూచించారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పాండురంగాశ్రమ ఉత్సవాలకు కలెక్టర్ కు ఆహ్వానం

**మర్కూక్ జూలై 20(మీడియా టూ డే )**



సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలోని భావనందాపూర్ లో తెలంగాణ పండరీపురంగా పేరుగాంచిన శ్రీ పాండురంగాశ్రమ 95వ ఆషాడి ఉత్సవాల ఆహ్వాన పత్రికను జిల్లా కలెక్టర్ కే.హైమావతికి అందజేశారు. ఆశ్రమ నిర్వాహక వర్గ సభ్యులు అప్పాల భావానంద శర్మ భావానందపూర్ సర్పంచ్ నరిగే సత్యమ్మ రమేష్ పిఆర్ టి యుసిద్దిపేట జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి ఆదరాసుపల్లి శశిధర్ కలెక్టర్ ను కలిసి ఆహ్వానించారు. తెలంగాణ ప్రాంతంలో భక్తోత్సవంగా జరుగుతున్న పాండురంగ ఆశ్రమ ఉత్సవాలకు తప్పనిసరిగా రావాలని నిర్వాహకులు కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉత్సవాలకు తప్పనిసరిగా విచ్చేసి స్వామివారి దర్శనం చేసుకుంటానని తెలిపారు.

## ప్రజావాణి పిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు

**ములుగు జిల్లా జులై20(మీడియా టుడే)**



ప్రజావాణి లో వచ్చిన పిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు అధికారులను ఆదేశించారు .సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 82 దరఖాస్తు రాగా వాటిలో భూ సమస్యలు 22, ఇందిరమ్మ ఇండ్లు 18, పెన్షన్ 17, ఇతర శాఖలకు సంబంధించినవి 25 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, డిఆర్ఓ రవికుమార్, డిప్యూటీ ట్రైని కలెక్టర్ కుషీల్,జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్యూర్ పరిధిలో కొత్త ఇందిరమ్మ ఇళ్ల నుంచే వచ్చే ఏడాది బోనాలు ఎత్తిస్తాం

## - మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి-త్వరలో మధ్యతరగతి ప్రజలకు శుభవార్త



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జులై 20:**

హైదరాబాద్ ప్రాంతంలోని క్యూర్ పరిధిలో తొలి విడతగా 16 నియోజవర్గాల్లో ప్రయోగాత్మకంగా నియోజకవర్గానికి 500 ఇళ్ల చొప్పున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభిస్తున్నామని, త్వరలో మరో 8 నియోజకవర్గాలలో కూడా ఈ పథకం అమలు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తొలివిడతలో 16 నియోజకవర్గాల్లో 8వేల ఇళ్లు,జూలై 21 నుంచి ఆగస్టు 10 వరకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ జరుగుతుంది అని అన్నారు. త్వరలో మరో 8 నియోజకవర్గాల్లో స్థలాల గుర్తింపు చేయడం జరుగుతుంది అని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇళ్ల మంజూరులో రిజర్వేషన్,ఒక్కో ఇంటికి రూ.11 లక్షలు,రూ.5లక్షలు ప్రభుత్వ సబ్సిడీ ఉంటుంది అని అన్నారు. రూ.40-60 లక్షల విలువచేసే స్థలం లబ్దిదారునిపేరిట ఉచిత రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుంది. లబ్దిదారుని వాటా రూ.6 లక్షలు ఉంటుంది. నాలుగు విడతల్లో చెల్లింపు సౌకర్యం కల్పించడం జరిగింది అన్నారు. పేదవాడి సొంతింటి కల నెరవేరేవరకు ఇందిరమ్మ ఇళ్ల యజ్ఞం కొనసాగుతుందని, చివరి లబ్దిదారునికి ఇల్లు అందేవరకు కొనసాగుతుందని , ఇది నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. సోమవారం నాడు సచివాలయంలో సహచర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్ తదితరులతో కలిసి క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల బ్రోచర్ , మీసేవ, వాట్సాప్ దరఖాస్తు లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల పథకం పేరును ఇన్‌స్టాగ్రామ్ ద్వారా సహేతుకంగా వివరించిన నల్గొండ జిల్లా నకిరేకల్ గ్రామానికి చెందని కొండా నాగరాజుకు లక్ష రూపాయిల నగదు బహుమతిని అందజేసిమంత్రులు సత్కరించారు. రాష్ట్రంలో తొలివిడతగా 4.50 లక్షల ఇళ్ల మంజూరు చేయగా రెండవ విడతలో 2.50 లక్షల ఇళ్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించుకున్నామని ఇప్పుడు క్యూర్ పరిధిలో లక్ష ఇళ్లు ప్రారంభిస్తూ 8లక్షల ఇళ్లు పేదలకు అందిస్తున్నామని అన్నారు. వచ్చే నెలలోగా రెండు లక్షలకు పైగా ఇళ్లు పూర్తికానున్నాయని అన్నారు. గత పాలకులు పనికిరాని ఆలోచన కారణంగా ఎన్నికల సమయంలో హైదరాబాద్‌కు 30-35 కిలోమీటర్ల దూరంగా ఇళ్ళను నిర్మించడం వలన కేవలం 8-9 వేల మంది మాత్రమే నివాసాల్లో దిగారని , మిగిలిన వారు మంజూరు పత్రాలు తీసుకున్నారే తప్ప దిగలేదన్న విషయం తమ పరిశీలనలో వెల్లడైందన్నారు. ఈ పరిస్థితుల్లో పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా నియోజకవర్గాన్ని యూనిట్‌గా తీసుకొని పేదలు నివసిస్తున్న ప్రాంతాల్లోనే ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నాం. పేదల నివాస ప్రాంతాల్లోనే 525 చదరపు అడుగుల వైశాల్యంతో సుమారు 40-60 లక్షల రూపాయిల విలువ కలిగిన స్థలాలను ఆడపడుచుల పేరిట రిజిస్ట్రేషన్ చేసి ఇస్తామని తెలిపారు. దీనిని పదేళ్ల వరకు అమ్ముకునే అవకాశం ఉండదని, అయితే బ్యాంకులో రుణం కోసం తనఖా పెట్టుకోవచ్చునని తెలిపారు. ఇళ్ల మంజూరులో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్ ఉంటుందన్నారు. ఒకవేళ ఇల్లు మంజూరు కాకపోతే కట్టిన రూ.10 వేల రూపాయిలు తిరిగి చెల్లిస్తామన్నారు. ప్రభుత్వం ఒక్కో ఇంటికి రూ.5 లక్షల రూపాయిలను ఉచితంగా ఇస్తుందని, ఒక్కో ఇంటి నిర్మాణానికి 11 లక్షల రూపాయిల వరకు ఖర్చు అవుతున్నందున లబ్దిదారుల నుంచి మిగిలిన ఆరు లక్షల రూపాయిలను నాలుగు వాయిదాల్లో తిరిగి తీసుకుంటామని , ఆ మొత్తంలో ఈ 10 వేల రూపాయిలను మినహాయిస్తామని మంత్రి గారు తెలిపారు. ఏనియోజకవర్గ ప్రజలు ఆ నియోజకవర్గంలోనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. రాజకీయాలకు అతీతంగా స్థానిక ప్రజా ప్రతినిధులతో చర్చించి స్థలాలను ఎంపిక చేయడం జరిగింది. ఈనెల 21వ తేదీ నుంచి మీసేవ, వాట్సాప్ ( నెంబర్ 8096958096), వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. లబ్దిదారుని కుటుంబ వార్షిక ఆదాయం రూ. 6లక్షల వరకు ఉండాలని, దరఖాస్తు దారుని పేరిట క్యూర్ పరిధిలో స్థలం గానీ, స్వంత ఇల్లుకానీ ఉండకూడదన్నారు. ఒక కుటుంబం నుంచి ఒక దరఖాస్తు మాత్రమే స్వీకరిస్తారని. అర్హత బట్టి కేటాయింపు జరుగుతుందన్నారు. 360 డిగ్రీల పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల వడపోత జరుగుతుందని, అప్పటికీ ఎక్కువ దరఖాస్తులు వస్తే అందరి ముందూ బహిరంగంగా లాటరీ తీసి ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం కింద ప్రతిపాదించిన 525 చదరపు అడుగుల ఫ్లాట్ లో ఒక బెడ్ రూమ్, హాల్, కిచెన్ ఉంటాయన్నారు .హైదరాబాద్ లోప్రస్తుతం జరుగుతున్న బోనాల జాతర శుభ సందర్బంలో క్యూర్ పరిధిలో పేదల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని వచ్చే ఏడాది క్యూర్ పరిధిలో కొత్త ఇందిరమ్మ ఇళ్ల నుంచే వచ్చే ఏడాది బోనాలు ఎత్తించే విధంగా నిర్మాణాలు శరవేగంగగా పూర్తి చేస్తాం. రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా పేదవాని సంక్షేమం విషయంలో ఏమాత్రం రాజీ పడడం లేదు. ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని బట్టి ప్రతిసోమవారం చెల్లింపులు జరుపుతున్నాం. ఈ ప్రభుత్వం పేదవాని గురించే కాకుండా మధ్యతరగతి ప్రజానీకం గురించి కూడా ఆలోచన చేస్తోంది. ఇళ్ల విషయంలో త్వరలో మధ్యతరగతి ప్రజానీకానికి కూడా శుభావార్త అందిస్తామన్నారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఒక చారిత్రాత్మక కార్యక్రమని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీనీ నిలబెట్టుకుంటున్నామని ఉచిత బస్సు, ఉచిత కరెంట్, అర్హులందరికీ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్లు ఇలా అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. మంత్రి అజారుద్దీన్ మాట్లాడుతూ హైదరాబాద్ పరిధిలో పేదలకు ఇళ్ల నిర్మాణం చేపట్టడం శుభపరిణామం అన్నారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టే నియోజకవర్గాలు:రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని మైలార్‌దేవ్‌పల్లి; మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గంలోని జల్‌పల్లి; శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోని రాయదుర్గం; ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గంలోని తట్టిఅన్నారం, బండ్లగూడ; మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గంలోని కౌకూర్; నాంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోని రెడ్‌హిల్స్ మరియు నీలోఫర్ ఆసుపత్రి సమీప పోలీస్ క్వార్టర్స్; ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని హకీంపేట్ దర్గ మరియు జూబ్లీహిల్స్, ఎమ్మెల్యేకాలనీకార్వాన్ అసెంబ్లీ నియోజకవర్గంలోని కుల్సుంపురా సమీప పోలీస్క్వార్టర్స్; బహదూర్‌పురా అసెంబ్లీ నియోజకవర్గంలోని నంది ముసలిగూడ; అంబర్‌పేట్ అసెంబ్లీ నియోజకవర్గంలోని సిటీపోలీస్ లైన్స్ కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీకాలనీ; మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలోని పోచారం ఎల్ఐజీకాలనీ ;కుత్బుల్లాపూర్ అసెం బ్లీ నియోజకవర్గంలోని గాజులరామారం; సనత్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని పాటిగడ్డ; సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గంలోని మారేడ్‌పల్లి--మహేంద్రహిల్స్; మలక్‌పేట్ అసెంబ్లీ నియోజకవర్గంలోని గడ్డిఅన్నారం ఆర్అం డ్ బీ క్వార్టర్స్ ఉన్నాయి. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు అద్దంకి దయాకర్, శాసనసభ్యులు దానం నాగేందర్, మల్‌రెడ్డి రంగారెడ్డి, అరికెపూడి గాంధీ, మాధవరం కృష్ణారావు, కాలేరు వెంకటేష్ , ప్రకాష్ గౌడ్, శ్రీగణేష్, మాజిద్ హుస్సేన్, కౌసర్ మొహినుద్దీన్ ,జుల్ఫీకర్ అలీ, జాఫర్ హుస్సేన్, ముబీన్, హౌసింగ్ శాఖ ఎండీ వి.పి. గౌతమ్, కలెక్టర్ ప్రియాంక ఆల, కమీషనర్లు పాల్గొన్నారు.

# వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా

**సాగు విధానాలు మార్చుకోవాలి**

**ప్రతీ గ్రామం లో వ్యవసాయ, ఉద్యనవన అధికారులు రైతులకు అవగాహన కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**



**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడేజూలై 20:**

ప్రస్తుతం ఉన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ... జిల్లాలో ఆరుతడి పంటలను రైతులు పండించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ అన్నారు కొడకండ్ల మండలం మొండ్రాయి గ్రామం లో కొమ్ము మహేందర్ కూరగాయ క్షేత్రాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ సోమవారం రోజు సందర్శించి... కూరగాయల పంటల సాగు తీరును పరిశీలించారు రైతు తనకున్న రెండున్నర ఎకరాల సాగు విస్తీర్ణంలో.... ఎకరంలో 10 గుంటలు దోసకాయ సాగు,పది గుంటలలో బెండకాయ 10 గుంటలు, చిక్కుడు సాగు చేస్తున్నారు అంతేకాకుండా ఇంకో ఎకరంలో పచ్చిమిర్చి, టమాటా నారు సిద్ధం చేసుకుని పంట వేయడానికి నేలను తయారు చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మొండ్రాయి గ్రామం, చుట్టుపక్కల తండాలకు చెందినటువంటి రైతులతో మాట్లాడుతూ..... వరి పంట, కూరగాయల పంటల సాగు లో లాభాల తీరును అడిగి తెలుసుకున్నారు వరి పంట కంటే కూరగాయల సాగు వల్లే లాభాలు బాగా వస్తున్నాయని..కూరగాయల సాగు వల్ల ప్రతీ రోజూ ఆదాయం ఉంటుందని రైతులు తెలిపారు వరి తో పోలిస్తే ఆరుతడి పంటలు కూరగాయలకు తక్కువ నీళ్లు అవసరమవుతుందని..దిగుబడి కూడా అధికంగా రావడం జరుగుతుందని...రైతుకు ఆదాయం కూడా ఎక్కువ వస్తుంది కాబట్టి... రైతులు వరికి బదులుగా ఈ సంవత్సరం ఉన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కూరగాయలు సాగులో ముందుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు ఉద్యాన, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని కూడా దిశా నిర్దేశం చేసారు హార్టికల్చర్ అధికారులు..21 రోజుల్లో ప్రతీ జీపీ లో రైతులకు అవగాహన కల్పించాలన్నారు కోతుల బెడద ఉండడం వల్ల... సాగు విస్తీర్ణం తగ్గుతుందని రైతులు కలెక్టర్ కి తెలపగ....దానికి కలెక్టర్ స్పందించి....జనగామ మున్సిపల్ కమిషనర్ దగ్గర ఉన్నటువంటి కోతులు పట్టే వాళ్ళ వివరాలు తీసుకొని....గ్రామ సర్పంచ్ జి.వెంకన్న... మున్సిపల్ కమిషనర్ తో కోఆర్డినేట్ చేసుకొని.... గ్రామంలో కోతులు ఎక్కడెక్కడ ఉన్నాయో..వాటిని పట్టించి రైతులకు కోతుల నుంచి విముక్తి కలిగేలా చూడాలన్నారు.

ఎలినినో ప్రభావం వల్ల ఈ ఏడాది వర్షాలు తక్కువగా నమోదవుతాయని...ఈ పరిస్థితుల్లో రైతాంగం... ప్రకృతి సవాళ్లకు అనుగుణంగా అప్రమత్తం కావాలని.... అధిక నీటి వినియోగం ఉండే పంటల జోలికి వెళ్లకుండా, తక్కువ నీటి అవసరాలతో చేతికొచ్చే ప్రత్యామ్నాయ మెట్ట పంటల వైపే దృష్టి సారించాలన్నారు.

## ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మాలి

**ఈపాస్ (e-PoS) యంత్రం ద్వారానే విక్రయాలు జరపాలి.**

**స్టాక్, ధరల వివరాలను బోర్డుపై స్పష్టంగా ప్రదర్శించాలి.**

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**




**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే జూలై20:**

నకిలీ ఎరువులను కాకుండా , నాణ్యమైన ఉత్పత్తులను మాత్రమే విక్రయించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ అన్నారు సోమవారం రోజు కొడకండ్ల మండలం గిర్నీ తండా లో గల శ్రీ అభయ్ ఫర్టిలైజర్ షాప్ ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ షాప్ లైసెన్స్ పత్రాలను,కొనుగోలు రిజిస్టర్ పరిశీలించారు. యూరియా, కాంప్లెక్స్ ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఈ పాస్ యంత్రం లో నమోదు అయిన కొనుగోలు వివరాలు, ప్రస్తుతం నిల్వ గల యూరియా బస్తాల సంఖ్య లో ఉన్న తేడా ని కలెక్టర్ గమనించి.... దీనికి సంబందించిన వివరణ ఇవ్వాలని..మండల వ్యవసాయ అధికారి కి కలెక్టర్ ఆదేశించారు. ముమ్ముందు ఇలాంటి తేడా లు రాకుండా ఎప్పటికప్పుడు తనిఖీ లు చేస్తూ.... స్టాక్ వివరాలు, అమ్మకం వివరాలు సరిగ్గా ఉండేలా పర్యవేక్షణ చేయాలన్నారు. ఎరువుల నిల్వలు, సరఫరా, విక్రయాల వివరాలు అన్నీ యూరియా యాప్ ద్వారా జరగాలన్నారు. స్టాక్ రిజిస్టర్లు, స్టాక్ బోర్డును తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. నకిలీ విత్తనాలు లేదా కల్తీ ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరిపడా నిల్వలు ఉండేలా డీలర్లు, వ్యవసాయ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఎరువుల సరఫరా, అమ్మకాల పైన నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. జిల్లాలో ఎరువుల అందుబాటుపై వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలన్నారు.

## మాజీ మంత్రివర్యులు కేటి రామారావుని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి గారితో వారి శ్రవగృహం నందు కలవడం జరిగింది



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గౌరవనీయులు మాజీ మంత్రివర్యులు కేటి రామారావు గారిని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి గారితో వారి శ్రవగృహం నందు కలవడం జరిగింది కలిసిన సందర్భంలో కేటీ రామారావు గారు మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో అందరూ పాల్గొని ఓటును సద్వినియోగం చేసుకునే విధంగా పనిచేయాలని తెలిపారు అదేవిధంగా రానున్న బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వాన్ని కూడా అందరూ కష్టపడి విజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు రానున్న 2028 ఎలక్షన్లో గౌరవనీయులు మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి గారి గెలుపు కొరకు కష్టపడి ఆహోర్నిశలు శ్రమించి నారాయణఖేడ్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు సూచించారు ఇట్టి కార్యక్రమంలో శ్రీయ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ మండల ఎస్టీసెల్ అధ్యక్షులు రాజు నాయక్ మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్ మాజీ సర్పంచ్ ఎం రవీందర్ నాయక్ కృష్ణ గౌడ్ రమేష్ ఉపసర్పంచ్ సురేష్ వార్డ్ మెంబర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

**ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయనే విషయాన్ని ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలి - నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలి**

**పిచ్చి మొక్కలను తొలగించాలి-విద్యార్థుల నమోదును పెంచాలి**

**విద్యార్థుల హాజరు పరిశీలన - మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ**

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే జూలై20:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు.సోమవారం రోజు జిల్లాలోని కొడకండ్ల మండలంలోని మొండ్రాయి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా సందర్శించి, పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనం, పారిశుద్ధ్యం, తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఐదో తరగతి విద్యార్థుల తరగతి గదిని సందర్శించిన కలెక్టర్, మొత్తం నమోదు అయిన విద్యార్థుల సంఖ్య, సోమవారం రోజు హాజరైన విద్యార్థుల సంఖ్య గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, గైర్హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి, వారిని పాఠశాలకు పంపించేలా కృషి చేయాలని సూచించారు.పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు ప్రతిరోజూ ఎన్ని గంటలకు భోజనం అందిస్తున్నారో తెలుసుకున్నారు. నిర్ణీత సమయానికి నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనం అందేలా నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు సూచించారు.అనంతరం పాఠశాల మూత్రశాలలను పరిశీలించిన కలెక్టర్, వాటిని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, తదితర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పాఠశాల ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలను గమనించిన కలెక్టర్, వెంటనే వాటిని తొలగించాలని సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచడం ద్వారా విద్యార్థులకు మంచి విద్యా వాతావరణం కల్పించాలని సూచించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్‌తో మాట్లాడిన కలెక్టర్, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదును మరింత పెంచేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన అన్ని మౌలిక వసతులు, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం, పరిశుభ్రమైన తరగతి గదులు, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్లు వంటి అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని ప్రతి ఇంటికి తెలియజేయాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందేలా గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. బడి ఈడు పిల్లలు అందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరేలా కృషి చేసి ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు

# బీరప్పగడ్డ ఓటర్లకు స్థానికంగానే పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలి

**- జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన రాచకొండ శివకుమార్ - దూర ప్రాంతంలో పోలింగ్ కేంద్రం వల్ల వృద్ధులు, మహిళలు ఇబ్బందులు**

**- శ్రీనగర్ కాలనీకి సమీపంలో కొత్త కేంద్రం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి**



**ఉప్పల్, జూలై 20 (మీడియా టుడే ప్రతినిధి):** బీరప్పగడ్డ డివిజన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీ ఓటర్లకు స్థానికంగానే పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ బీజేపీ యువ నాయకుడు రాచకొండ శివకుమార్ జీహెచ్ఎంసీ ఉప్పల్ జోన్ జోనల్ కమిషనర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు.ప్రస్తుతం శ్రీనగర్ కాలనీకి చెందిన వందలాది మంది ఓటర్లకు ఉప్పల్ డివిజన్‌లోని ప్రజ్ఞాన్ పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని కేటాయించడంతో ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు దూర ప్రాంతానికి వెళ్లి ఓటు వేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.శ్రీనగర్ కాలనీ బీరప్పగడ్డ డివిజన్‌లోనే ఉన్నందున, అక్కడి ఓటర్ల కోసం సమీపంలోని శ్రీనివాస హై స్కూల్‌లో కొత్త పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే బీరప్పగడ్డ డివిజన్‌కు చెందిన ఓటర్లందరూ తమ డివిజన్ పరిధిలోనే ఓటు హక్కు వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాల పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ప్రజలకు సౌకర్యవంతంగా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాలు కల్పించడం ఎన్నికల యంత్రాంగం బాధ్యత అని రాచకొండ శివకుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో గోనే శ్రీకాంత్, పిట్ల శ్రీనివాస్, కనుకుంట్ల కార్తీక్ రెడ్డితో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిన్నిస్ వరల్డ్ రికార్డు విజేత

# జూపల్లి కృత్విక్‌కు ఘన సన్మానం

**- ప్రపంచంలోనే అతిపెద్ద కరాటే ప్రదర్శనలో విశిష్ట ప్రతిభ**

**- గిన్నిస్ వరల్డ్ రికార్డు సర్టిఫికెట్‌తో పాటు బంగారు పతకం అందుకున్న కృత్విక్**

**- మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ చేతుల మీదుగా ఘన సత్కారం**



**ఉప్పల్, జూలై 20 (మీడియా టుడే ప్రతినిధి):** విజన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ, జె.ఆర్. ఇంటర్నేషనల్ తైక్వాండో అకాడమీ (భారతదేశం) ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచంలోనే అతిపెద్ద కరాటే ప్రదర్శన విజయవంతంగా జరిగింది. ఈ ప్రదర్శనలో 1,212 మంది పాల్గొని విశేష ప్రతిభ కనబరిచారు.ఈ కార్యక్రమంలో కోచ్ రాజశేఖర్ రెడ్డి శిక్షణలో నాచారం డివిజన్‌కు చెందిన జూపల్లి కృత్విక్ పాల్గొని తన ప్రతిభను చాటుకున్నారు. విశిష్ట ప్రతిభ కనబరిచిన వారికి గిన్నిస్ వరల్డ్ రికార్డు సర్టిఫికెట్లు ప్రదానం చేయగా, జూపల్లి కృత్విక్ గిన్నిస్ వరల్డ్ రికార్డు సర్టిఫికెట్‌తో పాటు బంగారు పతకాన్ని సొంతం చేసుకుని నాచారం డివిజన్‌కు గర్వకారణంగా నిలిచారు.ఈ సందర్భంగా నాచారం డివిజన్ మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ జూపల్లి కృత్విక్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి తెలుగు రాష్ట్రాలతో పాటు దేశానికి మరింత పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జూపల్లి కృత్విక్ తండ్రి జూపల్లి బాలరాజ్, తల్లి జూపల్లి అనిత, సుతిక్ష తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 19న పటాన్ చెరు యాదవ సంఘం ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జూలై 20 :** పటాన్ చెరు డివిజన్ పరిధిలోని గోకుల్ నగర్ లో నాలుగు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన యాదవ సంఘం కళ్యాణ మండపాన్ని ఆగస్టు 19న ప్రారంభించబోతున్నట్లు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం మాజీ ప్రజా ప్రతినిధులు, యాదవ సంఘం ప్రతినిధులు, బల్దియా ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఫంక్షన్ హాల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఫంక్షన్ హాళ్లు నిర్మించాలన్న లక్ష్యంతో నియోజకవర్గం వ్యాప్తంగా కళ్యాణ మండపాలు నిర్మిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా పటాన్ చెరు పట్టణంలోని యాదవుల కోసం ఆధునిక హంగులతో, పూర్తి సౌకర్యాలతో కళ్యాణ మండపాన్ని నిర్మించినట్లు తెలిపారు. అందరి అభిప్రాయాలకు అనుగుణంగా ఆగస్టు 19న కళ్యాణ మండపాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపానదేవ్, మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, డిఈ కృష్ణవేణి, యాదవ సంఘం అధ్యక్షులు దేవయ్య యాదవ్, వైస్ ప్రెసిడెంట్ మల్లేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, యాదగిరి యాదవ్, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# కార్మికులు ఐక్యంగా ఉండాలి: కాట శ్రీనివాస్ గౌడ్



**పటాన్‌చెరు ప్రతినిధి, మీడియా టుడే, జులై 20 :** కార్మికులు ఐక్యంగా ఉంటేనే తమ హక్కులను సమర్థంగా సాధించుకోగలరని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన నివాసంలో కోకా-కోలా కంపెనీ కార్మికులతో సమావేశమయ్యారు. త్వరలో జరగనున్న ట్రేడ్ యూనియన్ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, సంస్థలోని పరిస్థితులు, యూనియన్ బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని కాట శ్రీనివాస్ గౌడ్ హామీ ఇచ్చారు.

# టిడిపి తెలంగాణ రాష్ట్ర నేతలు ఖమ్మం, వైరా, మధిర, నియోజకవర్గాల పర్యటన



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** టీడీపీ రాష్ట్ర పార్టీ నేతలు తెలంగాణ రాష్ట్ర నాయకులు జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు షాద్ నగర్ మాజీ శాసన సభ్యులు బక్కని నరసింహులు, జాతీయ అధికార ప్రతినిధి తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీ సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి, ఐ టీడీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు హరికృష్ణ, ఖమ్మం టిడిపి కార్యాలయానికి సోమవారం చేరుకొని జిల్లా నాయకులతో సమావేశమయ్యారు ఈ సమావేశంలో బక్కని నర్సింలు మాట్లాడుతూ.... తెలుగుదేశం పార్టీ ఎంతో పటిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సభ్యత్వం కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లాలోని అభిమానులు భారీ సంఖ్యలో సభ్యత్వాలు జరిగినాయని ప్రమాదవశాత్తు చనిపోయిన వ్యక్తుల నామినీలకు 5 లక్షల ప్రమాద బీమా వచ్చిన కారణంగా ఆ చెక్కుల పంపిణీకి జిల్లాకు వచ్చామని ఇప్పటివరకు తెలంగాణలో 515 మంది ప్రమాద బీమా లబ్ధి పొందారని సుమారు 10,495000 కోట్ల రూపాయలు పార్టీ ద్వారా రాష్ట్రంలో పంపిణీ చేశామని, సగౌరవంగా తెలిపారు, ఈ బెనిఫిషర్ ద్వారా చనిపోయిన కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని, ఈ సాయంతో పాటు, వారి పిల్లల చదువుల కోసం ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత విద్యను కూడా అందిస్తున్నారని అన్నారు, ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, పార్టీ కార్యకర్తలకు ప్రమాద బీమా 2 లక్షల నుంచి 5 లక్షల పెంచారని, దీనిలో భాగంగానే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని, లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని అన్నారు, సమావేశం అనంతరం వైరా నియోజకవర్గంలోని కొణిజర్ల మండలం పెద్దమునగాల గ్రామంలోని రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన తుప్పతి సత్యనారాయణ, ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి పార్టీ తరపున వచ్చిన ఐదు లక్షల చెక్కుని అందజేశారు, తదుపరి వైరా నియోజకవర్గ కేంద్రం వైరా నగరంలో మృతుడు చావా రాధాకృష్ణ, కుటుంబ సభ్యులకు టీడీపీ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కుని అందించారు, అనంతరం మధిర నియోజకవర్గం మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గుడిపుడి వీరభద్రం సభ్యత్వం తీసుకొని ప్రమాదాలలో చనిపోయిన వారికి ప్రమాద భీమా ?5 లక్షలు చెక్కుల అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వాసిరెడ్డి రామనాథం, కూరపాటి వెంకటేశ్వర్లు, కేతినేని హరీష్, వడ్డేం విజయ్, వనమా వాసు, గుత్తా సీతయ్య, మల్లెంపాటి అప్పారావు, వాసిరెడ్డి భాస్కరరావు, కాపా కృష్ణమోహన్, చెరుకూరి చలపతిరావు, కాట్రం స్వామి, తాత సుధాకర్, నాగార్జున శ్రీను, మందపల్లి కోటి ఆర్ఎం వరలక్ష్మి, రామయ్య, రావుట్ల సత్యనారాయణ, చుండూరు రాజరాజేశ్వరి, చలసాని ఝాన్సీ, రజిని తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో వర్షాలు, పాడిపంటల సుభిక్షం కోసం పిట్లం కట్టశివాలయంలో జలాభిషేకం



**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం జూలై 20** పిట్లం మండల కేంద్రంలో సకాలంలో వర్షాలు కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ సోమవారం గ్రామస్థులు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ గర్భగుడిని పూర్తిగా నీటితో నింపి పరమేశ్వరుడికి విశేష జలాభిషేకాలు, అర్చనలు చేశారు. గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు సుఖశాంతులతో జీవించాలని భక్తులు ప్రార్థనలు చేశారు.ఈ ప్రత్యేక పూజల్లో గ్రామ సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్‌తో పాటు గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వర్షాభావ పరిస్థితులు తొలగి మంచి వర్షాలు కురవాలని శివుడికి ఈ విధంగా జలారాధన చేయడం స్థానికంగా తరతరాలుగా కొనసాగుతున్న సంప్రదాయమని గ్రామస్థులు తెలిపారు. కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది.

# పిట్లంలో బీరప్ప ఆలయానికి స్థలం కేటాయింపు



**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం, జూలై20 20** : పిట్లం మండల కేంద్రంలోని ఎల్లమ్మ కుచ్చలో సోమవారం బీరప్ప ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్, రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ మొహన్‌రెడ్డి, కుర్మా-గొల్లల సంఘ సభ్యులు పాల్గొన్నారు. ఆలయ నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని పరిశీలించి, నిర్మాణ పనులు త్వరలో ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టనున్నట్లు తెలిపారు. బీరప్ప ఆలయ నిర్మాణంతో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత బలపడుతుందని వారు పేర్కొన్నారు.

# ఎమ్మార్పీఎస్ నాయకులపై కేసులు ఎత్తివేయాలి

**రహదారి దిగ్బంధం కేసు విచారణకు హాజరైన ఎమ్మార్పీఎస్ నాయకులు**

**ఎస్సీ వర్గీకరణ పోరాటాలపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్**



**జగిత్యాలమీడియా టుడే జూలై 20** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు 2022లో మల్యాల ఎక్స్‌రోడ్ వద్ద నిర్వహించిన రహదారి దిగ్బంధం సందర్భంగా నమోదైన కేసు విచారణలో భాగంగా ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారం జగిత్యాల కోర్టుకు హాజరయ్యారు.ఈ కేసులో ఎమ్మార్పీఎస్ నాయకులు మీసాల సాయిలు, నక్క సతీష్, బొల్లె అనిల్ లపై మల్యాల పోలీసులు కేసు నమోదు చేయగా, విచారణ ప్రక్రియలో భాగంగా వారు ఎమ్మార్పీఎస్ తరపున న్యాయవాది బిరుదుల లక్ష్మణ్ తో కలిసి కోర్టుకు హాజరై న్యాయపరమైన ప్రక్రియలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ సాధన పోరాటాల ఫలితమేనని, ఉద్యమ నాయకులపై నమోదు చేసిన కేసులను ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సామాజిక న్యాయం కోసం ఉద్యమించిన నాయకులపై కేసులు కొనసాగించడం సరైన చర్య కాదని, ఉద్యమాల పట్ల ప్రభుత్వం సానుకూల వైఖరి ప్రదర్శించాలని కోరారు.ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడిన ఎమ్మార్పీఎస్ నాయకులపై నమోదైన అన్ని కేసులను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకుని, ఉద్యమకారులకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్- 175 దరఖాస్తులు స్వీకరణ**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 20** ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశిం చారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అధికారులు బాధ్యతగా వ్యవహరించి ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. కాగా ప్రజావాణి మొత్తం 175 దరఖాస్తులు వచ్చాయి. వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు. డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలిజిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం తో పాటు "సిరిసిల్ల, వేములవాడ "ఆర్డీవో కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా రెవెన్యూ డివిజన్ల కార్యాలయాల్లోనూ ప్రజావాణి కొనసాగుతుందని, స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో ప్రజావాణి కి 6, వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో 4 ప్రజావాణికి దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణిలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు

# క్రైస్తవ మైనార్టీలకు దరఖాస్తుల ఆహ్వానం జూలై 31 వరకు అవకాశం

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం, జూలై 20:** తెలంగాణ క్రైస్తవ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 2026--27 ఆర్థిక సంవత్సరానికి క్రైస్తవ మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించే లక్ష్యంతో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి ఎం. శశి కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పథకంలో టైలరింగ్, ప్లంబింగ్, ఎలక్ట్రిషియన్ (విద్యుత్), ఐటీ, ఈ-సర్వీసులు తదితర రంగాల్లో శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. 21 నుంచి 55 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన క్రైస్తవ మైనార్టీ యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.వార్షిక కుటుంబ ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.2 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.1.5 లక్షలలోపు ఉండాలని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ంశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా జూలై 3 నుంచి జూలై 31, 2026 సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.మరిన్ని వివరాలకు జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ కార్యాలయం లేదా 040-23391067 హెల్ప్‌లైన్‌ను సంప్రదించవచ్చని, అలాగే www.tgcmfc.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి ఎం. శశి కుమార్ తెలిపారు.

# విలువఆధారితవ్యవసాయంతో
# రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలి

-వ్యవసాయానికి పరిశ్రమల తోడ్పాటుతోనే రైతుల ఆదాయం పెరుగుతుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
-ఖమ్మంలో మరిన్ని అగ్రో ఆధారిత పరిశ్రమలకు ప్రభుత్వం ప్రోత్సాహం
-కొణిజెర్లను పారిశ్రామిక మండలంగా తీర్చిదిద్దుతాం. - రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు 10 లక్షల ఎకరాలకు విస్తరణే లక్ష్యం.
-దేశంలో తొలి సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్ --ప్రతి 10 వేల ఎకరాలకు ఒక ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు లక్ష్యం.
-సీడ్ గార్డెన్‌తో దేశానికే ఖమ్మం కేంద్రంగా మారుతుంది - గోద్రెజ్ సమీకృత (ఇంటిగ్రేటెడ్) ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని ప్రారంభించిన డిప్యూటీ సీఎం






**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
వ్యవసాయాన్ని పరిశ్రమలతో అనుసంధానం చేసి విలువ ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహించినప్పుడే రైతుల ఆదాయం స్థిరంగా పెరుగుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.ఖమ్మం జిల్లా కొణిజెర్ల మండలం అంజనాపురంలో తెలంగాణ ప్రభుత్వ సహకారంతో నిర్మించిన గోద్రెజ్ సమీకృత (ఇంటిగ్రేటెడ్) ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క మల్లు, రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, గోద్రెజ్ ఇండస్ట్రీస్ చైర్‌పర్సన్ నాదిర్ బి. గోద్రెజ్, గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సునీల్ కటారియా, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి సురేంద్ర మోహన్, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, సిపి సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి సోమవారం ఘనంగా ప్రారంభించారు.అనంతరం ఫ్యాక్టరీలోని ఉత్పత్తి విభాగాలు, ఆయిల్ పామ్ గెలల ప్రాసెసింగ్ యూనిట్లు, నాణ్యత నియంత్రణ వ్యవస్థను పరిశీలించి సంస్థ ప్రతినిధులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా వ్యవసాయానికి చిరునామాగా నిలిచిందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒకప్పుడు హెవీ వాటర్ ప్లాంట్, థర్మల్ పవర్ స్టేషన్, నవభారత్ వంటి పరిశ్రమలు ఉండేవని, జిల్లా పునర్విభజన తర్వాత ప్రస్తుతం ఖమ్మం జిల్లా ప్రధానంగా వ్యవసాయంపైనే ఆధారపడుతోందన్నారు. పాలేరు జలాశయం, నాగార్జునసాగర్ ఎడమ కాలువ, వైరా రిజర్వాయర్ ఈ ప్రాంత రైతాంగానికి జీవనాధారమని పేర్కొన్నారు.రైతుల ఆదాయం పెరగాలంటే సంప్రదాయ పంటలతో పాటు ఆయిల్ పామ్ వంటి అధిక ఆదాయం ఇచ్చే వాణిజ్య పంటల సాగు వైపు మళ్లడం అవసరమన్నారు. ఈ అంశాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు సమగ్రంగా వివరించారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు చేపట్టే రైతులకు నాలుగు సంవత్సరాల కాలంలో ఎకరాకు సుమారు రూ. 52 వేల వరకు ప్రోత్సాహకాన్ని అందిస్తోందని తెలిపారు. సూపర్ ఎల్‌నినో వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ ఆయిల్ పామ్ సాగు నిలకడైన దిగుబడిని అందిస్తుందని చెప్పారు.దేశంలో వంటనూనెల అవసరం ఎక్కువగా ఉన్నదని, దేశీయ ఉత్పత్తి 12 మిలియన్ టన్నులకు మాత్రమే పరిమితమైందన్నారు. ప్రతి సంవత్సరం సుమారు 3 మిలియన్ టన్నుల వంటనూనె దిగుమతుల కోసం రూ.1.5 లక్షల కోట్ల విదేశీ మారక ద్రవ్యం వెచ్చించాల్సి వస్తోందని తెలిపారు. ఈ పరిస్థితిని మార్చేందుకు ఆయిల్ పామ్ సాగు విస్తరణ అత్యంత అవసరమని స్పష్టం చేశారు.1991-92లో అప్పటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హయాంలో ఈ ప్రాంతంలో ఆయిల్ పామ్ సాగుకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా సుమారు 15 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని, దేశ అవసరాలకు అనుగుణంగా దానిని 70 లక్షల ఎకరాలకు విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. 2023లో టన్ను ఆయిల్ పామ్ గెలల ధర రూ.12 వేలుగా ఉండగా ప్రస్తుతం సుమారు రూ.23 వేలకు చేరడం రైతులకు ప్రయోజనకరంగా మారిందన్నారు. వంట నూనెతో పాటు సౌందర్య సాధనాల పరిశ్రమలకు అవసరమైన ముడి పదార్థాలను కూడా ఆయిల్ పామ్ ద్వారా అందించవచ్చని తెలిపారు.ఖమ్మం జిల్లాలో ఈ సమీకృత పరిశ్రమ ఏర్పాటవడం రైతులకు, యువతకు వరంగా నిలుస్తుందని పేర్కొంటూ, ఈ పరిశ్రమ ఏర్పాటుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిరంతరం కృషి చేశారని ప్రత్యేకంగా అభినందించారు. గోద్రెజ్ యాజమాన్యం, స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్, అధికారులు అందరికీ అభినందనలు తెలిపారు.ఈ పరిశ్రమకు అవసరమైన రహదారి మౌలిక సదుపాయాలను టీజీఐఐసీ ద్వారా త్వరలోనే కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఖమ్మం జిల్లాలో మరిన్ని వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పడి రైతులు పండించే పంటలకు స్థానికంగానే విలువ ఆధారిత ఉత్పత్తులు తయారయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆకాంక్షించారు. దీని వల్ల రైతుల ఆదాయం పెరగడంతో పాటు స్థానిక యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు.ఈ సమీకృత ప్రాజెక్టులో సీడ్ గార్డెన్, మిల్లింగ్ యూనిట్, రిఫైనరీ వంటి అన్ని సౌకర్యాలు ఒకే ప్రాంగణంలో ఏర్పాటు కావడం విశేషమన్నారు. భవిష్యత్తులో ఆయిల్ పామ్ విత్తనాల కోసం ఇండోనేషియా, మలేషియా వంటి దేశాలపై ఆధారపడాల్సిన అవసరం ఉండదన్నారు. 113 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఈ సమీకృత పరిశ్రమ గంటకు 60 నుంచి 120 టన్నుల గెలలను ప్రాసెస్ చేసే సామర్థ్యాన్ని కలిగి ఉందని తెలిపారు. గోద్రెజ్ సంస్థ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని, మిర్చి, పత్తి, వరి ఆధారిత పరిశ్రమలను కూడా రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని సంస్థను కోరారు.రైతులు వాణిజ్య పంటలు, విలువ ఆధారిత వ్యవసాయంపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర స్థూల ఆర్థికోత్పత్తి (జెషడీపీ ) సుమారు రూ.17 లక్షల కోట్లు ఉండగా, వ్యవసాయ రంగం వాటా కేవలం 15 శాతం మాత్రమే ఉండటం రైతుల ఆర్థిక పరిస్థితిని సూచిస్తోందన్నారు. రైతుల ఆదాయం పెరగాలంటే వాణిజ్య పంటలు, విలువ ఆధారిత పరిశ్రమలే శాశ్వత పరిష్కారమని పేర్కొన్నారు.ఇటీవల తొమ్మిది రోజుల్లో రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్ల పెట్టుబడి సాయం జమ చేశామని తెలిపారు. నాగార్జునసాగర్, కృష్ణా జలాలు, సీతారామ ఎత్తిపోతల పథకం, పాలేరు లింక్, ఎన్కూరు--రాజీవ్ లింక్ కాలువల ద్వారా లభించే నీటిని వినియోగించుకొని ఖమ్మం జిల్లాలో ఉద్యాన పంటల సాగును మరింత విస్తరించాలని సూచించారు.కొణిజెర్ల మండలం భవిష్యత్తులో రాష్ట్రం లోనే ప్రముఖ పారిశ్రామిక మండలంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఇక్కడ ఏర్పాటు చేస్తున్న సీడ్ గార్డెన్ ద్వారా దేశవ్యాప్తంగా రైతులకు నాణ్యమైన ఆయిల్ పామ్ విత్తనాలు అందించే స్థాయికి ఈ కేంద్రం ఎదగాలని అన్నారు. సూపర్ ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటలపై ప్రతి గ్రామంలో రైతులతో చర్చలు నిర్వహించి అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా గోద్రెజ్ సంస్థ ఆయిల్ పామ్ గెలల కొనుగోలు లో రైతులకు భాగస్వామిగా నిలుస్తోందని తెలిపారు. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణలో ఆయిల్ పామ్ ఆధారిత పరిశ్రమలను అభివృద్ధి చేసే అవకాశాలు మరింత విస్తరించాయని, దేశంలోనే ఆయిల్ పామ్ హబ్‌గా తెలంగాణను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఒకప్పుడు ఉమ్మడి ఖమ్మం జిల్లాకే పరిమితమైన ఆయిల్ పామ్ సాగు, నేడు రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరించిందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 3 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని, రానున్న 2 నుంచి 3 సంవత్సరాల్లో దానిని 10 లక్షల ఎకరాలకు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు.దేశం వంటనూనెల్లో స్వయం సమృద్ధి సాధించాలంటే సుమారు 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు అవసరమని చెప్పారు. ప్రస్తుతం దేశంలోని ఆయిల్ పామ్ సాగులో దాదాపు 90 శాతం తెలుగు రాష్ట్రాల నుంచే జరుగుతోందన్నారు. తెలంగాణలో ఇప్పటి వరకు మూడు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలు పనిచేస్తుండగా, గోద్రెజ్ ఏర్పాటు చేసిన ఈ పరిశ్రమ నాలుగో ఫ్యాక్టరీ అని తెలిపారు.దేశంలో ఇప్పటి వరకు ఆయిల్ పామ్‌కు ప్రత్యేక సీడ్ గార్డెన్ లేకపోవడం గమనార్హమని, గోద్రెజ్ సంస్థ మలేషియా భాగస్వామ్యంతో ఖమ్మంలో దేశంలోనే తొలి ఆధునిక సీడ్ గార్డెన్‌ను ఏర్పాటు చేస్తోందని చెప్పారు. సీడ్ గార్డెన్‌తో పాటు పరిశోధన కేంద్రం, రైతులకు అవగాహన కల్పించే ప్రదర్శన విభాగాలు, శిక్షణా కార్యక్రమాలు, నాణ్యమైన నర్సరీల ఏర్పాటు వంటి కార్యక్రమాలకు కూడా నేటి నుంచే శ్రీకారం చుడుతున్నామని తెలిపారు.ఈ సమీకృత ఆయిల్ పామ్ కేంద్రం రైతులకు అన్ని విధాలా ఉపయోగపడు తుందని మంత్రి పేర్కొన్నారు. రైతుల సందేహాల నివృత్తి, శాస్త్రీయ సాగుపై మార్గదర్శకాలు, నాణ్యమైన మొక్కలు, వ్యవసాయ పరికరాలు, ఎరువులు, పురుగు మందులు, అవసరమైన సాంకేతిక సేవలు ఒకే కేంద్రంలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. రైతులు శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపడితే ఎకరాకు 15 నుంచి 16 టన్నుల వరకు ఆయిల్ పామ్ గెలల దిగుబడి సాధించవచ్చని చెప్పారు. రాష్ట్రంలో త్వరలోనే మరో ఆరు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం నెలకొన్న సూపర్ ఎల్‌నినో పరిస్థితుల్లో పంటల వైవిధ్యీకరణ అత్యంత అవసరమని పేర్కొన్నారు. పసిఫిక్ మహా సముద్రంలో ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల దక్షిణ భారతదేశంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో ఆయిల్ పామ్, ఉద్యాన పంటలు రైతులకు స్థిరమైన ఆదాయాన్ని అందించే ఉత్తమ ప్రత్యామ్నాయమని వివరించారుఆయిల్ పామ్ రైతులు ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందు తున్నారని, ఆయిల్ పామ్ సాగు చేస్తున్న అనేక మంది రైతుల కుటుంబాలు ఆర్థికంగా స్థిరపడి, వారిపిల్లలు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించే స్థాయికి ఎదిగారని అన్నారు. ఇతర ఏ పంటతోనూ పోల్చలేనంత ఆదాయం ఆయిల్ పామ్ ద్వారా లభిస్తుందని పేర్కొన్నారు. తాను కూడా ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతునేనని గుర్తు చేశారు.వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను ప్రోత్సహించడం రాష్ట్ర ప్రభుత్వ విధానమని తెలిపారు. ఏ జిల్లాలోనైనా 10 వేల ఎకరాలకు పైగా ఆయిల్ పామ్ సాగు ఉంటే అక్కడే ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ఆయిల్ పామ్ రైతుల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధరను పెంచాలని, అలాగే దిగుమతులపై సుంకాలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతోందన్నారు.ఆయిల్ పామ్ తోటల్లో కంది, పత్తి, పప్పు ధాన్యాలు వంటి అంతర పంటలను విజయవంతంగా సాగు చేయవచ్చని చెప్పారు. తద్వారా రైతులకు ప్రారంభ సంవత్సరాల్లోనే అదనపు ఆదాయం లభిస్తుందని వివరించారు. ఖమ్మం జిల్లా దేశానికే స్ఫూర్తిగా నిలుస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఇలాంటి పరిశ్రమల ఏర్పాటు ద్వారా రైతులకు మెరుగైన ఆదాయం, యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. గోద్రెజ్ సంస్థ మరో పరిశ్రమను కూడా ఖమ్మంలో ఏర్పాటు చేయాలనుకుంటే అవసరమైన భూమిని కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు విస్తరణతో పాటు వ్యవసాయ ఆధారిత పరిశ్రమల అభివృద్ధే తెలంగాణ రైతుల ఆర్థికాభివృద్ధికి బాటలు వేస్తుందని, ఖమ్మం జిల్లా దేశంలోనే ఆయిల్ పామ్ రంగానికి ఆదర్శంగా నిలుస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేశారు.వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి సురేంద్ర మోహన్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది డిసెంబర్‌లో తెలంగాణ రైజింగ్--2047 విజన్ డాక్యుమెంట్ ను విడుదల చేసిందని తెలిపారు. ఆ విజన్‌కు అనుగుణంగా వ్యవసాయ రంగ అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ రూపొందించామని, ప్రస్తుతం సుమారు 40 బిలియన్ డాలర్లుగా ఉన్న వ్యవసాయ రంగ ఆర్థిక విలువను 2047 నాటికి 400 బిలియన్ డాలర్లకు పెంచడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని వివరించారు.రాష్ట్రంలో ప్రస్తుతం 3.36 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని, గత మూడు సంవత్సరాల్లోనే 2 లక్షల ఎకరాల కొత్త విస్తీర్ణం ఆయిల్ పామ్ సాగులోకి రావడం దేశంలోనే అత్యధికమని తెలిపారు. గోద్రెజ్ సంస్థకు ఖమ్మం జిల్లాలో 113ఎకరాల భూమిని కేటాయించి, అవసరమైన అన్ని అనుమతులను వేగవంతంగా మంజూరు చేయడం ద్వారా, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో దేశంలోనే తొలి సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేయడం సాధ్యమైందన్నారు. గోద్రెజ్ ఇండస్ట్రీస్ చైర్మెన్ నాదిర్ బి. గోద్రెజ్ మాట్లాడుతూఆయిల్ పామ్ సాగు అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. దేశం వంటనూనెల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించడం జాతీయ లక్ష్యమని, ఆ లక్ష్య సాధనలో తెలంగాణ ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తోందన్నారు .ఆయిల్ పామ్ సాగు విస్తరణలో మహిళలు మరింత చురుకుగా భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. రైతు కుటుంబాల్లో మహిళల భాగస్వామ్యం పెరిగితే ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం మరింత పెరిగి, దేశం వంటనూనెల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించే లక్ష్యం వేగంగా నెరవేరుతుందని పేర్కొన్నారు. గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సునీల్ కటారియా మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా గోద్రెజ్ సంస్థ దేశ వ్యాప్తంగా ఆయిల్ పామ్ రంగంలో పని చేస్తోందన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా వేల హెక్టార్లలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తూ, దేశంలోని ప్రముఖ ఆయిల్ పామ్ సంస్థల్లో ఒకటిగా గోద్రెజ్ ఎదిగిందని తెలిపారు. భారత్ ఇప్పటికీ వంటనూనెల అవసరాల కోసం విదేశీ దిగుమతులపై ఆధారపడు తోందని, దేశీయ ఉత్పత్తిని పెంచేందుకు ఆయిల్ పామ్ సాగు విస్తరణ అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ దిశగా తెలంగాణ రాష్ట్రం దేశంలోనే వేగంగా ఎదుగుతున్న రాష్ట్రంగా నిలిచిందని కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో ఖమ్మం జిల్లాలో తొలి సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇదే ప్రాంగణంలో త్వరలోనే ఎడిబుల్ ఆయిల్ రిఫైనరీని కూడా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ సమీకృత ప్రాజెక్టు ద్వారా 700 మందికి పైగా ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు చెప్పారు.నాణ్యమైన ఆయిల్ పామ్ మొక్కల ఉత్పత్తి కోసం ఖమ్మంలోనే సీడ్ గార్డెన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రైతులకు మెరుగైన నాణ్యత గల నాట్లను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ఆయిల్ పామ్ సాగు మరింత విస్తరించేందుకు సంస్థ కృషి చేస్తుందని చెప్పారు.వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ అంజనాపురంలో సమీకృత ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు నాయ కత్వంలో రైతులు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. గత 30 సంవత్సరా లుగా ఈ ప్రాంతంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని రైతులు కోరు కుంటూ వచ్చారని తెలిపారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఫ్యాక్టరీ నిర్మాణ పనులు ప్రారంభమై, నేడు పూర్తై ం జరగడం ఈ ప్రాంత ప్రజల కల సాకారమైన రోజుగా అభివర్ణించారు.గోద్రెజ్ సంస్థ ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఫ్యాక్టరీలో ఉద్యోగాల భర్తీలో స్థానిక యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ ప్రాంత యువత ప్రతిభావంతులు, నైపుణ్యం కలిగిన వారని, వారికి ఎక్కువగా ఉపాధి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ డైరెక్టర్ యాస్మిన్ బాషా, సుడా చైర్‌పర్సన్ దుర్గా ప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, సర్పంచ్ లు, గోద్రెజ్ సంస్థ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆయిల్ పామ్ రైతులు, పెద్ద సంఖ్యలో ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి: సీఐటీయూ




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
మీడియా టుడే;
-సోనమ్ వాంగ్ చుక్ అరెస్టు హేయమైన చర్య పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని కోరుతూ ఢిల్లీ లో శాంతియుతంగా నిరాహార దీక్ష చేస్తున్న ప్రముఖ విద్యావేత్త పర్యావరణవేత్త సోనమ్ వాంగ్ చుక్ ను కేంద్ర ప్రభుత్వము అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ నబీ అన్నారు. ఇల్లందులో సీఐటీయూ ఆధ్వర్యంలో నీట్ పేపర్ లీకేజికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా నీట్ పేపర్ లీకేజీ కారణంగా నీట్ పరీక్షలు వ్రాసిన విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. నీట్ పేపర్ లీకేజీ కి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని కోరుతూ ఢిల్లీ లో కాక్రోచ్ జనతా పార్టీ నేత అభిజిత్ దీప్కే, ఎస్ఎఫ్ఐ ఇతర ప్రజా సంఘాలు నిరసన నిరాహార దీక్షలు చేస్తున్నాయి.నేడు సీ జే పీ నేడు పార్లమెంట్ మార్చ్ కు పిలుపునిచ్చింది. అనేక ప్రజా సంఘాలు మద్దతు నిచ్చాయి కానీ ఢిల్లీ పోలీసులు పర్మిషన్ ఇవ్వలేదు. కేంద్ర ప్రభుత్వం చిత్తుద్ధి నీ చూపక పోగా శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేయకుండా అడ్డుకుంటుంది. సోనమ్ వాంగ్ చుక్ ను అరెస్టు చేసి ఆసుపత్రి లో నిర్బంధించినా ఆయన దీక్షను విరమించలేదు.పార్లమెంట్ లో విపక్ష ఎం పీ లు నిరసనలు వ్యక్తం చేసినా కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుంది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో కేంద్ర ప్రభుత్వం రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు ఎస్ నిరసన కార్యక్రమం లో కామ నాగరాజు మోహన్ సోను వెంకటేశ్వర్లు జీవన్ రాజు ఈశ్వర్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ జనహక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులుగా పరశురామ్ గౌడ్

**జగిత్యాల మీడియా టుడే- జూలై 20**



జగిత్యాల గౌడ కుల బాంధవులకు గీతా కార్మికులకు నా యొక్క సేవలను అందించడానికి గౌడ కులస్తుల హక్కుల కొరకు వారికి రావలసినటువంటి సంక్షేమ ఫలాలకై పూర్తిస్థాయిలో పని చేయాలని రాష్ట్ర గౌడ జన హక్కుల పోరాట సమితి అధ్యక్షులు శ్రీ అమరగోని నర్సాగౌడ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ నన్ను ప్రోత్సహించి జగిత్యాల జిల్లా అధ్యక్షునిగా నియమించినందుకు వారికి మరియు సహకరించిన కుల సంఘ సభ్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపిన పరశురామ్ గౌడ్..

## సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం

**మందమర్రి, జులై 20, మీడియా టుడే ).**



పట్టణంలోని 2 వ జూన్ లోని ప్రభుత్వ కళాశాల బాలుర వసతి గృహంలో డాక్టర్ జాహ్నవి ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థులకు వర్షాకాలంలో ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులందరూ ప్రభుత్వం గా ఉండాలని, వర్షాకాలం సమయంలో డెంగ్యూ, మలేరియా, చర్మవ్యాధులు రాకుండా తడి దుస్తులను ధరించకూడదని, ఆరు బయట లభించే ఆహారాన్ని తీసుకోకూడదని సూచించారు. శరీరంలో ఏదైనా సమస్య అనిపిస్తే వెంటనే డాక్టర్లను సంప్రదిస్తే వ్యాధి ప్రారంభమై మొదటి దశలోని పూర్తిగా నయం చేయవచ్చని చెప్పారు. సీజనల్ వ్యాధులతో ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా ఉన్న ధర్మారెడ్డిపల్లి కాలువ కల్వర్టుపై సైడ్ గోడలను నిర్మించాలి : సిపిఎం డిమాండ్

**మీడియా టుడే**
**వలిగొండ జూలై : 20**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ చౌటుప్పల్ మెయిన్ రోడ్డు కు కింది నుండి వెళ్తున్న జాలు కాలువ పరిధిలోని ప్రమాదకరంగా ఉన్న ధర్మారెడ్డిపల్లి కాలువ కల్వర్టుపై సైడ్ గోడలను నిర్మించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు డిమాండ్ చేశారుమ సోమవారం రోజు మండల పరిధిలోని జాలు కాలువ గ్రామ శివారులో గోకారం నుండి వెల్లంకి కి వెళ్లే ధర్మారెడ్డిపల్లి కాలువ ప్రమాదకర కల్వర్టు ను పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మారెడ్డి పల్లి కాలువ కాంట్రాక్టర్ కాల్వకు మరమ్మత్తులు చేసే భాగంగా కల్వర్టుకు ఇరువైపులా గోడలను నిర్మించకుండా పోసిన మట్టి మొత్తం కాల్వలోకి కొట్టుకుపోయి గుంతలు ఏర్పడ్డాయని దీనితో మూలమలుపు కావడం వల్ల అనేక మంది ప్రయాణికులు రాత్రి సమయాల్లో దానిలో పడిపోయిన పరిస్థితులు ఉన్నాయని ఎలాంటి ప్రాణహాని జరగకముందే కాంట్రాక్టర్ ఇప్పటికైనా స్పందించి ప్రమాదకరంగా ఉన్న కల్వర్టుకు ఇరువైపులా సైడ్ గోడలను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఇరిగేషన్ శాఖ అధికారులు కనీస పర్యవేక్షణ లేకుండా కాల్వ మరమ్మత్తు పనుల విషయంలో ఉదాసీనంగా వ్యవహరించడం వల్ల ఈ రకంగా నాసిరకమైన పనులు జరుగుతున్నాయని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఇరిగేషన్ శాఖ అధికారులపై జిల్లా కలెక్టర్ స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ గుంతలు నిత్యం చౌటుప్పల్ వలిగొండ కు ప్రయాణం చేస్తున్న అనేకమంది ప్రయాణికులకు శాపంగా మారాయని వీటిలో పడితే మనుషుల ప్రాణాలు పోతాయని మనుషుల ప్రాణాలు పోతే మాత్రమే అధికారులు స్పందిస్తారా? వారు ప్రశ్నించారు వెంటనే అధికారులు ఇట్టి స్థలాన్ని పరిశీలించి గోడలను నిర్మాణం చేయించాలని లేనిపక్షంలో ఆ స్థలం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోకారం మాజీ సర్పంచ్ సిర్పంగి శ్రీరాములు, మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్, నాయకులు మద్దెల మారయ్య, రాపోతు వెంకులు, ఇంద్రారెడ్డి, చేగూరి నగేష్, గంగాపురం వెంకటేశం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బిటెక్, ఎల్ఎల్‌బి అరుదైన విజయం!

## న్యాయవాదిగా ?ఝురి(బి) యువకుడు లక్పతివార్ యోగేష్



**తానూర్,జులై 20 :** మండలంలోని ఝురి(బి) గ్రామానికి చెందిన యువకుడు లక్పతివార్ యోగేష్ అరుదైన మైలురాయిని అధిగమించారు, ప్రతిష్టాత్మకమైన ఆల్ ఇండియాబార్ ఎగ్జామినేషన్‌లో ఘన విజయం సాధించి, అధికారికంగా న్యాయవాదిగా (అడ్వకేట్) ఎంపికయ్యారు.

**సాంకేతికత నుండి న్యాయం వైపు..**

మొదట సాంకేతిక రంగంలో తన ప్రతిభను చాటుకుంటూ బీటెక్ పూర్తి చేసిన యోగేష్, ఆ తర్వాత సమాజానికి సేవ చేయాలనే బలమైన సంకల్పంతో న్యాయవిద్య వైపు అడుగులు వేశారు, ఒకే వ్యక్తి సాంకేతిక విద్య మరియు న్యాయ విద్య రెండింటిలోనూ రాణించి, దేశవ్యాప్త కఠినమైన పరీక్షలో ఉత్తీర్ణత సాధించడం ఆయన అంకితభావానికి నిదర్శనం.

**-?స్థానిక యువతకు స్ఫూర్తిదాయకం..**

సాధారణ గ్రామీణ నేపథ్యం నుండి వచ్చి, అత్యున్నత స్థాయికి చేరుకున్న యోగేష్ విజయం స్థానిక యువతకు గొప్ప స్ఫూర్తినిస్తోంది, "న్యాయాన్ని కాపాడే పవిత్రమైన బాధ్యతను యోగేష్ భవిష్యత్తులో సమర్థవంతంగా నిర్వహించి, సమాజంలోని అణగారిన వర్గాలకు అండగా నిలవాలి" అని గ్రామస్తులు, శ్రేయోభిలాషులు ఆకాంక్షించారు, యోగేష్ సాధించిన ఈ ఘనత పట్ల గ్రామమంతటా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

# రోడ్డుపై గుంతతో పొంచి ఉన్న ప్రమాదం

## పలువురు ప్రమాదాలకు గురైనట్టు వైనం

**మందమర్రి, జులై 20, మీడియా టుడే.**



పట్టణంలోని పాల చెట్టు క్రాస్ రోడ్ తహసిల్దార్ ఆఫీస్ కి వెళ్లే దారిలో రోడ్డుపై భారీ గుంత ఏర్పడినది. ఈ గుంతతో ప్రమాదం పొంచి ఉంది. వందలాది మంది సింగరేణి కార్మికులు, గ్రామీణ ప్రాంతం నుండి పట్టణానికి వచ్చే వాహనదారులకు ఈ భారీ గుంత వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. గతంలో ఈ గుంతను తప్పించబోయి వాహనదారులు,పలువురు ప్రమాదాల బారిన పడ్డట్టు ఇక్కడి షాప్ యజమానులు తెలుపుతున్నారు. రాత్రులు ప్రయాణించేటప్పుడు అనుకోకుండా ఈ గుంతలో నుంచి ప్రయాణించి ఈ గుంత మూలాన వాహనాలు చెడిపోతున్నట్టు వాహన చోదకులు, ప్రయాణికులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే తక్షణ చర్యలు తీసుకొని గుంతను పూడ్చలని స్థానికులు కోరుతున్నారు.

# గ్రామాభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తా

## సర్పంచ్ నిర్మలా బాయి

**తానూర్, జులై 20:**



మండలంలోని కోలూర్ తండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ జాదవ్ నిర్మలా బాయి - గణేష్ అధ్యక్షతన సోమవారం గ్రామసభ నిర్వహించారు,ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, సంక్షేమ పథకాలు, స్థానిక సమస్యలపై విస్తృతంగా చర్చించి గ్రామస్థులకు అవగాహన కల్పించారు,?ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిర్మలా బాయి మాట్లాడుతూ... గ్రామాభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు, ఇప్పటికే గ్రామంలో సీసీ రోడ్లతో పాటు మురుగునీటి కాల్వల (డ్రైనేజీల) నిర్మాణాలు చేపట్టామని తెలిపారు, ప్రజలందరి సహకారంతో గ్రామాన్ని మరిన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు,?ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జాదవ్ దినేష్, పంచాయతీ కార్యదర్శి స్వాతి, ఏఈఓ గణేష్ మరి

# రేసింగ్ చేస్తే.. రిమాండ్ దారే!

**- ఉప్పల్ బగాయత్‌లో బైక్ రేసింగ్ చేస్తున్న ఇద్దరు యువకులపై కేసు నమోదు**

**- తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్.. మళ్లీ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యల హెచ్చరిక**

**ఉప్పల్, జూలై 20(మీడియా టుడే ప్రతినిధి)**



ఉప్పల్ బగాయత్ ప్రాంతంలో బహిరంగ రహదారిపై ప్రమాదకరంగా బైక్ రేసింగ్ నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్న కేపీఆర్ నగర్, రామంతాపూర్‌కు చెందిన మజీద్, సాజిద్ అనే ఇద్దరు యువకులను ఉప్పల్ పోలీసులు పట్టుకున్నారు. వారిపై సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేశారు.అనంతరం ఇద్దరి తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. రోడ్లపై బైక్ రేసింగ్, స్టంట్‌లు, అతివేగంతో వాహనాలు నడపడం తీవ్రమైన నేరమని, ఇలాంటి చర్యల వల్ల అమాయకుల ప్రాణాలు ప్రమాదంలో పడే అవకాశం ఉందని పోలీసులు వివరించారు.ప్రజల భద్రతకు విఘాతం కలిగించే బైక్ రేసింగ్, నిర్లక్ష్య డ్రైవింగ్‌పై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని ఉప్పల్ పోలీసులు తెలిపారు. మరోసారి ఇలాంటి ఘటనల్లో పాల్గొంటే మరింత కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే వాహనాలను సీజ్ చేసి కోర్టు ముందు హాజరుపరుస్తామని హెచ్చరించారు.

# చిలకనగర్ సమస్యలపై ఎమ్మెల్యే బండారి ఫోకస్

**- డ్రైనేజీ, రోడ్ల పనులు వెంటనే పూర్తి చేయాలని జోనల్ కమిషనర్‌కు వినతి**



**ఉప్పల్, జూలై 20(మీడియా టుడే ప్రతినిధి):**

చిలకనగర్ డివిజన్‌లో నెలకొన్న డ్రైనేజీ, వర్షపు నీటి అవుట్‌లెట్ సమస్యలతో పాటు అసంపూర్తిగా ఉన్న రహదారి పనులను అత్యవసరంగా పూర్తి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ రాధిక గుప్తాను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్లికార్జుననగర్, అభయాంజనేయస్వామి గుట్ట, మైసమ్మ గుడి ప్రాంతాల నుంచి వచ్చే వర్షపు నీరు, డ్రైనేజీ నీటి అవుట్‌లెట్ సమస్య కారణంగా స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను కోరారు.అలాగే చిలకనగర్ చౌరస్తాలోని హనుమాన్ ఆలయం నుంచి మైసమ్మ గుడి వరకు రోడ్డు పనులకు ఇప్పటికే ఆమోదం లభించినప్పటికీ, మధ్య వరకు మాత్రమే నిర్మాణం చేసి మిగిలిన భాగాన్ని తవ్వి వదిలేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.రానున్న బోనాల పండుగ సందర్భంగా పోచమ్మ, మైసమ్మ ఆలయాలకు భారీగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, రహదారి పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి, ఈరెల్లి రవీందర్ రెడ్డి, చేర్యాల శ్రీనివాస్, గడ్డం పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ తో ప్రజాస్వామ్యంపై దాడి

**-2029 ఎన్నికలే లక్ష్యం గా బిజెపి ఎస్ఐఆర్ ప్రయోగం**

**-సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి వి రాఘవులు**



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జులై 20** :ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆం )ను ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే ప్రక్రియగా కాకుండా, రాబోయే రాజకీయ ప్రయోజనాలు పొందేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వినియోగించుకుంటోందని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి. రాఘవులు ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించాల్సిన ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియను బిజెపి వ్యతిరేక ఓట్లను తొలగించే రాజకీయ ప్రయత్నాల కోసం ఎస్ ఐ ఆర్ నీ దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. సీపీఐ(ఎం ) ఆధ్వర్యంలో చౌటుప్పల్‌లోని పద్మావతి ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన ప్రాంతీయ సదస్సులో ముఖ్య వక్తగా పాల్గొన్న రాఘవులు, ఎస్ఐఆర్‌పై విస్తృతంగా మాట్లాడారు.ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ రాజ్యాంగబద్ధమైన ప్రక్రియేనని,అయితే గతంలో జరిగినప్పుడు ఇంత తీవ్ర రాజకీయ చర్చలు,ప్రజల్లో ఆందోళనలు కనిపించలేదని రాఘవులు అన్నారు. తెలంగాణ,ఆంధ్ర ప్రాంతాల్లో చివరిసారిగా 2002లో సమగ్ర సవరణ జరిగిందని, పదేళ్లకోసారి జరగాల్సిన ప్రక్రియ ఆలస్యంగా ఇప్పుడు చేపట్టడం వెనుక రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు .ప్రతి ఏడాది కొత్త ఓటర్ల నమోదుతో పాటు ఎన్నికల సమయంలో ప్రత్యేక నమోదు కార్యక్రమాలు నిర్వహించడం ఎన్నికల సంఘం సాధారణ విధానమే అయిన ప్పటికీ, ఈసారి ఎస్ఐఆర్‌పై అన్ని రాజకీయ పార్టీలు అప్రమత్తం కావడం పరిస్థితి తీవ్రతను సూచిస్తోందన్నారు .ప్రజాస్వామ్య బలోపేతం కాదు రాజకీయ ప్రయోజనాల కోసమే ఎస్ఐఆర్ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం లక్ష్యమైతే తమ పార్టీ కూడా పూర్తిగా మద్దతు ఇస్తుందని రాఘవులు స్పష్టం చేశారు.అయితే ప్రస్తుతం చేపడుతున్న ప్రక్రియ వెనుక ప్రజాస్వామ్య పరిరక్షణ కంటే 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రాజకీయ లాభం పొందాలనే ఉద్దేశం ఉందని ఆరోపించారు.దేశంలో ధరల పెరుగుదల,రైతుల సమస్యలు, నిరుద్యోగం, యువతలో అసంతృప్తి వంటి కారణాలతో ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత పెరుగుతోందని పేర్కొంటూ, ఎన్నికల్లో ప్రజాభిప్రాయంతో గెలవడం కష్టమవుతుందనే అంచనాతోనే ఓటర్ల జాబితాలను ప్రభావితం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు.బిజెపి కి పడని ఓట్లు లక్ష్యంగా ఎస్ఐఆర్ ప్రక్రియలో ముస్లింలు,ఇతర మైనారిటీలు, దళితులు, గిరిజనులు,వలస కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు,పేద వర్గాలు,కొన్ని వెనుకబడిన వర్గాలలో పడని ఓట్లు లక్ష్యంగా ఎస్ఐఆర్ నీ కేంద్రం ఉపయోగించుకుందని రాఘవులు విమర్శించారు.గత ఎన్నికల్లో బీజేపీకి వ్యతిరేకంగా ఓటు వేసిన వర్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టి వారి ఓటు హక్కును లేకుండా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని వ్యాఖ్యానించారు.అత్యల్ప మెజారిటీతో బీజేపీ ఓడిపోయిన నియోజకవర్గాలను గుర్తించి,అక్కడ ప్రతిపక్షాలకు అనుకూలంగా ఉన్న ఓట్లను తగ్గించడం ద్వారా ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే వ్యూహం గతంలో బీహార్,బెంగాల్,అస్సాం రాష్ట్రాలలో అమలు చేసి వాళ్ళు గెలిచారని ప్రస్తుతం తెలంగాణలో కూడా అమలు చేసే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. డీలిమిటేషన్ రాజకీయ ఎత్తుగడ నియోజ కవర్గాల పునర్విభజన డీలిమిటేషన్ ప్రక్రియను కూడా ఎన్నికల లబ్ధికి అనుకూలంగా వినియోగించే ప్రయత్నం జరుగుతోందని రాఘవులు ఆరోపించారు. బీజేపీకి అనుకూల ప్రాంతాలను ఒకే నియోజకవర్గంగా మార్చడం, ప్రతిపక్షాలకు బలం ఉన్న ప్రాంతాలను విభజించడం ద్వారా ఎన్నికల సమీకరణాలను మార్చే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు.దక్షిణాది రాష్ట్రాలకు డీలిమిటేషన్ వల్ల ప్రాతినిధ్యం తగ్గే ప్రమాదం ఉందని, దీనిపై అన్ని రాజకీయ పార్టీలు కలిసి పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.గత రాష్ట్రాల అనుభవాలను గుర్తుచేసిన రాఘవులుబీహార్,అస్సాం, మహారాష్ట్ర,పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల్లో గతంలో నిర్వహించిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణలను ఉదహరిస్తూ, అర్హులైన అనేక మంది ఓటర్ల పేర్లు తొలగించబడ్డాయని ఒక్క బెంగాల్ లో కోటి ఓట్లు తొలగించారని అక్కడ ప్రజలు ఆందోళన చేస్తే న్యాయస్థానాలు జోక్యం చేసుకుంటే డెభై లక్షల మంది ఓట్లు తిరిగి చేర్చారని ముప్పై లక్షల మంది ఓట్లు పోవడం జరిగిందని రాఘవులు ఆరోపించారు. ఆధార్,రేషన్ కార్డు, పాస్‌పోర్ట్ వంటి పత్రాలను కూడా అంగీకరించకుండా ఇబ్బందులు కల్పించడం, చిన్నపాటి వివరాల వ్యత్యాసాల పేరుతో ఓటర్లను తొలగించడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు అప్రమత్తత అవసరం ఓటు హక్కు ఏ ఒక్క పార్టీకి సంబంధించిన అంశం కాదని, ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని రాఘవులు అన్నారు.ప్రతి ఓటరు తన పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని, ఎక్కడైనా తొలగింపు లేదా లోపాలు కనిపిస్తే వెంటనే అభ్యంతరాలు తెలియజేయాలని సూచించారు.ఎస్ఐఆర్‌ను సాధారణ పరిపాలనా ప్రక్రియగా కాకుండా ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ అంశంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, సీపీఎం కార్యకర్తలు గ్రామస్థాయిలో చురుగ్గా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఎస్ ఐ ఆర్ పై అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేయాలనీ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ జిల్లాలో బి ఎల్ ఓ బి ఎల్ ఏ లుగా విధులు నిర్వహిస్తున్న వారికి సరైన శిక్షణను ఇవ్వలేదని జిల్లా కలెక్టర్ ఈ అంశాన్ని పరిశీలించి అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేయాలని,వలస కార్మికులు గ్రామాలలో లేరని నేటికి అనేక వేల మంది దరఖాస్తు పారాలను పూర్తి చేసి ఇవ్వలేదని తెలియజేశారు.ఈ సెమినార్ కి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం డి పాష అధ్యక్షత వహించగా ఈ సెమినార్ లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ళ ఆశయ్య,కొండమడుగు నరసింహ,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజ్ గౌడ్, కల్లూరి మల్లేశం,బూరుగు కృష్ణారెడ్డి,జల్లెల పెంటయ్య, గుంటోజు శ్రీనివాసచారి,మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు రాయగిరి కిష్టయ్య,సిరిపంగి స్వామి, అవ్వారు రామేశ్వరి,బొడ్డుపల్లి వెంకటేష్,మద్దెల రాజయ్య, దూడ యాదిరెడ్డి,కోట రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ

**- తాగునీరు, మురుగునీటి పనులకు**

**నిధులు మంజూరు చేయాలని వాటర్‌బోర్డు ఈడీకి వినతి**



**ఉప్పల్, జూలై 20(మీడియా టుడే ప్రతినిధి):**

నియోజకవర్గంలో తాగునీటి సరఫరా, మురుగునీటి పారుదల వ్యవస్థలకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ) ఈడీ పంకజను బాగ్-ఎ-ఆమ్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి తాగునీటి సరఫరా, మురుగునీటి పారుదల సమస్యలపై ప్రజల నుంచి పెద్దఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయని ఎమ్మెల్యే వివరించారు. అత్యవసరంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను ఆమోదించి, ప్రాధాన్యత ఆధారంగా నిధులు విడుదల చేయాలని కోరారు.ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా, మెరుగైన మురుగునీటి పారుదల సౌకర్యాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు.ఉప్పల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తూ నిరంతరం కృషి కొనసాగిస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.

# ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకం

**- ఈ నెల 22లోగా దరఖాస్తులకు ఆహ్వానం**

**ఉప్పల్, జూలై 20(మీడియా టుడే ప్రతినిధి**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్‌లో 2026--27 విద్యా సంవత్సరానికి తాత్కాలిక ప్రాతిపదికన అతిథి అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. విజయకుమార్ తెలిపారు.వాణిజ్యశాస్త్రం, కంప్యూటర్ సైన్స్, గణితశాస్త్రం, చరిత్ర, జంతుశాస్త్రం విభాగాల్లో ఒక్కో పోస్టు చొప్పున మొత్తం ఐదు ఖాళీలు ఉన్నాయని పేర్కొన్నారు. సంబంధిత సబ్జెక్టులో కనీసం 55 శాతం మార్కులతో పీజీ ఉత్తీర్ణులై ఉండాలని, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం మార్కులు ఉంటే సరిపోతుందని తెలిపారు.పీహెచ్‌డీ, నెట్ లేదా సెట్ అర్హతతో పాటు బోధన అనుభవం ఉన్న అభ్యర్థులకు ఎంపికలో ప్రాధాన్యం కల్పిస్తామని చెప్పారు. కళాశాల విద్యా కమిషనర్ నిబంధనల మేరకు పారదర్శకంగా నియామక ప్రక్రియ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.అర్హత కలిగిన అభ్యర్థులు జూలై 22 సాయంత్రం 5 గంటలలోపు కళాశాలలో దరఖాస్తు సమర్పించాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం వైస్ ప్రిన్సిపాల్ డా. సీహెచ్. సత్యనారాయణను 98664 16969 నంబర్‌లో సంప్రదించవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు.

# విద్యార్థులపై లాఠీచార్జ్ ఖండనీయం

**ఏఐవైఎఫ్ - కేంద్ర ప్రభుత్వం వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్**




**ఉప్పల్, జూలై 20(మీడియా టుడే ప్రతినిధి):**

న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద "చలో పార్లమెంట్" కార్యక్రమంలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు లాఠీచార్జీ చేయడం, నిర్బంధాలకు పాల్పడటాన్ని ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర తీవ్రంగా ఖండించారు.సోమవారం విడుదల చేసిన ప్రకటనలో వారు మాట్లాడుతూ, రాజ్యాంగబద్ధమైన హక్కులను వినియోగించుకుంటూ ఆందోళన చేస్తున్న విద్యార్థులను అడ్డుకునేందుకు భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం, ఇనుప బ్యారికేడ్లు వెల్డింగ్ చేయడం, మెట్రో స్టేషన్లను మూసివేయడం, విద్యార్థులను బలవంతంగా అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు.ఎన్‌టీఏలో జరిగిన పరీక్షల అవకతవకలు, పారదర్శకత లోపం కారణంగా దేశవ్యాప్తంగా విద్యార్థుల్లో ఆందోళన నెలకొందని పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలకు పరిష్కారం చూపాల్సిన కేంద్ర ప్రభుత్వం పోలీసు చర్యలతో స్పందించడం ప్రజాస్వామ్య వ్యతిరేక ధోరణికి నిదర్శనమని ఆరోపించారు.విద్యార్థులపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, నిర్బంధంలో ఉన్న వారిని విడుదల చేయాలని, లాఠీచార్జీకి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని, విద్యార్థి సంఘాలతో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# ఉపాధ్యాయులకు శిక్షణ



**రాయికల్-మీడియా టుడే-జూలై 20:**

రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో సోమవారం మండలంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు మూడు రోజుల అంతర్గత శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు తెలుగు, ఇంగ్లీష్, గణితం సబ్జెక్ట్ లపై శిక్షణ ఇస్తున్నామని.... శిక్షణలో నేర్చుకున్న విషయాలను విద్యార్థులకు చేరవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, భోగ రమేష్, రమణి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌కు మరిన్ని బస్తీ దవాఖానలు కావాలి

**- ఆరోగ్య శాఖ డైరెక్టర్‌ను కలిసి వినతి తెలిపిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



ఉప్పల్, జూలై 20(మీడియా టుడే ప్రతినిధి): నియోజకవర్గ ప్రజలకు మరింత చేరువలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కొత్త బస్తీ దవాఖానలను మంజూరు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలంగాణ ఆరోగ్య ఎ కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ సంగీత సత్యనారాయణను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో వేగంగా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రాథమిక ఆరోగ్య సేవలను విస్తరించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే వివరించారు. ప్రజలకు సమీపంలోనే ఉచిత వైద్య సేవలు, మందులు, అవసరమైన వైద్య పరీక్షలు అందుబాటులో ఉండేలా అదనపు బస్తీ దవాఖానలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ ప్రతిపాదనపై ఆరోగ్య శాఖ డైరెక్టర్ సానుకూలంగా స్పందించి, విషయాన్ని పరిశీలించి ప్రభుత్వానికి నివేదించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వం దృష్టికి ప్రతి అవసరాన్ని తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.

## కాలభైరవ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**- వారాహి పూజ, అన్నప్రసాద వితరణలో పాల్గొన్న బండారి లక్ష్మారెడ్డి**



ఉప్పల్, జూలై 20(మీడియా టుడే ప్రతినిధి): ఉప్పల్‌లోని ప్రసిద్ధ శ్రీ కాలభైరవ స్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీ వారాహి అమ్మవారి ప్రత్యేక పూజలు, అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలగాలని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులకు స్వయంగా అన్నప్రసాదం పంపిణీ చేసి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడు గుండ మల్లయ్య, ఆలయ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వాలా హరీష్ జన్మదిన వేడుకలు

**గజమాలతో సత్కరించిన బీ ఆర్ ఎస్ వి ఇంచార్జ్ రాజు, జనరల్ సెక్రటరీ మల్లికార్జున్.**



శేర్లింగంపల్లి మీడియా టుడే న్యూస్ జూలై, 20 శేరిలింగంపల్లి నియోజకవర్గం గంగారం లోని సీనియర్ నాయకులు బీ ఆర్ ఎస్ వి జనరల్ సెక్రటరీ మాట్లాడుతూ మీరు ఇలాంటి జన్మదిన వేడుకలు ఇంకెన్నో జరుపుకో వాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాము, మీ యొక్క రాజకీయ బాట మాకు నిదర్శనం, రాబోయే కాలంలో కూడా మీలాగే ప్రజలకు సేవ చేస్తూ, ఉన్నత స్థాయికి వెళ్లాలని కోరుకుంటున్నాము, మరొక్కసారి ప్రజా నాయకులు వాలా హరీష్ జన్మదిన వేడుకలు అని చెప్పుకొచ్చారు. కార్యక్రమం లో బీ ఆర్ ఎస్ నాయకులు, బీ ఆర్ ఎస్ వి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అనారోగ్యానికి గురైన చింతల ఫణి శ్రీనివాస్ రెడ్డి ని పరామర్శించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



మీడియా టుడే, జూలై20/ఆలేరు ఆర్సీ: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం ఇటీవల అనారోగ్యానికి గురైన ఆలేరు మున్సిపల్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు మాజీ కౌన్సిలర్ భర్త చింతల ఫణి శ్రీనివాస్ రెడ్డిని పరామర్శించిన ప్రభుత్వ విప్ మరియు ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ చైర్మన్ బీజని బాలమణి భాస్కర్, మాజీ పట్టణ అధ్యక్షుడు ఏజాజ్ మరియు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విరువంటి మధు, శరత్ కృష్ణ, పూల సత్యయ్య, దారపు శంకర్, దొనకొండ లాస్య కృష్ణ, దారపు రమణ, పాల్గొనడం జరిగింది.

## కీర్తిశేషులు గంగిశెట్టి కళావతి-రామచంద్రం జ్ఞాపకార్థం మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించిన గంగిశెట్టి వీరేశం



మీడియా టుడే, జూలై20/ఆలేరు ఆర్సీ: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని గడి ఆవరణలో మెడిసిటీ హాస్పిటల్ వైద్యబృందం ఘనపూర్, మేడ్చల్ వారి ఆధ్వర్యంలో కీ॥శే॥ గంగిశెట్టి రాంచంద్రం- కళావతి జ్ఞాపకార్థం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగిశెట్టి వీరేశం మాట్లాడుతూ గంగిశెట్టి కళావతి రామచంద్రం మా తల్లి తండ్రుల పేరు మీద మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం నాకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. బిపి, షుగర్, కంటి పరీక్షలతో పాటు, చెవి, ముక్కు, గొంతు, వరిబీజం, గడ్డలు, థైరాయిడ్, గర్భసంచి, సంబంధించిన సమస్యలు కూడా ఉచితంగానే చూడబడును. వారికి ఉచితంగా మెడిసిన్ కూడా అందిస్తున్నామని ఈ అవకాశాన్ని గ్రామంలోని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సముద్రాల శ్రీనివాస్, ప్రొద్దుటూరి రమేష్, అరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి, బెదరబోయిన. వెంకటేష్, రాజుబోయిన. కొండల్, తేరాల. నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

# చేనేత సహకార సంఘం నూతన భవనాన్ని నిర్మిస్తాం

**-పెర్కిట్ క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో డైరెక్టర్లకు సన్మానం**



మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 20 : ఆర్మూర్ పట్టణ పరిధిలోని పెర్కిట్ క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో ఆర్మూర్ పట్టణంలోని పట్టు చేనేత సహకార సంఘానికి నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లను ఘనంగా సన్మానించారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ లో ఆదివారం రాత్రి పెర్కిట్ క్షత్రియ సమాజ్ అధ్యక్షులు గటడి నారాయణ, ఉపాధ్యక్షులు వచ్చేవాల్ భోజరాజు, కార్యదర్శి కర్తన్ రాజ్ కుమార్, కోశాధికారి గటడి ప్రవీణ్ ల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన పట్టు చేనేత సహకార సంఘం అధ్యక్షులు గంగా మోహన్ చక్రు, ఉపాధ్యక్షులు షికారి శ్రీనివాస్, కార్యదర్శి బొచ్చర్ లక్ష్మీనారాయణ, కోశాధికారి బదాం రాజ్ కుమార్, డైరెక్టర్లు పదాల్ నరేందర్, ఐచ్చేవాల్ రెడ్డి శ్రీనివాస్, ఖాందేష్ సత్యనారాయణ లకు శాలువ పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పట్టు చేనేత సహకార సంఘం అధ్యక్షులు గంగామోహన్ చక్రు మాట్లాడుతూ పట్కురీ క్షత్రియ సమాజ్ మరియు పట్టు చేనేత సహకార సంఘ సభ్యుల కోరిక మేరకు ప్రభుత్వ మరియు దాతల సహకారంతో నూతన బిల్డింగ్ నిర్మాణం చేస్తామని అన్నారు. అనంతరం పెర్కిట్ క్షత్రియ సమాజ్ కు చెందిన కర్తన్ రాజ్ కుమార్ గటడి ప్రవీణ్ లు ఆర్మూర్ క్షత్రియ సమాజ్ ద్వారా ఆర్మూర్ సర్వ సమాజ్ సభ్యులుగా ఎన్నుకోబడిన సందర్భంగా ఇరువురికి పూలమాలలు శాలువతో పెర్కిట్ క్షత్రియ సమాజ్ పెద్దలు సన్మానం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో పతి గంగా మోహన్, జుగ్గె కుమార్, గటడి తుకారాం, గటడి ప్రతాప్, కర్తన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ధాన్యం కొనుగోలు చేసినట్లుగా చేనేత వస్త్రాలు కొనుగోలు చెయాలి



మీడియా టుడే, జూలై20/ఆలేరు ఆర్సీ: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో హ్యాండ్ లూమ్ వీవర్స్ కో ఆపరేటివ్ సొసైటీ ఆలేరుకు ఏకగ్రీవంగా ఎన్నికైన దాసి శంకర్ అధ్యక్షులు మరియు పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ సభ్యులు బీర్ల అయిలయ్య హాజరైన సమావేశంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్ మాట్లాడుతూ ఎవరు అధికారంలో ఉన్నామా చేనేత కార్మిక సంఘం పోరాటం చేస్తూనే ఉన్నది గతంలో మగ్గాలు లేవన్న మాజీ ముఖ్యమంత్రికి హైదరాబాద్ ఇందిరా పార్కు మగ్గాలను ప్రదర్శించి ధర్నా చేసి సమస్యలు సాధించినాము. మీరు ప్రభుత్వంలో ఉండి సమస్యలు సాధిస్తే మేము పోరాటం చేసి సాధిస్తాం. సమస్యల సాధనకు మీ చొరవకు మీకు హృదయ పూర్వక ధన్యవాదములు. గతంలో చేనేత సహకార సంఘాలలో తయారు అయిన వస్త్రాలు టెస్కో కొనుగోలు చేసి వాటిని గురుకుల పాఠశాలల విద్యార్థులకు సప్లై చేసింది. ఈ సంవత్సరం టెస్కో నుండి కాక మఫత్ లాల్ కార్పొరేట్ కంపెనీ నుండి 500 కోట్ల పైన కొనుగోలు చేస్తున్నారు. ఆలా జరిగితే చేనేత కార్మికుల ఉపాధి కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడతారు. అందుకే రైతు ధాన్యం ఎలా ఉన్నా ఎలాగ కొంటున్నారో చేనేత మగ్గాల మీద తయారు చేయబడిన ప్రతి వస్త్రాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని దానికి శాసనసభ్యులు బీర్ల అయిలయ్య కృషి చేయాలని కోరుతున్నాను. వారు తప్పు కుండా మీరు తయారు చేసిన వస్త్రాలను ప్రభుత్వం నుండి కోనేలా చేస్తాను అని హామీ ఇచ్చారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా 2024 జూలైలో 15న చేనేత గర్జన చేస్తామని ప్రకటించగానే చేనేత శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వర్ రావు పిలిచి త్రిఫ్ట్ పథకంనకు గత ప్రభుత్వ పాత బకాయిలు రిలీజ్ చేసినారు. త్రిఫ్ట్ పథకం తిరిగి ప్రారంభించినారు. 2024 సెప్టెంబర్ లో ముఖ్యమంత్రి చేనేత కార్మికుల ఋణమాఫీ ప్రకటించి ఏడాది దాటినా అమలు కాకుంటే 2025 నవంబర్ 20 న కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా చేసిన రోజే 33 కోట్లు రిలీజ్ చేసినారు. 2026 మార్చి 25 న ఇందిరా పార్కు దగ్గర ధర్నా చేస్తే 13 సంవత్సరాలనుండి ఎన్నికలు జరగని చేనేత సహకార సంఘాల ఎన్నికలు జరిగినవి. నేతన్న భరోసా కూడా చేనేత కార్మికులకు 4500/- అనుబంధ కార్మికులకు 1500/- వారి అకౌంట్ లో పడినవి. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్ళ తప్ప అన్నట్లుగా సమస్యలు సాధించాలంటే పోరాటమే శరణ్యం. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభా రాణి, ఆలేరు మున్సిపాలిటీ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్, మాజీ ఆప్కో డైరెక్టర్ మండల శ్రీరాములు, తెలంగాణ చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ హైకోర్టు లాయర్ మందుల విప్లవ కుమార్, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు చెన్న రాజేష్ గారలు హాజరైనారు.

# చిరు వ్యాపారులకు అండగా ఉంటాం

**ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**



మీడియా టుడే, జూలై20/ఆలేరు ఆర్సీ: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం ఆలేరు పట్టణంలో గిరిజన తండాలకు చెందిన మహిళలు, చిరు వ్యాపారస్తులు సంప్రదాయ పద్ధతిలో జొన్న రొట్టెలు తయారు చేసి విక్రయిస్తున్న సందర్భంగా, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య స్వయంగా అక్కడ ఆగి వారి వద్ద నుంచి జొన్న రొట్టెలను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా గిరిజన మహిళలతో ఆప్యాయంగా మాట్లాడిన ఎమ్మెల్యే వారి కుటుంబ పరిస్థితులు, వ్యాపార సాగుతున్న తీరు, ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. సంప్రదాయ ఆహార పదార్థాలకు ప్రజల్లో మంచి ఆదరణ పెరుగుతోందని, జొన్న రొట్టెలు వంటి ఆరోగ్యకరమైన ఆహారాలను ప్రజలు మరింత ప్రోత్సహించాలని సూచించారు. గిరిజన మహిళలు స్వయం ఉపాధి ద్వారా కుటుంబాలను పోషించడం అభినందనీయమని పేర్కొన్న బీర్ల అయిలయ్య, చిన్న వ్యాపారాలను ప్రోత్సహించడం ద్వారా వారి ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని అన్నారు. గిరిజనులు, పేద చిరు వ్యాపారస్తుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, తమకు అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. స్థానికులు కూడా ఎమ్మెల్యే చూపిన ఆప్యాయతను అభినందిస్తూ, గిరిజన చిరు వ్యాపారుల పట్ల చూపిన ప్రోత్సాహం వారికి మరింత ఉత్సాహాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గిరిజన మహిళలు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకి కృతజ్ఞతలు తెలిపారు.

## సీనియర్ సిటిజన్ సంఘం ఆత్మకూరు(ఎం) మండల శాఖ కార్యవర్గం సమావేశం



మీడియా టుడే, జూలై20/ఆలేరు ఆర్సీ: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని మెటేషన్ హాల్ ఆవరణలో సీనియర్ సిటిజన్ సంఘం ఆత్మకూరు(ఎం) మండల శాఖ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు ఎర్రగుంట వెంకటేశ్ ముఖ్య అతిథిగా హాజరై సంఘ కార్యక్రమాలపై మార్గదర్శనం చేశారు. సమావేశంలో ఎలగందుల నర్సమ్మ కుటుంబ సమస్య (కొడుకులతో ఏర్పడిన వివాదం)పై జిల్లా అధ్యక్షులు ఎర్రగుంట వెంకటేశ్ సమక్షంలో చర్చించి, పరస్పర అంగీకారంతో పంచాయతీ తీర్మానం చేయడం జరిగింది. అలాగే సీనియర్ సిటిజన్ సభ్యులకు సభ్యత్వ (మెంబర్షిప్) గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి మాట్లాడుతూ, సీనియర్ సిటిజన్ సంఘానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని, గ్రామ కమిటీ మరియు మండల కమిటీ అధికారికంగా కోరిన వెంటనే సంఘ కార్యకలాపాల కోసం స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో ఆత్మకూరు గ్రామ శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు: బోడ సామ నర్సిరెడ్డి;ఉపాధ్యక్షుడు: యాదగిరి;కార్యదర్శి: మజ్జిగ నర్సయ్య;కోశాధికారి: జక్క శివారెడ్డిలను ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు ఎర్రగుంట వెంకటేశ్ మాట్లాడుతూ, వృద్ధుల సమస్యలను గ్రామస్థాయి నుంచే గుర్తించి త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రతి గ్రామ కమిటీ చురుకుగా పనిచేయాలని, సీనియర్ సిటిజన్ల సంక్షేమమే సంఘం ప్రధాన లక్ష్యమని తెలిపారు.

## డబల్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



మీడియా టుడే, జూలై20/ఆలేరు ఆర్సీ: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో డబుల్ రోడ్డు ఒక కోటి 70 లక్షల నిధులతో పాటు అదనంగా స్థానిక హై స్కూల్ నుండి శివాలయం వరకు రోడ్డుకు ఇరువైపులా మూడు ఫీట్ల వెడల్పుతో మొత్తం 18 ఫీట్ల వెడల్పుతో నూతన సిసి రోడ్డు ఎలాంటి డివైడర్ లేకుండా నిర్మిస్తున్న రోడ్డు కోసం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సుమారు 80 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగింది. ఈ పనులను స్థానిక మండల కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. రోడ్డు నిర్మాణం కోసం కృషి చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు, ప్రధాన కార్యదర్శి జన్నాయికోడే నగేష్, బీర్ల ఫౌండేషన్ మండల ఇంచార్జ్ బత్తిని ఉప్పలయ్య గౌడ్, బీసీ సెల్ మండలాధ్యక్షులు చెరుకు శ్రీనివాస్ గౌడ్, కిసాన్ సెల్ అధ్యక్షులు నోముల వెంకట్ రెడ్డి, మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు ఎద్దు వెంకటేశ్వర్లు, స్థానిక వార్డు మెంబర్లు, మండల కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నీట్ విజేత సాయిశరణ్‌కు ఘన సన్మానం

**ఆల్ ఇండియా 19వ ర్యాంక్‌తో సత్తా చాటిన మాస్టర్ మైండ్స్ పూర్వ విద్యార్థి.**

**ఇష్టపడి కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చు.**



కోదాడ, జూలై 20 (మీడియా టుడే)-: నీట్-2026 ఫలితాల్లో జాతీయ స్థాయిలో 19వ ర్యాంక్ సాధించి సరికొత్త రికార్డు సృష్టించిన మాస్టర్ మైండ్స్ స్కూల్ పూర్వ విద్యార్థి బూర సాయిశరణ్‌ను సోమవారం పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థిని అభినందిస్తూ ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రిన్సిపల్ పొట్టా కిరణ్ కుమార్ మాట్లాడుతూ నీట్‌లో అసాధారణ ప్రతిభ కనబర్చిన సాయిశరణ్ నేటి విద్యార్థి లోకానికి ఆదర్శమని కొనియాడారు. తల్లిదండ్రులకు, గ్రామానికి ఎనలేని గౌరవం తెచ్చిన సాయిశరణ్ తమ పూర్వ విద్యార్థి కావడం గర్వకారణమన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని నిరంతరం శ్రమిస్తేనే ఉజ్వల భవిత సాధ్యమవుతుందన్నారు. పిల్లలు సెల్‌ఫోన్ వినియోగంతో కాలాన్ని వృథా చేయకుండా తల్లిదండ్రులు చొరవ చూపాలన్నారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ పొట్టా రమేష్, ఉపాధ్యాయులు, పర్యావరణ పరిరక్షణ ఉద్యమకారుడు కొల్లు లక్ష్మీనారాయణ తదితరులు సాయిశరణ్‌ను పుష్పగుచ్ఛాలతో, శాలువాతో ఘనంగా సత్కరించారు....

మీడియా టుడే
మంగళవారం, జూలై 21, 2026

# బీజేవైఎం జిల్లా అధ్యక్షులుగా దయ్యాల కుమారస్వామి నియామకం

**శుభాకాంక్షలు తెలిపిన ఆత్మకూరు(ఎం)మండల బిజెపి నాయకులు**



**మీడియా టుడే, జూలై20/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా యువమోర్చా అధ్యక్షులుగా నియమితులైన ఆత్మకూరు(ఎం)మండలం పారుపల్లి గ్రామానికి చెందిన దయ్యాల కుమారస్వామికి ఆత్మకూరు(ఎం)మండల బిజెపి నాయకులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు .కుమారస్వామి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## చెస్‌తో ఏకాగ్రత జ్ఞాపకశక్తి పెరుగుతాయి




**రాయికల్-మీడియా టుడే-జూలై 20:**
చెస్ ఆటతో ఏకాగ్రత జ్ఞాపకశక్తి పెరుగుతాయని లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ అన్నారు. రాయికల్ పట్టణంలోని ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ చెస్ దినోత్సవం సందర్భంగా సోమవారం విద్యార్థులకు చెస్ బోర్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెస్ ఆట విద్యార్థుల్లో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, విశ్లేషణాత్మక ఆలోచన, నిర్ణయ సామర్థ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్, కోశాధికారి సుధవేణి మురళి, సభ్యులు మ్యాకల రమేష్, మచ్చ శేఖర్, ప్రధానోపాధ్యాయులు రమేష్ నర్సయ్య, పురె శ్రీనివాస్, రవీందర్, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ పుట్టినరోజు సందర్భంగా గానగపూర్ లో ప్రత్యేక పూజలు



**మీడియా టుడే, జూలై20/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద భిక్షమయ్య గౌడ్ పుట్టినరోజు సందర్భంగా గానగపూర్ లో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజాలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.

## మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ ప్రజావాణికి 14 ఫిర్యాదులు

**మిర్యాలగూడ, జులై 20 (మీడియా టుడే):**



మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో సోమవారం జరిగిన డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి 14 ఫిర్యాదులు వచ్చాయని డీఏవో శ్రీనివాస శర్మ తెలిపారు. మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయానికి 2 ఫిర్యాదులు, మిర్యాలగూడ ఎమ్మార్వో కార్యాలయానికి 7 ఫిర్యాదులు, మాడుగులపల్లి ఎమ్మార్వో కార్యాలయానికి 1 ఫిర్యాదు, త్రిపురారం ఎమ్మార్వో కార్యాలయానికి 1 ఫిర్యాదు, మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయానికి 2 ఫిర్యాదులు, డిస్టిక్ లెవెల్ పంచాయతీ ఆఫీసర్ మిర్యాలగూడ కు 1 ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందుబాటులో ఉన్న డివిజన్ స్థాయి ప్రజావాణిలో ప్రజలు తమ సమస్యల పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. ఫిర్యాదులను సంబంధిత అధికారులకు అందజేసి సత్వరం పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పి శ్రీనివాస్, ఎంపీడీవో శేషగిరి శర్మ, డివిజన్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ గ్రీవెన్స్ డేలో బాధితుల పిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పి నరసింహ ఐపీఎస్



**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: 20 జూలై.**
జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పి నరసింహ ఐపీఎస్ పిర్యాదుదారుల నుండి వినతులు స్వీకరించారు. జిల్లా పరిధిలోని వివిధ మండలాల నుంచి వచ్చిన బాధితులు వివిధ సమస్యలపై ఫిర్యాదులకు సంబంధించి బాధితులు ఎస్పి ప్రత్యక్షంగా కలిసి వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్పి ప్రతి ఒక్క బాధితుడి సమస్యను విని, వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకునేలా సంబంధిత పోలీస్ అధికారులుతో ఫోన్ ద్వారా మాట్లాడి అవసరమైన సూచనలు జారీ చేశారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా, వారి సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరిం చాలనే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఎస్పి తెలిపారు. చట్టబద్ధమైన విధానంలో ప్రతి ఫిర్యాదును పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## బిఎల్వోకు సన్మానము



**రాయికల్-మీడియా టుడే- జూలై 20:**
రాయికల్ మండలం ఇటిక్యాల 39వ పోలింగ్ స్టేషన్ బిఎల్వో సుజాత సర్ ప్రక్రియ వంద శాతం పూర్తి చేసినందుకు సోమవారం ఆర్ఐ పద్మయ్య, సర్పంచ్ నీరటి శ్రీనివాస్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ ఛైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి, గ్రామ సేవా సమితి అధ్యక్షులు అనుపురం చిన్న లింబాద్రిగౌడ్, కార్యదర్శి తోట రాజేష్, జిపిఓ శ్యామ్, నాయకులు నాయిని శ్రీనివాస్ గౌడ్, జోగినిపెల్లి నారాయణ, సురకంటి పెద్ద రాజారెడ్డి, బిఎల్ ఓలు రమ్య, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీక్ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి

**ఢిల్లీలో యువకులపై లాఠీచార్జి ఖండించండి - పి.వై.ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్**




**మీడియా టుడే, జూలై20/ఆలేరు ఆర్సీ:**
నీట్ పేపర్ లీక్ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, సోనమ్ వాంగ్‌చుక్ పిలుపులో భాగంగా చలో పార్లమెంట్ కి వెళ్తున్న యువకులపై లాఠీ చార్జి చేయడం సిగ్గుమాలిన చర్య అని ప్రగతిశీల యువజన సంఘం(పి.వై.ఎల్) రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ అన్నారు. ఆలేరు పట్టణంలోని న్యూ డెమోక్రసీ కార్యాలయంలో పి.వై.ఎల్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు మారుజొడు సిద్దేశ్వర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పివైయల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ పాల్గొని మాట్లాడుతూ నీట్ పేపర్ లీక్ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన 20 మంది విద్యార్థులకు న్యాయం చేయాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పేపర్ లీకేజ్ కి బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గత కొన్ని రోజులుగా అనేక రూపాల్లో ఆందోళన జరుగుతున్నప్పటికీని కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడం సరైంది కాదని, విద్యార్థుల పట్ల నిర్లక్ష్య వైఖరి వీడనాడి ధర్మేంద్ర ప్రధాన్ ను వెంటనే బర్త్ రఫ్ చేయాలని, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోనమ్ వాంగ్‌చుక్ ఆమరణ నిరాహార దీక్ష చేస్తుంటే తన డిమాండ్లపై కనీసం చర్చించకుండా బలవంతంగా పోలీసు బలగాలు వచ్చి దీక్షను విరమింప చేయడం దేనికి నిదర్శనం అని అన్నారు. సోమవారం రోజు సోనం వాంగ్ చుక్ పిలుపులో భాగంగా యువకులు పార్లమెంటు ముందు నిరసనకు బయలుదేరిన క్రమంలో యువకులపై పోలీసులు విచక్షణ రహితంగా లాఠీ చార్జి చేయడం సరైన కాదని, వారి న్యాయమైన డిమాండ్ కోసం ఆందోళన చేస్తుంటే ఇలాంటి ఆకృత్యాలకు పాల్పడటం సరైన కాదని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 90కి పైగా పేపర్ లీక్ ఘటనలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. విద్యా వ్యవస్థను కార్పొరేట్ శక్తులకు అప్పగించే కుట్ర జరుగుతోందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే వారిని దేశద్రోహులుగా ముద్ర వేస్తూ జైళ్లలో నిర్బంధిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీక్ కారణంగా నష్టపోయిన విద్యార్థులకు తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థి వ్యతిరేక విధానాల అవలంబిస్తూ విద్యార్థి జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్ర ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు న్యాయం చేయాలని, లేని పక్షంలో ప్రగతిశీల యువజన సంఘం (పివైయల్) ఆధ్వర్యంలో ప్రజాస్వామిక వాదులు, మేధావులు, విద్యార్థులు, యువకులుతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీకాంత్ ,జిల్లా ఉపాధ్యక్షులు వడ్లకొండ నాగరాజు, చికిలం వెంకటేష్, సహాయ కార్యదర్శి చిరబోయిన బాలకృష్ణ, జిల్లా నాయకులు ఎలగందుల సిద్దులు, దడిగే కృష్ణ, కుండే బీరయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యారంగాన్ని విస్మరిస్తున్న పాలకులు

**-విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి**

**- పైండ్ల శ్యామల, జార్జిరెడ్డి పిడిఎసు యు ఖమ్మం జిల్లా గర్ల్స్ కన్వీనర్**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :-**
జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని జార్జిరెడ్డి పిడిఎసు యు ఖమ్మం జిల్లా గర్ల్స్ కన్వీనర్ పైండ్ల శ్యామల డిమాండ్ చేశారు. స్థానిక జిల్లా కేంద్రంలోని మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన జార్జిరెడ్డి పిడిఎసు యు గర్ల్స్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో ఇప్పటికీ అనేక హాస్టళ్లు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని, దీంతో విద్యార్థులు సరైన వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అద్దె భవనాల్లో నడుస్తున్న హాస్టళ్లకు శాశ్వత సొంత భవనాలను నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే, విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా విద్యార్థుల చదువులు మధ్యలో ఆగిపోయే పరిస్థితి రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల అకౌంట్లలో రీయింబర్స్‌మెంట్ జమ చేయడం వల్ల భవిష్యత్తులో పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం దూరమయ్యే ప్రమాదం ఉందని పేర్కొంటూ, రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని నేరుగా కళాశాలలకు అనుసంధానం చేసే విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజ్ వంటి ఘటనలపై ప్రభుత్వ వ్యవస్థను ప్రశ్నించడం దేశద్రోహం కాదని, విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే ఘటనలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశ విద్యా వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేలా సమగ్ర సంస్కరణలు చేపట్టి విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయాలని కోరారు. నీట్ పేపర్ లీకేజ్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు ఢిల్లీలో నిర్వహించిన "ఢిల్లీ చలో -- పార్లమెంట్ ముట్టడి" కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థి, యువజన సంఘాల నాయకులు, కార్యకర్తలపై పోలీసులు టియర్ గ్యాస్, బాష్పవాయు ప్రయోగించడం, లాఠీచార్జ్ చేయడం అత్యంత దుర్మార్గమైన, అప్రజాస్వామిక చర్య అని పైండ్ల శ్యామల తీవ్రంగా ఖండించారు. విద్యార్థులు తమ హక్కుల కోసం శాంతియుతంగా ఆందోళన చేపడితే వారిపై నిర్బంధ చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమేనని అన్నారు. విద్యార్థుల గొంతును అణిచివేయకుండా, వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా, తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడిన తరువాత కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు నీటి మీద రాతల్లా కాకుండా వెంటనే అమలు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే, జార్జిరెడ్డి పిడిఎసు యు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను చేపడతామని ఆమె హెచ్చరించారు. ఈ సమావేశంలో జార్జిరెడ్డి పిడిఎసు యు గర్ల్స్ నాయకులు ప్రవళిక, పూజిత, కళ్యాణి, రాణి, కృష్ణవేణి, వెన్నెల, స్వాతి, పవిత్ర నర్మదా తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేటలో 108 అంబులెన్స్ సేవలపై ప్రచురిత కథనానికి జీవీకే ఈ ఎంఆర్ ఐ వివరణ

**నిరాధార కథనంపై స్పందించిన 108 ప్రోగ్రాం మేనేజర్ పాటి శివ కుమార్**

**ప్రజలకు అత్యవసర సేవలందిస్తున్న 108పై నిరాధార ప్రచారం సరికాదు జిల్లా మేనేజర్ భరత్ కుమార్**



**నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జులై 20 (మీడియా టుడే న్యూస్ )**
ఇటీవల స్థానిక జనం స్ఫూర్తి పత్రికలో నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాల్లో జీవీకే ఈ ఎం ఆర్ ఐ 108 అత్యవసర అంబులెన్స్ సేవలపై ప్రచురితమైన కథనం వివాదాస్పదంగా మారింది. ఆ కథనంలో సంస్థ మరియు సిబ్బందిపై చేసిన ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని +ఎఖ జువీ=× 108 సర్వీసెస్ యాజమాన్యం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా 108/102 సర్వీసెస్ ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్ సంబంధిత కథనంపై స్పందించి, జనం స్ఫూర్తి పత్రిక ప్రతినిధి మరియు యాజమాన్యాన్ని వివరణ కోరినట్లు తెలిసింది. అనంతరం జరిగిన పరిశీలనలో, కథనంలో పేర్కొన్న ఆరోపణలకు తగిన ఆధారాలు సమర్పించబడలేదని, నర్సంపేటలో జీూ ప్రైవేట్ అంబులెన్స్ సర్వీస్ నిర్వహిస్తున్న వ్యక్తి ఉద్దేశపూర్వకంగా GVK EMRI 108 సంస్థ మరియు సిబ్బందిపై తప్పుడు ప్రచారం చేసినట్లు తమకు సమాచారం అందిందని పత్రిక యాజమాన్యం వివరణ ఇచ్చినట్లు వెల్లడైంది. ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందిస్తున్న GVK EMRI 108 సర్వీసెస్ సంస్థ ప్రతిష్ఠకు, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది గౌరవానికి భంగం కలిగించేలా ధృవీకరణ లేని సమాచారాన్ని ప్రచురించడం సమంజసం కాదని అధికారులు పేర్కొన్నారు. అదేవిధంగా, సేవలకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు లేదా అభ్యంతరాలు ఉంటే వాటిని సంబంధిత అధికారులకు సరైన ఆధారాలతో తెలియజేయాలని, వాస్తవాలను నిర్ధారించిన తరువాతే వార్తలను ప్రచురించడం మీడియా బాధ్యత అని వారు సూచించారు.

# సిరిపురం, తుమ్మలగూడెం గ్రామాలలో ప్రత్యేక అవగాహన సదస్సు

**నిర్వహించిన రామన్నపేట మండల న్యాయ సేవ అధికార సంస్థ - హాజరైన లీగల్ సర్వీసెస్ టీమ్**




**మీడియా టుడే, జూలై20/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలోని తుమ్మలగూడెం, సిరిపురం గ్రామాలలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్యానల్ అడ్వకెట్లు కునూరు శ్రీనివాస్, యాదాసు యాదయ్య లు హాజరయ్యారు. తుమ్మల గూడెం గ్రామంలో సర్పంచ్ గర్దాసు విక్రమ్, సిరిపురం గ్రామ సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డిల అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ముఖ్యంగా అన్ని రంగాలలో ముందు ఉండాలంటే తల్లిదండ్రుల ప్రోత్సాహం తప్పని సరిగా ఉండాలని అన్నారు. విద్యా వ్యవస్థ వల్లనే ప్రపంచాన్ని మార్చే అవకాశం ఉంటదనీ, ఎలాంటి సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కారం దిశగా అడుగులు వేయాలని సూచించారు. అందరికీ పలు రకాల చట్టాలపై అవగాహన పొందాలని, విద్యా హక్కు చట్టం, బాలకార్మిక నిరోధక చట్టం, బాల్యవివాహాలు, ఫోక్సో చట్టం, లేబర్ చట్టాలు, మాదక ద్రవ్యాలు, అన్ని రకాలుగా ఎలాంటి సమస్య వచ్చిన చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. పిల్లకి గాని, పెద్దలకి గాని, వృద్ధులకు గాని ఏ సమస్య ఎదురైన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లలో గానీ, మండల స్థాయిలో ఉన్న న్యాయ సేవ అధికార సంస్థ దృష్టికి గాని తీసుకురావాలని, ఎవరు కూడా అధైర్య పడవద్దని సూచించారు. చెడు దారి పట్టించే ఆలోచనలు పక్కకి నెట్టేసి, ఏమి ఆలోచనలు చేసిన మంచి నిర్ణయాలు తీసుకునే విధంగా ఉండాలని అన్నారు. సమాజం పట్ల మంచి అవగాహనతో ఉండాలన్నారు. సమాజంలో మన హక్కులు, బాధ్యతలు నిర్వహణలో భాగస్వామ్యులు కావాలన్నారు. సిరిపురం ఉప సర్పంచ్ అనూష రమేశ్, ఇరు గ్రామాల పంచాయతీ కార్యదర్శి లు వి. నరేందర్, జ్యోతి, జిపిఓ శ్రీనివాస్, లీగల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, గ్రామాల ప్రజలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం 3 టౌన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
స్థానిక గ్రైన్ మార్కెట్ ప్రజాసంఘాల భవనం నుండి ఉదయం 11 గంటలకు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . కేంద్రంలో 2014 సంవత్సరం అధికారాలకు వచ్చిన బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్ఈటి జేఈఈ ప్రశ్నాపత్రాల 12సార్లు లీకేజీ అయింది దేశ యువత భవిష్యత్తు ప్రశ్నార్థ రకంగా మారింది 25 లక్షల మంది ఈ పబ్లిక్ పరీక్షల్లో పాల్గొన్నారు ఈ ప్రశ్న పత్రాల లీకేజీ బాధ్యులను విచారణ చేయకుండా వారితో కుమ్మక్కై జాప్యం చేస్తున్నారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ బాధ్యులు వహిస్తూ రాజీనామా చేయాలని పౌర హక్కుల నేత వాంగు చెంగు అమర నిరాహార దీక్ష 20 రోజులుగా చేస్తున్న అక్రమ అరెస్టు చేసినందుకు ఖండిస్తూ రాజీనామా చేయాలని నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి సి.పి.ఎం ఖమ్మం జిల్లా




కార్యదర్శి నున్న నాగేశ్వరరావు జిల్లా కార్యవర్గ సభ్యులు, వై విక్రమ్ ఎర్ర శ్రీనివాసరావు త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు మాజీ కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు బందారు వీరబాబు ఎస్కే సైదులు ఎస్కే ఇమామ్ పి జార్జి ఎస్.కె మస్తాన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భువనగిరి ప్రభుత్వ పాఠశాలల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**-సీపీఎం భువనగిరి పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ**



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూలై 20**

భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సీపీఎం నాయకులు మాయ కృష్ణ ఆధ్వర్యంలో సోమవారం మండల విద్యాశాఖ అధికారి ఎం ఈ ఓ కి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మాయ కృష్ణ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.తాగునీరు, మరుగుదొడ్లు, తరగతి గదుల మరమ్మతులు, విద్యుత్,ఫ్యాన్లు, బెంచీలు,పరిశుభ్రత వంటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలు తదితర సౌకర్యాలను ప్రభుత్వం వెంటనే అందించాలని కోరారు.ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.వినతిపత్రాన్ని స్వీకరించిన మండల విద్యాశాఖ అధికారి సమస్యలను పరిశీలించి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ సెక్రటేరియట్ సభ్యులు గంధమల్ల మాతయ్య,సిపిఎం పట్టణనాయకులు బర్ల వెంకటేష్ ఈర్ల రాహుల్,మన్నె రాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మైనారిటీగురుకుల పాఠశాలలో న్యాయ అవగాహన సదస్సు




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

జిల్లా న్యాయ సేవా సంస్థ (డి ఎల్ ఎస్ ఏ ) కార్యదర్శి పి. దేవి మానస తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థినులకు న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా న్యాయ సేవా సంస్థల చట్టం, సైబర్ నేరాలకు సంబంధించిన చట్టాలు, పిల్లల హక్కులు మరియు బాలల రక్షణకు సంబంధించిన చట్టాలపైఅవగాహన కల్పించారు. అలాగే ఆర్ట్స్ విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించి, చరిత్ర, రాజకీయ శాస్త్రం, ఆర్థిక శాస్త్రం వంటి అంశాలు పరిపాలన, న్యాయశాఖ, సివిల్ సర్వీసులు, బోధన, జర్నలిజం తదితర రంగాల్లో ఉన్నత అవకాశాలకు పునాది అని తెలిపారు.విద్యార్థినులతో ప్రత్యక్షంగా ముచ్చటించి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదివి భవిష్యత్తులో దేశానికి ఉపయోగపడే అధికారులు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు, ప్రజా సేవకులుగా ఎదగాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# గిన్నిస్ విజేతలకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఘన సన్మానం

**- ప్రపంచ స్థాయిలో రాణిస్తున్న యువతకు ప్రభుత్వ ప్రోత్సాహం అవసరం**

**- నాచారం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిభ చాటిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెడల్స్ ప్రదానం**



**ఉప్పల్, జూలై 20(మీడియా టుడే ప్రతినిధి**

ప్రపంచ వేదికపై తెలంగాణ ప్రతిష్ఠను చాటుతున్న గిన్నిస్ వరల్డ్ రికార్డ్ విజేతలను ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించి ప్రోత్సహించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కార్యక్రమంలో విజయం సాధించిన విద్యార్థులకు ఆయన సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ ఏడాది ఏప్రిల్ 26న గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన ప్రపంచంలోనే అతిపెద్ద కరాటే ప్రదర్శన గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కార్యక్రమంలో నాచారం టీం మాస్టర్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బి. మోహన్ కుమారుడు బి. రాము, బి. గట్టు, బి. భరత్, బి. చెన్నమ్మ, జే. కృత్విక్, బి. యక్షిత్ వర్ధన్, శివచరణ్, శివకుమార్, మాణితేజ తదితరులు పాల్గొని విజయాన్ని నమోదు చేశారు. కార్యక్రమం అనంతరం 45 రోజుల తర్వాత వారికి గిన్నిస్ రికార్డు సర్టిఫికెట్లు, మెడల్స్ అందాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా విజేతలకు సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేసి అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రానికి గుర్తింపు తీసుకొస్తున్న యువతకు ప్రభుత్వం నగదు ప్రోత్సాహకాలు, అవార్డులు, ఉన్నత శిక్షణ అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రపంచ స్థాయిలో విజయాలు సాధిస్తున్న యువ ప్రతిభను ప్రోత్సహించడం ద్వారా మరింత మంది విద్యార్థులకు స్ఫూర్తి కలుగుతుందని, తెలంగాణ నుంచి మరెంతో మంది అంతర్జాతీయ విజేతలు వెలుగులోకి వస్తారని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రమాదంగా మారిన విద్యుత్ వైర్లు

**నడిగూడెం, జూలై 20(మీడియా టుడే)–:**



ఆదమరిస్తే అంతే సంగతులు !! నడిగూడెం, ఆంధ్రప్రభ). సూర్యాపేట జిల్లా, నడిగూడెం మండలం రామాపురం–చాకిరాల బ్రిడ్జి వద్ద రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డును మేరక పోసినందున బ్రిడ్జివద్ద ఉన్న ఏజీయల్ ట్రాన్స్ఫారం ఎల్ టి వైర్లు ప్రమాదకరంగా మారాయి. ఐదు అడుగుల ఎత్తులో ఉన్నాయని ఇప్పటికైనా సంబంధిత అధికారులు యుద్ధ ప్రాతిపదికన ప్రత్యేక స్తంభం వేయాలని రైతు మార్శెట్టి నరసింహారావు కోరారు. ఏదైనా ప్రమాదం జరగకముందు విద్యుత్ అధికారులు గానీ, రోడ్డు విస్తరణ అధికారులు ప్రత్యేక స్తంభం ఏర్పాటు చేసి ప్రమాదశీ జరగకుండా నివారించాలని కోరారు.

# వివరాలు నమోదు చేయించుకోవాలి

**నడిగూడెం, జూలై20(మీడియా టుడే):–**



మండలం లో ఓటర్ల సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ ఇప్పటివరకు 88% పూర్తయినట్లు తహసిల్దార్ ఎల్. మంగ తెలిపారు. ఇంకా 12 శాతం మంది ఓటర్లు తమ వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. మండలంలో 29 పోలింగ్ బూత్ లు ఉన్నాయని ప్రతి బూత్ పరిధిలో బి ఎల్ వో లు అందుబాటులో ఉన్నందున వారి వద్దకు వెళ్లి ఫారాలను అందజేసి వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. ఓటర్లకు సమాచారం ఇస్తున్నప్పటికీ స్పందించడం లేదని లేని పక్షంలో ఓట్లు కోల్పోతారని అన్నారు. ఓటర్లు స్పందించి వెంటనే బిఎల్ఓ లను సంప్రదించి వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు.

# ఉద్యోగం చేస్తూనే పీహెచ్‌డీ సాధించిన పంచాయతీ కార్యదర్శి పవార్ విజయ్ కుమార్



**తానూర్ జూలై 20 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**

పట్టుదల, కృషి తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉంటే గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థులు కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని తానూర్ మండలం జవులా కే. గ్రామానికి చెందిన పవార్ విజయ్ కుమార్ నిరూపించారు. ఎన్నో ఆర్థిక, సామాజిక ఇబ్బందులు ఎదురైనా చదువును మధ్యలో ఆపకుండా నిరంతరం శ్రమించి హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి వృక్ష శాస్త్రం (బోటనీ) విభాగంలో డాక్టరేట్ పీహెచ్‌డీ పట్టా సాధించి గ్రామానికి, మండలానికి గర్వకారణంగా నిలిచారు.పవార్ విజయ్ కుమార్ తన ప్రాథమిక విద్యను జవులాకే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు అభ్యసించారు. అనంతరం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, ఎల్వి గ్రామంలో పదో తరగతి పూర్తి చేశారు. ఇంటర్మీడియట్ విద్యను ముధోల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్తిచేసి, అనంతరం ఉన్నత విద్య కోసం హైదరాబాద్‌కు వెళ్లారు. అక్కడ గ్రాడ్యుయేషన్, ఎంఎస్సీ పూర్తి చేసి, పరిశోధనలపై ఆసక్తితో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వృక్ష శాస్త్ర విభాగంలో పరిశోధనలు నిర్వహించి విజయవంతంగా పీహెచ్‌డీ పూర్తి చేశారు.ఈ సందర్భంగా పవార్ విజయ్ కుమార్ మాట్లాడుతూ, “జీవితంలో ఎన్నో కష్టాలు ఎదురైనా చదువును ఎప్పుడూ వదులుకోలేదు. నా తల్లిదండ్రులు ప్రతి దశలో నాకు అండగా నిలిచి ప్రోత్సహించారు. వారి సహకారం, గురువుల ఆశీస్సులు, నా కృషి వల్లే నేడు డాక్టరేట్ సాధించగలిగాను. గ్రామీణ ప్రాంత విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుంటే ఏదైనా సాధించగలరు” అని తెలిపారు.ప్రస్తుతం ఆయన నిర్మల్ జిల్లా భైంసా మండలం దేగాం గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ, ఉద్యోగ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూనే ఉన్నత విద్యను పూర్తి చేయడం విశేషం. ఉద్యోగం, కుటుంబ బాధ్యతలు, పరిశోధనలు అన్నింటినీ సమన్వయం చేసుకుంటూ పీహెచ్‌డీ పూర్తి చేయడం పలువురికి ఆదర్శంగా నిలుస్తోంది.పవార్ విజయ్ కుమార్ సాధించిన ఈ ఘనత పట్ల జవులాకే గ్రామ ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆయన ఆదర్శంగా నిలుస్తారని పేర్కొంటూ పలువురు అభినందనలు తెలిపారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# నర్సంపేట బీసీ బాలికల హాస్టళ్లలో సీట్లు పెంచాలని బీసీ సంక్షేమ సంఘం డిమాండ్

**బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆర్డీఓ కు వినతిపత్రం - వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**

**మీడియా టుడే నర్సంపేట జూలై 20**

వరంగల్ జిల్లా నర్సంపేటలో బీసీ బాలికల హాస్టళ్లలో సీట్లు పెంచాలని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నర్సంపేట రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో జరిగే ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీనివాస్ ముదిరాజ్ రెవెన్యూ డివిజన్ అధికారి(ఆర్డీఓ) ఉమారాణి కి బిసి సంఘం నాయకులతో పాటు బిసి విద్యార్థినులతో కలిసి వినతిపత్రం పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ గత విద్యా సంవత్సరం నుండి వివిధ కోర్సులు చదవడానికి పెద్ద మొత్తంలో విద్యార్థులు నర్సంపేట కళాశాలలో చదువుకోడానికి వస్తున్నారని అన్నారు. ఈ విద్యా సంవత్సరం కూడా నర్సంపేటలో విద్యార్థినిలు ఇంటర్, డిగ్రీ, పీజీ, బీటెక్, ఫార్మసీ కోర్సుల్లో చదువుకోడానికి రాష్ట్ర వ్యాప్తంగా సుదూర ప్రాంతాల నుండి విద్యార్థులు వస్తున్నారని దీనికి కారణం వరంగల్ హనుమకొండ తర్వాత నర్సంపేట విద్యా కేంద్రంగా విరాజిల్లుతుండడమే దీనికి నిదర్శనం అని అన్నారు. నర్సంపేట ప్రాంతంలో చదువుకునే పేద మధ్యతరగతి విద్యార్థులు ప్రభుత్వ హాస్టళ్లు ఉంటే తప్ప చదవలేని పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం అన్నారు. కేవలం ప్రభుత్వ హాస్టళ్ల మీదనే ఆధారపడి చదువు కొనసాగించే కుటుంబాలకు చెందిన వారే ఎక్కువ శాతం ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నర్సంపేటలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు చదువుకోడానికి హాస్టళ్లలో తగినన్ని సీట్లు వారికి ఉన్నాయని కానీ ఎక్కువ శాతం ఉన్న బీసీ విద్యార్థులకు అరకొర సీట్లు మాత్రమే ఉన్నాయని తెలిపారు. నర్సంపేటలో ఉన్న రెండు బీసీ బాలికల హాస్టళ్లలో బీసీ విద్యార్థినిలకు సీట్లు లేవని చెప్పి వెనక్కి పంపిస్తున్నారని చాలామంది విద్యార్థులు నర్సంపేట ఏరియా కళాశాలలో సీట్లు వచ్చి హాస్టల్స్ లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ బాలికల హాస్టళ్లలో సీట్లు లేకపోతే ఉన్నత చదువు చదువుకోవాలనే తపన ఉన్న విద్యార్థులు మధ్యలోనే చదువు ఆపేసే ప్రమాదం పొంచి ఉన్నదని ఇది విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. కాబట్టి బీసీ బాలికల హాస్టల్ లో సీట్ల సంఖ్యను పెంచాలని ప్రజావాణి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరుగుతుందని అవసరమైతే నర్సంపేటలో మరొక బీసీ హాస్టల్ ను మంజూరు చేసి పేద మధ్య తరగతి బీసీ విద్యార్థులకు న్యాయం చేయాలని



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రభుత్వం మరొక హాస్టల్ ఏర్పాటు చేసే వరకు బీసీ సంక్షేమ సంఘం సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపట్టడం జరుగుతుందని ప్రభుత్వాన్ని డ్యాగల శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి బోనగాని రవీందర్, నర్సంపేట పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, పట్టణ సహాయ కార్యదర్శి శీరంశెట్టి రాజేందర్ పెరక, బీసీ సంక్షేమ సంఘం నాయకులు కందికొండ సురేష్, బోళ్ల రవీందర్, గుంటుక రాజ్ కుమార్ విద్యార్థినులు బగాయుత్ సిరి, వేమునూరి సాయి సింధుజ, రమ్యశ్రీ, రజిని, ర శ్రీవల్లి, సుల్తానా బేగం తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక బోధనా పద్ధతులతో విద్యార్థుల అభ్యాస ఫలితాలు మెరుగుపరచాలి

**- బాసర ఎంఈఓ జి. మైసాజీ**



**బాసర జూలై 20 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**

:సమగ్ర శిక్ష తెలంగాణ ఆధ్వర్యంలో బాసర మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు మూడు రోజుల సమగ్ర శిక్షణా కార్యక్రమం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారి అభ్యాస సామర్థ్యాలను పెంపొందించడం, ఆధునిక బోధనా విధానాలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించడం ఈ శిక్షణా కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి (ఎంఈఓ) జి. మైసాజీ మాట్లాడుతూ, మారుతున్న విద్యా విధానాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు తమ బోధనా నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న ఆధునిక బోధనా పద్ధతులు, వినూత్న కార్యకలాపాలు, విద్యార్థి కేంద్రిత బోధనా విధానాలను తరగతి గదిలో సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా విద్యార్థుల అభ్యాస ఫలితాలను గణనీయంగా పెంచవచ్చని అన్నారు.ప్రతి విద్యార్థి అభ్యాస స్థాయిని గుర్తించి, వారి అవసరాలకు అనుగుణంగా బోధన చేపట్టాలని, చదవడం, రాయడం, గణిత నైపుణ్యాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించేలా తరగతి గది వాతావరణాన్ని తీర్చిదిద్దాలని ఆయన పేర్కొన్నారు.ఈ శిక్షణా కార్యక్రమంలో పాఠ్య ప్రణాళిక రూపకల్పన, కార్యాచరణ ఆధారిత బోధన, నిరంతర సమగ్ర మూల్యాంకనం, అభ్యాస లోపాల గుర్తింపు, విద్యార్థులకు వ్యక్తిగత సహాయ బోధన, డిజిటల్ విద్యా వనరుల వినియోగం వంటి అంశాలపై ఉపాధ్యాయులకు సమగ్ర అవగాహన కల్పించనున్నారు.ఈ కార్యక్రమానికి ఎం. నర్సారెడ్డి కోర్స్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తుండగా, వనరుల వ్యక్తులుగా ఎ. సుధాకర్, టి. గంగాదాస్, శ్రీధర్, వి. శంకర్‌లు వివిధ అంశాలపై శిక్షణ అందిస్తున్నారు. మూడు రోజుల పాటు కొనసాగే ఈ శిక్షణలో మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొం టున్నారు. ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యం మరింత మెరుగుపడి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా నాణ్యత పెరగడంతో పాటు విద్యార్థుల అభ్యాస ఫలితాల్లో గణనీయమైన మార్పు కనిపిస్తుందని విద్యాశాఖ అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రైవేట్ దవాఖానల్లో ఫీజుల నియంత్రణ చేపట్టాలి

**- అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన బత్తుల రంజిత్**

**నిర్మల్, జూలై 20 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**

నిర్మల్ జిల్లాలోని అన్ని ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లు, రక్త పరీక్షల ల్యాబ్‌లలో వసూలు చేస్తున్న ఫీజులను ప్రభుత్వం నియంత్రించాలని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బత్తుల రంజిత్ మాట్లాడుతూ, జిల్లాలోని అనేక ప్రైవేట్ ఆసుపత్రులు, ల్యాబ్‌లు ఒకే రకమైన వైద్య పరీక్షలకు ఒక్కో చోట ఒక్కో విధంగా అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. దీనివల్ల సామాన్య ప్రజలు, ముఖ్యంగా పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లు, ల్యాబ్‌లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, ప్రతి పరీక్ష, చికిత్సకు నిర్ణీత ధరలను ఖరారు చేసి వాటిని తప్పనిసరిగా ఆసుపత్రుల వద్ద ధరల పట్టిక (రేట్ చార్ట్) రూపంలో ప్రజలకు కనిపించేలా ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే నిర్ణయించిన ధరలకు మించి ఫీజులు వసూలు చేసే ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.వైద్యం ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన ప్రాథమిక సేవ అని, దానిని వ్యాపారంగా మార్చి అధిక ఫీజులు వసూలు చేయడం సమంజసం కాదని ఆయన అన్నారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రైవేట్ ఆసుపత్రుల ఫీజులను



నియంత్రించే చర్యలు చేపట్టాలని కోరారు.ఈ బీఎస్ఐ జిల్లా అధ్యక్షుడు మురళీధర్, మల్లేశ్వర్, సుధాకర్ తదితరులు పాల్గొని వినతిపత్రం సమర్పించారు.

# నకిలీ విత్తనాలు, నకిలీ డీఏపీ మరియు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి: కొండ హరీష్ గౌడ్



**సూర్యాపేట జిల్లా / హుజూర్ నగర్**
**మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: 20 జూలై.**

హుజూర్‌నగర్ పట్టణ బిజెపి అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ పట్టణంలో నకిలీ విత్తనాలు, నకిలీ డీఏపీ, నాణ్యత లేని ఎరువులు మరియు అధిక ధరల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల వ్యవసాయశాఖ అధికారి స్వర్ణ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు మట్లాడుతూ.. రైతులు ఎంతో నమ్మకంతో కొనుగోలు చేసే విత్తనాలు, ఎరువుల్లో కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారని, నకిలీ విత్తనాలు మరియు నకిలీ డీఏపీ పేరుతో రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. నాణ్యత లేని విత్తనాలు, ఎరువుల కారణంగా పంట దిగుబడులు తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. హుజూర్ నగర్ పట్టణం మరియు నియోజకవర్గ పరిసర ప్రాంతాల్లోని విత్తనాలు, ఎరువుల దుకాణాలను అధికారులు క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని, నకిలీ విత్తనాలు మరియు నకిలీ డీఏపీలను అధిక ధరలకు విక్రయిస్తున్న వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందేలా వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతులను మోసం చేసే వ్యాపారులపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోకపోతే, రైతుల పక్షాన బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ తో పాటు బిజెపి జిల్లా నాయకులు పిడమర్తి చంద్రయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శులు గుండా గోపి, రాళ్ల బండి రామారావు, చుక్క హరీష్ బలవంత్ సింగ్ మరియు రైతులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సమన్వయంతో పని చేయాలి

**-సమష్టిగా నిలబడదాం, రైతులు, ప్రజలను కాపాడుకుందాం- ఆరుతడి పంటల సాగుపై విస్తృత అవగాహన కల్పించాలి.**

**- రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించాలి - కంట్రోల్ రూమ్, టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలి.**

**-ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ.**

మహబూబ్‌నగర్. జూలై20(మీడియా టుడే ప్రతినిధి):- ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవడంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా తెలంగాణకు నాంది కావాలని, ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రభుత్వ యంత్రాంగం మిషన్ మోడ్‌లో పనిచేయాలని ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ అన్నారు. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షపాతం గణనీయంగా తగ్గే అవకాశాలు ఉన్న నేపథ్యంలో రైతులు, ప్రజల ప్రయోజనాల పరిరక్షణే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రకృతి విపత్తులను ముందుగానే అంచనా వేసి, వాటి ప్రభావాన్ని తగ్గించే దిశగా ప్రభుత్వం ఇప్పటికే సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసిందని తెలిపారు. ఉమ్మడి జిల్లాకు చెందిన అధికారులు సమష్టి బాధ్యతతో పనిచేసి తెలంగాణకు మార్గదర్శకంగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ యంత్రాంగం ఒకే లక్ష్యంతో పనిచేయాలని సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రి సూచించారు. ప్రజాప్రతినిధుల సూచనలను గౌరవిస్తూ, క్షేత్రస్థాయిలో రైతులకు ధైర్యం, భరోసా కల్పించే చర్యలు చేపట్టాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.సోమవారం మహబూబ్‌నగర్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రూపొందించిన ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై, ఇతర అభివృద్ధి కార్యకలాపాలపై ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయి సమీక్ష సమావేశం మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ...ఎల్‌నినో ప్రభావాన్ని ప్రజలపై పడనీయొద్దని, తాగునీరు, సాగునీరు, వ్యవసాయం, విద్యుత్, పశుసంవర్ధకం సహా అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలన్నారు.జూలై 31 నాటికి శాఖల వారీ కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అన్ని శాఖలు యుద్ధ యుద్ధప్రాతిపదికన పనులు చేయాలని ఆదేశించారు.ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు యుద్ధప్రాతిపదికన పనిచేయాలని స్పష్టం చేశారు.రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ కలెక్టరేటులోసోమవారం నిర్వహించిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎల్‌నినో కంటింజెన్సీ సమీక్ష సమావేశంలో మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల, నారాయణపేట జిల్లాల పరిస్థితులను శాఖల వారీగా మంత్రి సమీక్షించారు.సమావేశంలో ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్, ఎల్‌నినో ఎక్స్‌పర్ట్ కమిటీ చైర్మన్ జి. చిన్నారెడ్డి, స్పెషల్ ఆఫీసర్ షఫీ ఉల్లా,ఉమ్మడి జిల్లా శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి(మహబూబ్ నగర్),జి మధుసూధన్ రెడ్డి(దేవరకద్ర), జె అనిరుధ్ రెడ్డి(జడ్చర్ల),కూచుకుళ్ళ రాజేశ్ రెడ్డి(నాగర్ కర్నూల్), తూడి మేఘా రెడ్డి(వనపర్తి), బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి(గద్వాల), కసిరెడ్డి నారాయణ రెడ్డి(కల్వకుర్తి), డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ(అచ్చంపేట) వీర్లపల్లి శంకర్(షాద్ నగర్), విజయుడు(ఆలంపూర్) ఇతర ప్రజాప్రతినిధులు, ఐదు జిల్లాల కలెక్టర్లు ఖుష్బూ గుప్తా(మహబూబ్ నగర్), ఆదర్శ్ సురభి(వనపర్తి), సి హెచ్ ప్రియాంక(నారాయణ పేట), షేక్ రిజ్వాన్ భాషా(గద్వాల), హేమంత్ కేశవ్ పాటిల్(నాగర్ కర్నూల్),రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్, స్పోర్ట్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివ సేనా రెడ్డి,రాష్ట్ర గొర్రెలు,మేకల అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ సరిత,మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ మేయర్ జి.మమత,ఉమ్మడి జిల్లామున్సిపల్ చైర్మన్ అన్ని శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. శాఖల వారీగా పస్తుత పరిస్థితులను, భవిష్యత్ కార్యాచరణను అధికారులు మంత్రికి వివరించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సాధారణంగా ఈ సమయానికి నమోదు కావాల్సిన వర్షపాతంతో పోలిస్తే సుమారు 40 శాతం లోటు వర్షపాతం నమోదైందని తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రతి శాఖ ముందస్తు ప్రణాళికతో పనిచేస్తేనే ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థంగా తగ్గించగలమన్నారు.ఎల్‌నినో అంటే ఏమిటి, దాని ప్రభావం ప్రజల జీవితాలపై, వ్యవసాయంపై ఎలా ఉంటుందో గ్రామస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల్లో అనవసర ఆందోళన కలగకుండా శాస్త్రీయ సమాచారం అందించాలని సూచించారు.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టులు కృష్ణా నది జలాలపైనే ఆధారపడి ఉన్నాయని, కర్ణాటకలోని ఆల్మట్టి జలాశయం నిండిన తర్వాతే దిగువ ప్రాంతాలకు నీటి ప్రవాహం వచ్చే పరిస్థితి ఉంటుందని అధికారులు మంత్రికి వివరించారు. మంత్రి స్పందిస్తూ.... ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటి వనరులను అత్యంత సమర్థంగా వినియోగిస్తూ తాగునీటికి అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.ప్రజలకు ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో పనిచేయని హ్యాండ్‌పంపులు, బోర్లను వెంటనే మరమ్మతు చేయాలని, అవసరమైతే ప్రత్యామ్నాయ తాగునీటి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.భూగర్భ జలాల మట్టాలు తగ్గుతున్న నేపథ్యంలో వర్షపు నీటిని ఒడిసిపట్టే కార్యక్రమాలను వేగవంతం చేయాలని, బోర్‌వెల్ రీచార్జ్, ఇంకుడు గుంతలు, చెక్‌డ్యాంలు, పర్కొలేషన్ ట్యాంకులు, ఇతర నీటి సంరక్షణ పనులను విస్తృతంగా చేపట్టి భూగర్భ జలాల పెరుగుదలకు చర్యలు తీసుకోవాలని సూచించారు.వ్యవసాయ, ఉద్యానవన శాఖలు సమన్వయంతో పనిచేసి రైతులకు శాస్త్రీయ సూచనలు అందించాలని మంత్రి ఆదేశించారు. అధిక నీటి అవసరం ఉండే పంటలకు బదులుగా తక్కువ నీటితో, తక్కువ వ్యవధిలో పూర్తయ్యే పూలు, ఉద్యాన పంటలు, ఇతర ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని సూచించారు. రైతులకు విత్తనాలు, సాంకేతిక సలహాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గకుండా ఉపాధి హామీ పథకం కింద పెద్ద ఎత్తున పనులు చేపట్టాలని, అవసరమైతే సాధారణ పరిస్థితుల కంటే ఎక్కువ రోజులు ఉపాధి కల్పించేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా అన్ని ముందస్తు ఏర్పాట్లు చేయాలని, వ్యవసాయం, తాగునీటి అవసరాలకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజారోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. తాగునీటి కొరత కారణంగా నీటి ద్వారా వ్యాపించే వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్య శాఖ ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర వైద్య సామగ్రి అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. డెంగీ, మలేరియా, చికున్‌గున్యా, డయేరియా, గ్యాస్ట్రోఎంటరైటిస్ వంటి వ్యాధుల నివారణకు పారిశుద్ధ్య కార్యక్రమాలు, క్లోరినేషన్, ఫాగింగ్, యాంటీ లార్వా చర్యలను ముమ్మరం చేయాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఉమ్మడి జిల్లాకు ప్రత్యేక అధికారిని నియమించినట్లే, ప్రతి మండలానికి ప్రత్యేక అధికారిని నియమించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలో ఒక కంట్రోల్ రూమ్ ను, టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మండల స్థాయిలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు వెంటనే చేపట్టే విధంగా వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు.జూలై 31 నాటికి అన్ని శాఖలు తమ కార్యాచరణ ప్రణాళికలు, అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించాలని మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వాటి అమలుకు అవసరమైన అదనపు బడ్జెట్ కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.ఎల్‌నినో కారణంగా ఒక్కోసారి కుంభవృష్టి వర్షాలు పడి వరదలు వచ్చే ప్రమాదం కూడా ఉంటుందని వాతావరణ శాఖ నిపుణులు హెచ్చరిస్తున్న నేపథ్యంలో.. ఇందుకు కూడా అధికారులు సిద్ధంగా ఉండాలని మంత్రి సూచించారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ఆకస్మిక వరదల వల్ల ఎక్కువ నష్టం వాటిల్లే ప్రమాదం ఉంటుందని మంత్రి హెచ్చరించారు. పంచాయతీరాజ్, మునిసిపల్ డిపార్ట్‌మెంట్, నీటి పారుదలశాఖ అధికారులు ఈ అంశంపై కూడా శ్రద్ధ పెట్టాలని మంత్రి సూచించారు.ప్రజలు, రైతులు ప్రస్తుత పరిస్థితిని అర్థం చేసుకుని ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఇది మనుషులు సృష్టించిన సంక్షోభం కాదు... ప్రకృతి తెచ్చిన సవాల్. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలు ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నాయని మంత్రి పేర్కొన్నారు. ప్రజలపై ఎల్‌నినో ప్రభావం తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, రైతులకు అన్ని విధాలా అండగా ఉంటుందని, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమష్టిగా పనిచేస్తే ఈ పరిస్థితిని విజయవంతంగా ఎదుర్కోగలమని మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు.

**ఈ నెల 24 న సమీక్ష సమావేశం.**

**ఉమ్మడి జిల్లాలోని 5 జిల్లాలకు సంబంధించి ఈ నెల 24 న** శుక్రవారం ఉదయం 10 గంటలకు నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లో నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల అధికారులతో సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు మహబూబ్ నగర్ కలెక్టరేట్ లో మహబూబ్‌నగర్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల అధికారులతో మరో సమీక్ష నిర్వహించి జిల్లాల వారీగా కార్యాచరణను ఖరారు చేయనున్నట్లు వెల్లడించారు.ముఖ్యంగా ఆర్ డబ్లు,ఎస్, మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్య శాఖ ల అధికారులు సమగ్ర వివరాలతో సమావేశానికి హాజరు కావాలని మంత్రి ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కోవడం ఒక్క ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, అధికారులు, ప్రజాప్రతినిధులు, శాస్త్రవేత్తలు, రైతులు, ప్రజలు అందరూ సమష్టిగా కృషి చేస్తేనే నష్టాలను తగ్గించగలమని మంత్రి తెలిపారు. ముందస్తు ప్రణాళిక, సమన్వయం, ప్రజల్లో అవగాహన, నీటి సంరక్షణ, ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహం ద్వారా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా తెలంగాణ రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని మంత్రి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

**వర్షా భావ పరిస్థితులు, వాతావరణ మార్పులకు**

**అనుగుణంగా పంటలు సాగు చేయాలి.**

తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మాట్లాడుతూ..., ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు సుమారు 50 శాతం మేర మాత్రమే సాగు విస్తీర్ణంలో పంటల విత్తనాలు పూర్తయ్యాయని, మిగిలిన 50 శాతం విస్తీర్ణంలో ఇంకా సాగు ప్రారంభం కాలేదని తెలిపారు. వర్షాభావ పరిస్థితులు, వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల ఎంపికలో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఇప్పటికే సాగు చేసిన పంటలను శాస్త్రీయ పద్ధతుల్లో సంరక్షిస్తూ, తేమను నిల్వ చేసుకునే విధానాలు, పంటల రక్షణ చర్యలను పాటించాలని రైతులకు సూచించారు.మిగిలిన సాగు విస్తీర్ణంలో రైతులు తక్కువ కాలంలో దిగుబడి ఇచ్చే, తక్కువ పెట్టుబడితో సాగు చేయగల కూరగాయల పంటలు, పప్పుధాన్యాలు, నూనెగింజల పంటలు, ఉద్యాన పంటల సాగుపై దృష్టి పెట్టేలా వ్యవసాయ అధికారులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని అన్నారు. రైతులకు పంటల ఎంపిక, విత్తనాల లభ్యత, సాగు పద్ధతులు, మార్కెటింగ్ అవకాశాలపై సమగ్ర అవగాహన కల్పించడం ద్వారా నష్టాలను తగ్గించి ఆదాయాన్ని పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా నాగర్‌కర్నూలు జిల్లాలో వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలైన ఆయిల్ పామ్‌తో పాటు ఇతర వాణిజ్య, ఉద్యాన పంటల సాగుపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. నీటి లభ్యత, నేల స్వభావం, వాతావరణ పరిస్థితులను బట్టి ఏ పంటలు అనుకూలమవుతాయో రైతులకు క్షేత్రస్థాయిలో వివరించడం వల్ల మంచి ఫలితాలు కనిపిస్తున్నాయని చెప్పారు. ఈ విధానాన్ని రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కూడా అమలు చేసి, రైతులు పరిస్థితులకు అనుగుణంగా పంటల మార్పిడి చేపట్టేలా ప్రోత్సహించాలని అధికారులను కోరారుప్రత్యామ్నాయ పంటల సాగు ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు సాగు ఖర్చును కూడా నియంత్రించవచ్చని చిన్నారెడ్డి తెలిపారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలను ప్రోత్సహించడం ద్వారా రైతులకు మెరుగైన ఆదాయం లభిస్తుందని, వ్యవసాయాన్ని లాభసాటి వృత్తిగా మార్చేందుకు ప్రభుత్వం, వ్యవసాయ శాఖ, శాస్త్రవేత్తలు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.గ్రామ స్థాయిలో రైతు సమావేశాలు, అవగాహన సదస్సులు, క్షేత్ర ప్రదర్శనలు నిర్వహిస్తూ శాస్త్రీయ సాగు పద్ధతులను రైతులకు చేరవేయాలని, ప్రతి రైతు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సరైన నిర్ణయాలు తీసుకునేలా వ్యవసాయ విస్తరణ అధికారులు నిరంతరం అందుబాటులో ఉండాలని చిన్నారెడ్డి సూచించారు. రైతుల ఆదాయాన్ని కాపాడటం, సాగును స్థిరంగా కొనసాగించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.రైతులకు అవగాహన కల్పించేలా రాష్ట్రం నుంచి జిల్లాలకు ఎలా అయితే ప్రత్యేక అధికారి నిర్మించారో, అదేవిధంగా అన్ని జిల్లాల్లో మండలాలకు ప్రత్యేక అధికారుల నిర్మించి రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపట్టాలన్నారు. రానున్న 15 రోజుల్లో ప్రణాళికలను పూర్తి చేసి రాష్ట్రస్థాయి పంపించాలా అధికారం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ప్రస్తుత వర్షాభావ ప్రభావంతో గ్రామాల్లో రైతులు, ప్రజలకు పనులు కల్పించేలా జిరాంజి ఉపాధి పథకం ద్వారా ప్రతిరోజు గ్రామాల్లో ప్రజలకు తప్పనిసరిగా పనులు కల్పించి వారి జీవనోపాధికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా మెరుగైన వసతులతో పాటు, త్రాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చిన్నారెడ్డి సూచించారు. సమావేశంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ...నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలు చెంచు గిరిజనులు అధికంగా నివసించే ప్రాంతాలని, ఈ ప్రాంత ప్రజల జీవనాధారం ప్రధానంగా పోడు వ్యవసాయంపైనే ఆధారపడి ఉందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు. సుమారు 7 వేల ఎకరాల పోడు భూముల్లో చెంచు రైతులు సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నారని,మాచారం గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఇందిరా సౌరగిరి జల వికాసం కార్యక్రమం ద్వారా మధ్యంతర పంటల సాగును ప్రారంభించడం గిరిజన రైతులకు ఎంతో ఉపయోగకరంగా మారిందని ఆయన అన్నారు. అయితే ప్రస్తుతం వర్షాల అనిశ్చిత పరిస్థితుల కారణంగా చెంచు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి ప్రభుత్వం ప్రత్యేక సహాయ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని కోరారు.అచ్చంపేట నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో కోతుల బెడద తీవ్రంగా ఉండటంతో రైతులు సాగు చేస్తున్న పంటలు భారీగా దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించే విధంగా కార్యాచరణ రూపొందించాలని అధికారులను కోరారు.ముఖ్యంగా ఆయిల్ పామ్ సాగు, డెయిరీ డెవలప్‌మెంట్ వంటి ఆదాయాన్ని పెంచే వ్యవసాయ, అనుబంధ రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. రైతులకు అవసరమైన మొక్కలు, సాంకేతిక శిక్షణ, రుణ సదుపాయాలు, మార్కెటింగ్, పశుసంవర్ధక సేవలు, మౌలిక వసతులు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.చెంచు గిరిజన రైతుల జీవనోపాధి స్థిరపడేలా, వారి ఆదాయం పెరిగేలా వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రత్యేక అభివృద్ధి కార్యాచరణను అమలు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అధికారులకు సూచించారు.ఉద్యాన పంటలు ప్రోత్సహించాలంటే ప్రతి జిల్లా కేంద్రంలో విధిగా కోల్డ్ స్టోరేజీలు నిర్మించాలని, ప్రభుత్వం ఆ విధమైన చర్యలు తీసుకుంటే ప్రజలు రైతులకు ఉద్యాన పంటలపై నమ్మకం కలుగుతుందని ఆయన తెలిపారు.నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ.గ్రామస్థాయిలో రైతులకు అవగాహన కల్పించే, అధిక అన్నిటితో సాగు చేసే పంటలను సాగు చేయకుండా ముందస్తుగానే రైతులకు అవగాహన కల్పించాలని , ప్రతి అధికారి విధిగా గ్రామస్థాయిలో రైతాంగానికి స్పష్టంగా తెలియపరచాలని సూచించారు.కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ..కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని కల్వకుర్తి నియోజకవర్గం లో దాదాపు 60 కిలోమీటర్లు నీటి ప్రవాహం ద్వారా ప్రజలకు చేరాలని, ఆశించిన స్థాయిలో కాలువల నిర్వహణ సరిగ్గా లేకపోవడంతో రైతుల పొలాల్లోకి నీటి ప్రవాహం ద్వారా రైతాంగం నష్టం పోతున్నారని, ప్రస్తుత వర్షాభావ ప్రభావ నేపథ్యంలో క్రాఫ్ట్ హాలిడే నిర్వహించి, సాగునీటి ప్రాజెక్టుల కాలువల పెండింగ్ పనులు పూర్తిచేసి రైతాంగానికి మేలు చేయాలని ఆయన సూచించారు.దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ...ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులకు అవగాహన కల్పించడం అత్యంత కీలకమని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు.దక్షిణ తెలంగాణలో సాధారణం కంటే వర్షపాతం గణనీయంగా తగ్గిందని, ఈ పరిస్థితుల్లో రైతులు ఇప్పటికీ సాధారణ వర్షాలు వస్తాయని ఆశిస్తూ సంప్రదాయ పంటల సాగుకు సిద్ధమవుతున్నారని పేర్కొన్నారు. అలాంటి పరిస్థితుల్లో శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, ఉద్యానవన శాఖ అధికారులు రైతు వేదికలు, గ్రామస్థాయి సమావేశాల ద్వారా ఎల్‌నినో ప్రభావం, వర్షపాతం పరిస్థితులు, ప్రభుత్వం చేపడుతున్న ప్రత్యామ్నాయ చర్యలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.వర్షాధార పంటలకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను రైతులు ఎంచుకునేలా అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే అన్నారు. బూత్పూర్ మండలంలోని షేరుపల్లి గ్రామంలో విజయవంతంగా సాగు చేస్తున్న కూరగాయల వంటి ప్రత్యామ్నాయ పంటల నమూనాలను ఇతర రైతులకు చూపించి ప్రోత్సహించాలని సూచించారు. పెట్టుబడి పెట్టి నష్టపోయే పరిస్థితి రాకుండా ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులను ప్రోత్సహించడం అవసరమన్నారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖలు చేపడుతున్న చర్యలను గ్రామస్థాయి వరకు రైతులకు చేరవేయాలని, ఇందుకోసం విస్తృత ప్రచార కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు, సైన్‌బోర్డులు, ప్రకటనల ద్వారా అవగాహన కల్పించాలని కోరారు. ఎల్‌నినో పరిస్థితులపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజలకు స్పష్టంగా వివరించడం ద్వారా అపోహలను తొలగించాలన్నారు.భూగర్భ జలాల సంరక్షణపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే సూచించారు. వర్షపు నీరు భూగర్భంలోకి ఇంకేలా గ్రౌండ్ వాటర్ శాఖ ఇతర శాఖలతో సమన్వయం చేసుకొని చర్యలు చేపట్టాలని అన్నారు. భూగర్భ జలాల పరిస్థితిపై అధికారులు రూపొందిస్తున్న నివేదికలను ప్రజలకు తెలియజేస్తూ అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాలు, మండలాల వారీగా భూగర్భ జలాల లభ్యతపై ప్రజలకు సమాచారం అందించకపోతే, నీరు లేని ప్రాంతాల్లో బోర్లు వేసి రైతులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. అందువల్ల గ్రౌండ్ వాటర్ నివేదికలను గ్రామస్థాయి అవగాహన కార్యక్రమాల్లో తప్పనిసరిగా వివరించాలని అధికారులను ఆదేశించారు.జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ.జడ్చర్ల మున్సిపల్ పరిధిలో మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేస్తున్న తాగునీటి పంపిణీలో గత రెండేళ్లుగా తీవ్ర సమస్యలు కొనసాగుతున్నాయని మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టికి తీసుకువచ్చారు. తాగునీటి సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ప్రత్యేకించి వేసవి కాలంతో పాటు ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తాగునీటి సమస్య మరింత తీవ్రరూపం దాల్చే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ అధికారులు సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, అవసరమైతే అదనపు నీటి వనరులను సమకూర్చి నిరంతరాయంగా తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.జడ్చర్ల పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని, సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహకు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో అధిక నీటి అవసరం ఉన్న వరి, పత్తి పంటలకు ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో సాగు చేయగల పొద్దుతిరుగుడు (సన్‌ఫ్లవర్) పంటను ప్రోత్సహించాలని సూచించారు. రైతులు ఈ పంట సాగు చేయడానికి ముందుకు వచ్చేలా అవసరమైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలని అధికారులను కోరారు. అలాగే, వరి సాగు చేయాల్సిన పరిస్థితుల్లో సంప్రదాయ నీటి ఆధారిత సాగుకు బదులుగా డ్రై ప్యాడీ పద్ధతులను అనుసరించేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.ఉద్యానవన శాఖ ద్వారా పాలీహౌస్‌లు, గ్రీన్‌హౌస్‌ల ఏర్పాటు కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించడంతో పాటు, ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను ప్రోత్సహించి ఉద్యాన పంటల సాగును విస్తరించే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా గద్వాల జిల్లాలో వైద్య సేవలపై ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రితో పాటు పది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో తగిన సంఖ్యలో వైద్యులు, వైద్య సిబ్బంది లేకపోవడంతో ఎక్కువ మంది రోగులను కర్నూలు జిల్లాకు రిఫర్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు. ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరించి, అవసరమైన వైద్యులు, సిబ్బందిని నియమించి జిల్లాలో మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి దామోదర రాజనర్సింహ ను కోరారు.







## ఎస్ ఐ ఆర్ ఇంటింటికి కొనసాగుతున్న సర్వే పక్రియలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మూకిరాల

భూపాలపల్లి/గణపురం మీడియం టుడే జూలై 20



గణపురం మండల కేంద్రంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కటుకూరి రాధిక శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మూకిరాల మధువంశీకృష్ణ గ్రామంలోని పలు బూతులను సందర్శించి ఇన్చార్జిల పనితీరు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బి ఎల్ వోలు ఇంటింటికి నిర్వహిస్తున్న సర్వే పారాల సేకరణ ప్రజలకు అందిస్తున్న అవగాహన కార్యక్రమాలను పరిశీలించారు. బూత్ ఇన్చార్జిలతో మాట్లాడి ఎదురవుతున్న సమస్యలను తెలుసుకొని ప్రక్రియను మరింత వేగంగా పూర్తి చేయాలని బి ఎల్ ఓ లకు సూచించారు. ప్రతి బూత్ ఇన్చార్జి అంకితభావంతో బాధ్యతలు నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. 142వ బూత్ బి ఎల్ ఓ గా గణపురం జిపిఓ సమ్మయ్య, 141 వ బూత్ బి ఎల్ ఓ ఆలూరి కోమల, ఇంటింటి సర్వేలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ సర్వే నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇన్చార్జులు పసునూటి శంకర్, శనిగరపు రాజేందర్ పాల్గొన్నారు.

## తాతకాలిక ఇన్స్ట్రక్టర్స్ ఉపాధ్యాయులకు అవగాహన కల్పిస్తున్న ఎంఈవో ఎన్ శివకుమారి

చిలుకూరు :-జూలై 20(మీడియా టుడే )



ఇంగ్లీష్ భాషా నైపుణ్యాల కోసం ఉపాధ్యాయులు స్పెల్ (స్పెల్ ) పై అవగాహన పెంచుకోవాలని ఎంఈవో ఎన్. శివకుమారి సూచించారు. చిలుకూరు జెడ్పీహెచ్ఎస్లో ఈనెల 20 నుంచి 25 వరకు జరిగే ఉపాధ్యా యుల శిక్షణను ఆమె ప్రారంభించారు. విద్యార్థుల్లో భట్టీ విధానాన్ని తగ్గించడమే దీని ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం రాజారావు, రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని వరుణ దేవుడికి ప్రత్యేక పూజలు

యాచారం, జూలై 20 (మీడియా టుడే):



మండలంలోని యాచారం గ్రామంలో సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ గ్రామ సర్పంచ్ అనిత శరణం ఆధ్వర్యంలో సోమన్నగుట్ట వద్ద వరుణ దేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో బతుకమ్మలు ఆడారు. అనంతరం గ్రామ సంప్రదాయం ప్రకారం వరద పాశం ప్రసాదాన్ని బండపై పోసి, గ్రామస్తులు మోకాళ్లపై కూర్చొని ప్రసాదాన్ని స్వీకరించారు. సర్పంచ్ అనిత శరణం మాట్లాడుతూ, గ్రామ ప్రజలందరి ఆయురారోగ్యాలు, రైతులకు మంచి పంటలు, గ్రామానికి సమృద్ధిగా వర్షాలు కురవాలని ఈ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పాలకవర్గ సభ్యులు, మహిళలు, రైతులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ కార్యాలయం లో ఏం డి అజాం జన్మదిన వేడుకలు.

శేర్లింగంపల్లి మీడియా టుడే న్యూస్ జులై 20



శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీదబండ లోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ ఏం. డి. అజాం కు శాలువతో సత్కరించి కేక్ కటింగ్ చేపించి అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ మిత్రుడు, శ్రేయోభిలాషి, సమాజ అభివృద్ధి ప్రేమికుడు, నిస్వార్థ, నిబద్ధతతో కూడిన వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సోదరుడు, శేరిలింగంపల్లి జనరల్ సెక్రెటరీ ఎమ్ డి. అజాం కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు, కార్యక్రమం లో మహేందర్, మారబోయిన మహేష్ యాదవ్, ఇమ్రాన్, డేవిడ్, ఆకాష్ తదితరులు పాలుగోన్నారు.

## మొండిగౌరెల్లిలో రైతుల హక్కుల కోసం నిరాహార దీక్ష

యాచారం, జూలై 20 (మీడియా టుడే):



మండల పరిధిలోని మొండిగౌరెల్లి గ్రామంలో ప్రతిపాదిత పారిశ్రామిక పార్కు భూ సేకరణలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ తెలంగాణ రాష్ట్ర భూముల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సోమవారం నిరాహార దీక్ష ప్రారంభమైంది. డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసిన అనంతరం రాష్ట్ర అధ్యక్షులు గోడుకొండ్ల ప్రవీణ్ వినతిపత్రం అందజేసి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లించాలని, భూ సేకరణలో పారదర్శకత పాటిస్తూ రీ-సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగే వరకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సమితి జిల్లా, మండల నాయకులు, రైతులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా గుంత...



రాయికల్-మీడియా టుడే-జూలై 20:

రాయికల్ పట్టణంలోని గాంధీ విగ్రహం మలుపు వద్ద గుంతలో నీరు నిలిచి ప్రమాదకరంగా ఉంది. నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే గాంధీ చౌరస్తాలో పైపు లైను లీకు అయి గుంత ఏర్పడి నీరు నిలుస్తుంది. అధికారులు పట్టించుకోక పోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. దీనికి తోడు నీరు నిలిచి దోమలకు నిలయంగా మారింది. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# రైతులకు నీళ్లు కూలీలకు పని లేకపాయే



చిలుకూరు:-జూలై 20 (మీడియా టుడే )

చిలుకూరు మండల కేంద్రంలో పంట పొలాలను పరిశీలించి రైతు కూలీలతో మాట్లాడి వారి సమస్యలను మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాట్లతో పచ్చగా కళకళలాడాల్సిన వ్యవసాయ భూములు సాగునీటి కొరత కారణంగా బీడు భూములుగా మారే పరిస్థితి నెలకొనడం అత్యంత బాధాకరమని అన్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని పర్యావరణ, వాతావరణ శాస్త్రవేత్తలు ప్రభుత్వాన్ని ముందుగానే హెచ్చరించినప్పటికీ, ప్రభుత్వం అందుకు అనుగుణంగా ఎలాంటి ముందస్తు ప్రణాళికలు రూపొందించలేదని విమర్శించారు. ఇప్పటి వరకు నారు పోసిన రైతులకు సాగునీరు వస్తుందా లేదా అనే విషయంపై కూడా ప్రభుత్వం స్పష్టమైన వివరణ ఇవ్వటంలో అలసత్వం వ్యవహరిస్తుంది భూగర్భ జలాలు కూడా గణనీయంగా తగ్గిపోవడంతో బోర్లలో నీరు రాకపోవడంతో రైతులు తమ వద్ద ఉన్న పరిమిత నీటితో ఒకటి లేదా రెండు ఎకరాల్లో మాత్రమే పంటలు సాగు చేసే పరిస్థితి ఏర్పడిందన్నారురైతులు వ్యవసాయం చేయలేకపోతే, వ్యవసాయ కూలీలకు కూడా పని దొరకదని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వేలాది వ్యవసాయ కూలీలు ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం మాత్రం సమీక్షల పేరుతో కాలక్షేపం చేస్తోందని విమర్శించారు .పంటలు బాగా పండితే అది తమ ఘనతగా చెప్పుకునే ప్రభుత్వం, కరువు పరిస్థితులు ఏర్పడినప్పుడు మాత్రం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంలో ఎందుకు అలసత్వం వహిస్తుంది అని అన్నారు. గత రెండున్నర సంవత్సరాలుగా వ్యవసాయంపై, రైతులపై ప్రభుత్వం వివక్షత చూపిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే శాస్త్రీయంగా పరిస్థితులను అంచనా వేసి సాగునీటి లభ్యతపై రైతులకు స్పష్టమైన సమాచారం ఇవ్వాలని, కరువు నివారణ చర్యలను అత్యవసరంగా ప్రారంభించాలని, రైతులు నష్టాల ఊబిలో కూరుకుపోకుండా తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## విజయవంతంగా ఎనుమేరేషన్ పూర్తి చేసిన సుజాత బి ఎల్ ఓ కు అభినందనలు

సూర్యాపేట జిల్లా మీడియా టుడే,
స్టాఫ్ రిపోర్టర్: 20 జూలై.

సూర్యాపేట : బిఎల్ఓ సుజాత పనితీరు ప్రశంసనీయం ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించ డంలో బూత్ లెవల్ ఆఫీసర్ (బిఎల్ఓ) పాత్ర ఎంతో కీలకం.. ఓటరు జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, తొలగింపులు వంటి బాధ్యతలను క్రమశిక్షణతో నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారు. విధి నిర్వహణలో అంకితభావం, సమయపాలన, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ బిఎల్ఓ ఎన్నికల వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తున్నారు. వారి సేవ నిజంగా ప్రశంసనీయ మైనవి. సూర్యాపేట పట్టణ పరిధిలోని 7వ వార్డు పిఎస్ నెంబర్ 82 బూత్ లెవల్ ఆఫీసర్ (బిఎల్ఓ)గా విధులు నిర్వహిస్తున్న తంతెనపల్లి సుజాత, బిఎల్ఎ ల సహాయంతో ఎన్నికల సంఘం చేపట్టిన ఎనుమేరేషన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను సోమవారం విజయవంతంగా పూర్తి చేశారు. ఇంటింటికి వెళ్లి అర్హులైన ఓటర్ల వివరాలను సేకరించడం, అవసరమైన పత్రాలను పరిశీలించడం, ఓటరు జాబితా నవీకరణలో నిబద్ధతతో పనిచేయడం ద్వారా విధులను సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పనితీరును తాసిల్దార్ సాయి గౌడ్, డిప్యూటీ తాసిల్దార్ లాలు నాయక్ లు అభినందించారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించడంలో బిఎల్ఓల పాత్ర కీలకమని, తంతెనపల్లి సుజాత అదే బాధ్యతతో డిస్ట్రిబ్యూషన్ మొత్తం 952, ఆన్లైన్ కంప్లీటెడ్ 825, ఆన్లైన్ ఓట్లు03, డెత్, షిఫ్టింగ్, డిలేట్ 124 ఓట్లు 100 శాతం



పూర్తి చేసి ప్రతి ఒక్క ఇంటికి స్టికర్ అతికించి సమర్థవంతంగా నిర్వర్తించి ఎనుమేరేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడం అభినంద నీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, బి ఎల్ఓ లు బొజ్జ అనిత, ఉషారాణి, గట్టు రమ్య, బిఎల్ఎ ద్దైద కృష్ణ, వీర్జాల వేణు, పాల్గొన్నారు.

# దోస్త్ స్పెషల్ ఫేజ్‌కు నేటి నుంచి దరఖాస్తులు

### - జూలై 26 వరకు అవకాశం

మహబూబ్‌నగర్. జూలై 20(మీడియా టుడే, ప్రతినిధి):- తెలంగాణ ఉన్నత విద్యామండల టీజీ సి హెచ్ జి ఆధ్వర్యంలో డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ దోస్త్ 2026-27 స్పెషల్ ఫేజ్ ప్రవేశాల ప్రక్రియ జూలై 20 నుంచి 26 వరకు నిర్వహించనున్నట్లు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ తెలిపారు. ఇప్పటికే దోస్త్ నమోదు చేసుకుని సీటు పొందని విద్యార్థులు తమ పాత దోస్త్ ఐడి మరియు పిన్ తో స్పెషల్ ఫేజ్‌లో పాల్గొనవచ్చు. అలాగే ఇప్పటివరకు నమోదు చేసుకోని విద్యార్థులు రూ.400 నమోదు రుసుము చెల్లించి కొత్తగా నమోదు చేసుకునే అవకాశం కల్పించారు. స్పెషల్ ఫేజ్‌లో వెబ్ ఆప్షన్ల నమోదు జూలై 20 నుంచి 27 వరకు కొనసాగుతుంది. సీట్ల కేటాయింపు జూలై 30న విడుదల చేయనున్నారు. సీట్లు పొందిన విద్యార్థులు జూలై 30 నుంచి ఆగస్టు 1 వరకు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. అనంతరం జూలై 31 నుంచి ఆగస్టు 1 వరకు సంబంధిత కళాశాలల్లో హాజరై ప్రవేశ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే సి సి ఓ టిపి ద్వారా సీటును ధృవీకరించుకున్న విద్యార్థులు స్పెషల్ ఫేజ్‌కు అర్హులు కాదని అధికారులు స్పష్టం చేశారు. విద్యార్థులు సీటు పొందే అవకాశాలను పెంచుకోవడానికి ఎక్కువ సంఖ్యలో వెబ్ ఆప్షన్లు నమోదు చేయాలని సూచించారు. విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ స్పెషల్ ఫేజ్ షెడ్యూల్‌ను ప్రకటించారని ఈ అవకాశాన్ని విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ అమీన
ముంతాజ్ జహాన్ తెలిపారు.

## రైలు ప్రమాద బాధితుడికి 108 సిబ్బంది సత్వర సేవలు

**-ప్రథమ చికిత్స అనంతరం ఎంజీఎం ఆస్పత్రికి తరలింపు.**

**-ఈఎన్ టీ నాగరాజు, పైలట్ సాంబయ్య సేవలకు ప్రయాణికుల ప్రశంసలు.**

జులై 20, మీడియా టుడే ప్రతినిధి



వరంగల్ రైల్వే స్టేషన్‌లో సోమవారం జరిగిన ప్రమాదంలో గాయపడిన ఓ ప్రయాణికుడికి 108 అత్యవసర వైద్య సిబ్బంది సకాలంలో స్పందించి ప్రాణాపాయం నుంచి కాపాడారు. బీహార్ రాష్ట్రం, చంపరన్ జిల్లా, రతన్మాలా మండలం, కొధ్వ గ్రామానికి చెందిన టకేశ్వర్ కుమార్ (తండ్రి: ధ్వరిక్ మెహత) హైదరాబాద్ వైపు రైలులో ప్రయాణిస్తున్నాడు. వరంగల్ రైల్వే స్టేషన్‌లో రైలు ఆగిన సమయంలో నీటి సీసా తీసుకురావడానికి ప్లాట్‌ఫామ్‌పై దిగిన టకేశ్వర్ కుమార్, తిరిగి రైలు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారి ప్లాట్‌ఫామ్‌కు, రైలుకు మధ్య చిక్కుకుని తీవ్రంగా గాయపడ్డాడు. ఘటనను గమనించిన తోటి ప్రయాణికులు వెంటనే 108 అత్యవసర సేవలకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే 108 ఈఎన్ టీ నాగరాజు, పైలట్ సాంబయ్య ఘటనాస్థలికి చేరుకుని బాధితుడికి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అత్యంత వేగంగా స్పందించి వృత్తి ధర్మాన్ని చాటుకున్న 108 సిబ్బంది సేవలను తోటి ప్రయాణికులు అభినందిస్తూ, వారి అప్రమత్తత వల్ల బాధితుడికి సకాలంలో వైద్యం అందిందని ప్రశంసించారు.

## అధ్వాన్నంగా స్మశాన వాటిక రహదారి

**నరకప్రాయంగా మారిన అంతిమ యాత్ర**

**మట్టి రోడ్డుపై నిలిచిన బురద నీరు**

**అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం**

**త్వరగా పనులు పూర్తి చేయాలని ఏటూరునాగారం ప్రజల డిమాండ్**

ములుగు జిల్లా ఏటూరునాగారం జులై(మీడియా టుడే)



ఏటూరునాగారం మండలంలోని ఓడవాడ సైడ్‌లోని స్మశాన వాటిక మరియు రావణాసుర వధ ప్రాంతానికి వెళ్లే రహదారి పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. నిత్యం ప్రజలు ఉపయోగించే ఈ దారి పూర్తిగా బురదమయమై, గుంతల రోడ్డుగా మారడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సగంలో ఆగిన పనులు కొంతకాలం క్రితం ఒక కాంట్రాక్టర్ ఈ రహదారి నిర్మాణ పనులను ప్రారంభించారు. అందులో భాగంగా రోడ్డుపై మట్టి పోసి, రెండు మూడు లారీల కంకర కూడా వేశారు. అయితే, ఆ తర్వాత ఏమైందో ఏమో కానీ, పనులను మధ్యలోనే నిలిపివేశారు. అరకొరగా చేసిన పనుల వల్ల, ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు రోడ్డంతా బురదగా తయారై చెరువును తలపిస్తోంది.

**నరకప్రాయంగా అంతిమ యాత్ర**


గ్రామంలో ఎవరైనా మరణిస్తే, వారి మృతదేహాన్ని స్మశాన వాటికకు తీసుకెళ్లడానికి స్థానికులు నానా అవస్థలు పడుతున్నారు. మోకాల్లోతు బురదలో, జారే ప్రమాదం ఉన్న మట్టి రోడ్డుపై శవయాత్రను కొనసాగ


## రెవిన్యూ డివిజన్ ఆమోదం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో మెమోరాండం ఇచ్చిన బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షులు

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షునిగా రెవిన్యూ డివిజన్‌పై స్పాందిస్తారా లేక మంత్రి కి గూఢచారిగానే ఉంటారా**

**ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ అవుతే 6మండలాలోని 92000వేల ఎకరాల భూమి 35000వేల మంది రైతుల భూమీసమస్య పరిస్కారం అవుతుంది**

**రెవిన్యూ డివిజన్ ఏర్పాటు అవుతే దళిత బహుజన మైనార్టీ వర్గాలరైతుల భూములకు రక్షణ ఉంటాది -డా జాడి రామరాజు నేత**





న్యూస్ ములుగు మీడియా టుడే జులై 20 సోమవారం రోజున ములుగు జిల్లా కేంద్రం లో బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షులు డా జాడి రామరాజు నేత జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ అమోదించక పోవడానికి కారణం ఏమిటో వివరణ ఇవ్వాలాని రెవిన్యూ డివిజన్ ఆమోదం పొందెల చూడాలని కలెక్టర్ కార్యాలయం లో గ్రీవెన్స్ లో మెమోరాండం ఇవ్వడం జరిగింది అదేవిదంగా కొంతమంది రాజకీయ నాయకులు రెవిన్యూ డివిజన్ ఆమోదం పొందకుండా అడ్డుకుంటున్నా మైదానప్రాంత నాయకురాలుమద్దతుగా ఉండడంవలనే ఆమోదం పొందడం లేదాని అన్నారు అదేవిదంగా నాటి స్థానిక ములుగు ఎమ్మెల్యే నేటి తెలంగాణ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఆదేశాలజారీ చేస్తేనే ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ పై స్పందిస్తారా లేక మంత్రి కి గూఢచారిగానే ఉంటారా అన్నారు నాడు 2023 సెప్టెంబర్ లో బీజేపీ ఆధ్వర్యంలో రెవిన్యూ డివిజన్ కోసం నిరాహార దీక్ష చేసిసాధించింది బీజేపీ పార్టీ అన్నారు అదేవిదంగా 2023 అక్టోబర్ 7తేది రోజున నాటి ప్రభుత్వం రెవిన్యూ డివిజన్ ప్రకటన చేస్తూ జీవో విడుదల చేసినప్పుడు ఇప్పుడున్నా బి ఆర్ ఎస్ అధ్యక్షులు ప్రజలను నమ్మించడానికి పాలాభి శేఖం చేసి రంగులు పూసుకొని తొడలు కొట్టుకొని ప్రగల్భాలు పలికిన నాయకులు ఇప్పుడు స్పందించక పోవడానికి కారణం ఏమిటన్నారు అదేవిదంగా ఏటూరునాగారం మంగపేట తాడ్వాయి కన్నాయిగూడెం వాజేడు వెంకటాపురం మండలలో వ్యవసాయం చేస్తున్నా 78వేల మంది సన్న చిన్న కారు రైతులు 1. ఒక లక్ష 90వేల ఎకరాలు భూమి సాగుచేస్తున్నా రైతుల కు సాగు నిరులేక భూములు బీడు పోతున్నాప్పటికీ దేవదుల లిఫ్ట్ ఇరిగేషన్ నుండి మైదాన ప్రాంతానికి నీళ్లు తరలించుకొని పోతుంటే బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు ఎందుకు స్పందించడం లేదన్నారు అందుబాటులో రెవిన్యూ డివిజన్ లేక ఉన్నంత మైన ప్రభుత్వఅధికారులు అందుబాటులో లేక పోపోవడం వలన సంత్సరానికి చట్టాల పేరుతో దళిత బహుజన వర్గాల రైతుల 1000 ఎకరాలభూమి భూకబ్జాకు గురివుతుందన్నారు ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ ఏర్పాటు అవుతే పోడుకొట్టుకొని సాగు చేస్తున్నా 92 వేలఎకరాల భూమి 35000వేల మంది రైతులసమస్య పరిస్కారం అవుతుందాని అన్నారు ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ ఆమోదం పొందిన తర్వాత ఈ ప్రాంతం లో దళిత బహుజన మైనార్టీ వర్గాల భూములు కబ్జాలకు గురి కాకుండా ఉంటాయని అన్నారు అదేవిదంగా ఈ ప్రాంతం లో ఉన్నా బి ఆర్ ఎస్ కాంగ్రెస్ సిపిఐ సిపిఎం మైదాన ప్రాంత నాయకుల జెండాలు మొయ్యడానికి పాలాభిషేఖం చెయ్యడానికి కాకుండా ఏజెన్సీ ప్రాంత ప్రజలు రైతుల అభివృద్ధి కోసం బి ఆర్ ఎస్ కాంగ్రెస్ సిపిఎం సిపిఐ ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ ప్రజా సంఘాల నాయకులు స్పందించాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డా జాడి రామరాజు నేత అన్నారు

## ప్రజావాణి ద్వారా అందిన ఫిర్యాదులపై
# అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి
### అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్



**నిర్మల్ కలెక్టరేట్:జూలై 20, 2026 మీడియా టుడే**

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను అదనపు కలెక్టర్ కు సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం


**యాచారం, జూలై 20 (వార్త):**

విద్యుత్ లైన్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు పనుల కారణంగా మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 33 కేవీ చింతుళ్ల సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ ఇండస్ట్రియల్ ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు యాచారం విద్యుత్ శాఖ ఏఈ సుధీర్ తెలిపారు. ఈ సమయంలో చింతుళ్ల గ్రామం, కోల్డ్ స్టోరేజ్ పరిశ్రమలు, వ్యవసాయ పొలాలు, పౌల్ట్రీ ఫారాలు విద్యుత్ అంతరాయాన్ని ఎదుర్కొంటాయని పేర్కొన్నారు.విద్యుత్ వినియోగదారులు, రైతులు ఈ విషయాన్ని గమనించి శాఖకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు

# గజ్వేల్ బిజెపి నేతలకు షోకాజ్ నోటీసులు
### అనధికార కమిటీల పై బిజెపి అధిష్టానం సీరియస్
### పార్టీ వ్యతిరేక కార్యకలాపాలపై బిజెపి క్రమశిక్షణ చర్యలు

**గజ్వేల్ జూలై 20(మీడియా టుడే )**

గజ్వేల్ నియోజకవర్గం లో పార్టీ వ్యతిరేక కార్యక్రలపాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలపై బిజెపి రాష్ట్ర నాయకత్వం ముగ్గురు నేతలకు సోకాజ్ నోటీసులు జారీ చేసింది ధరమ్ గురువారెడ్డి కుడి క్యాల రాములు బండారు మహేష్ కు అధిష్టానం నోటీసులు జారీ చేసినట్లు బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ఓ ప్రకటనలో తెలిపారు.


భారతీయ జనతా పార్టీ
తెలంగాణ
BHARATIYA JANATA PARTY
TELANGANA
Dr. Shyamprasad Mukherjee Bhavan, Opp. Exhibition Grounds, Nampally, Hyderabad - 500 001.
Office: 040-24653535, 24653311, Fax: 040-24653929, e-mail: bjptsonline@gmail.com

To 20.07.2026

1.Sri. Kudikyala Ramulu.
R/O. Jagdevpur, Gajwel,
Siddipet District. (TS). Phone:9347562090.
2.Sri. Bandari Mahesh.
R/O. Gajwel,
Siddipet District. (TS). Phone:7981933567 & 9000774527.
3.Sri. Daram Guruva Reddy.
R/O. Kondapak, Gajwel,
Siddipet District. (TS). Phone:9010045896.

Sirs,

The State Party has received a complaint against all of you stating that you are working against the party interest and the First of you in collusion with Second and Third of you along with some other persons have unauthorisedly trying to constitute a separate BJP Party Committee at Gajwel Assembly Level, illegally declaring First of you as president, Second of you as General Secretary and Third of you as Member Advisory & Steering Committee, knowing fully well that in our party working system the State Party will constitute District level committee and Mandal level committees only and there will not

# నర్సింహా పురం గ్రామ ఉప సర్పంచ్‌గా ఎన్నికైన పచ్చిపాల నరేష్ యాదవ్




**మునగాల జులై 20 మీడియా టుడే రిపోర్టర్**

మునగాల మండలం నర్సింహా పురం గ్రామంలో వార్డ్ నంబర్ల ఫోరం ఉపసర్పంచిగా ఎన్నికైన సందర్భంగా శ్రీ పచ్చిపాల నరేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రజలకు పాలకవర్గ కమిటీకి అందుబాటులో ఉంటూ నా వంతు కృషి చేస్తానని అన్నారు ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులు శాలవతో సత్కరించినారు పలువురు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి డాక్టర్ వేమూరి సత్యనారాయణ వార్డు నెంబర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# అంకాపూర్ లో బిజెపి, కాంగ్రెస్ నేతల హై టెన్షన్
### -బిజెపి, కాంగ్రెస్ నాయకుల హౌస్ అరెస్టు



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 20 :**

అంకాపూర్ గ్రామంలో సోమవారం హై టెన్షన్ వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ బిజెపి నేతల పోటాపోటీ సవాళ్లు ప్రతి సవాళ్లతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. దీంతో పోలీసులు అప్రమత్తమైంది. బీఎన్ఎస్ 163 ని ప్రయోగించింది. ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, పొద్దుటూరి వినయ్ రెడ్డి లను ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేశారు. అయితే అంకాపూర్లో ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఇంటిని ముట్టడించేందుకు పలువురు కాంగ్రెస్ నాయకులు యత్నించగా ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. కాంగ్రెస్ ఆధ్వర్యంలో చలో అంకాపూర్ కు పిలుపునివ్వడం తాము సైతం బలం ప్రదర్శిస్తామని బిజెపి నాయకులు పేర్కొనడంతో రెండురోజులుగా ఆర్మూర్ పట్టణంలో పరిస్థితి ఉద్రిక్తగా మారింది. దీంతో పోలీసులు సైతం అప్రమత్తమయ్యారు. సోమవారం ఆర్మూర్ పట్టణంలో వినయ్ కుమార్ రెడ్డిని పి.వి.ఆర్ భవన్ లో పోలీసులు ఉదయం హౌస్ అరెస్ట్ చేశారు. మరోవైపు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అంకాపూర్ లోని తన నివాసంలో బిజెపి నాయకులతో ఉదయాన్నే సమావేశం కాగా పోలీసులు ఆయనను సైతం హౌస్ అరెస్ట్ చేశారు. అంకాపూర్ లో ఎమ్మెల్యే రాకేష్ రెడ్డికి మద్దతుగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ఆర్మూర్ కు బయలుదేరగా ఆయనను సైతం పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. మరోవైపు ఆర్మూర్, నందిపేట్, మాక్లూర్, ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని కాంగ్రెస్, బిజెపి ముఖ్య నేతలు, కార్యకర్తలను ఎక్కడికక్కడ అరెస్టు చేసి ఆయా మండలాల పోలీస్ స్టేషన్ లకు తరలించారు. మరోవైపు రాకేష్ రెడ్డి ఇంటి ముట్టడికి యత్నించిన పలువురు కాంగ్రెస్ నేతలను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు.

# బుల్లెట్ ట్రైన్ కారిడార్‌లో సూర్యాపేటను చేర్చాలని అఖిలపక్షాల ధర్నా




**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: జులై 20**

హైదరాబాద్--చెన్నై బుల్లెట్ ట్రైన్ కారిడార్ అలైన్‌మెంట్‌లో సూర్యాపేటను మళ్లీ చేర్చి, సూర్యాపేటలో బుల్లెట్ ట్రైన్ స్టేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ముందు అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రం జాతీయ రహదారి--65పై ఉన్న ప్రధాన వాణిజ్య పట్టణమని, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ప్రయాణించే ప్రజలకు కీలక రవాణా కేంద్రంగా నిలిచిందని పేర్కొన్నారు. వరి, పత్తి, ఎర్ర మిరప, జొన్న వంటి పంటల ఉత్పత్తి, పార్‌బాయిల్డ్ రైస్ మిల్లులు, విద్యా మరియు పారిశ్రామిక సంస్థలతో సూర్యాపేట ప్రాంతానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉందని అన్నారు.గతంలో ప్రతిపాదించిన బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్‌లో సూర్యాపేటను చేర్చినప్పటికీ, ప్రస్తుతం పరిశీలిస్తున్న మూడో అలైన్‌మెంట్‌లో సూర్యాపేటను తొలగించడం జిల్లా ప్రజలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. సూర్యాపేట గత 20 సంవత్సరాలుగా రైల్వే మార్గం కోసం పోరాటాలు కొనసాగు తున్నాయని అన్నారు. సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ రాకుంటే సూర్యాపేట జిల్లా అందాకారంలోకి నెట్టబడు తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదు దశాబ్దాలుగా రైల్వే సౌకర్యం కోసం చిరకాలంగా సూర్యాపేట ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ తక్షణమే కేంద్ర ప్రభుత్వ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి, సూర్యాపేట ప్రజల అభిప్రాయాన్ని ప్రతిబింబించేల సిఫారసు చేయాలని నాయకులు కోరారు. సూర్యాపేటకు రైల్వే సౌకర్యం కల్పించడం ద్వారా జిల్లా అభివృద్ధికి కొత్త దిశ లభిస్తుందని అన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట బుల్లెట్ ట్రైన్ సాధన సమితి కన్వీనర్ ఆరుట్ల జానకి రెడ్డి, అఖిలపక్ష పార్టీల నాయకులు తండు శ్రీనివాస్ యాదవ్, మల్లు నాగార్జున రెడ్డి, బెజవాడ వెంకటేశ్వర్లు, మందారి దేవిడ్ కుమార్, కొత్తపల్లి శివకుమార్, తుక్కాని మన్మధ రెడ్డి, పెద్దిరెడ్డి రాజా, అనుముల రవిబాబు, నూకల సుదర్శన్ రెడ్డి, నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, బండపల్లి పాండురంగ చారి, చల్ల మల్ల నరసింహ, తల్ల మల్ల హసేన్, రమణాచారి, మట్టి పెల్లి సైదులు, కోట గోపి, బూర వెంకటేశ్వర్లు, కునుకుంట్ల సైదులు, పోలే బోయిన కిరణ్, పేర్ల నాగయ్య, నల్లెడ మాధవరెడ్డి, బుద్ధ సత్యనారాయణ, గుండాల సందీప్, ధనియాకుల శ్రీకాంత్, పుల్లూరి సింహాద్రి,పిడమర్తి భరత్, ఎస్.కె అబ్దుల్ కరీం, కె యోగానంద చార్యులు, జి కోటయ్య, సట్టు నాగయ్య, నవిలే ఉపేందర్,దూలం నగేష్, చెరుకు యాక లక్ష్మి, తంగుళ్ల జనార్ధన్, వేల్పుల వెంకన్న, ఎల్గూరి గోవింద్, పి మహేష్, దాసరి వెంకన్న యాదవ్, ధరావత్ రవి నాయక్, కోడి లింగయ్య యాదవ్, మేరెడ్డి కృష్ణారెడ్డి, దేవరకొండ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ గురుకుల పాఠశాల కళాశాలలో దయనీయ స్థితి

**మీడియా టుడే ములుగు / ఏటూరునాగారం**

అధికారుల నిర్లక్ష్యంపై పేరెంట్స్ కమిటీ మండిపాటు -- విద్యార్థుల రక్షణార్థం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఫ్యాన్ల వితరణ ములుగు జిల్లా / మల్లంపల్లి: ఏటూరునాగారం (మల్లంపల్లి) వద్ద తాత్కాలికంగా కొనసాగుతున్న) టి.జి.ఎస్.డబ్ల్యు.ఆర్.ఎస్ (౧+౹ూ౩౽=ూ) ఎస్సీ గురుకుల బాలుర పాఠశాల మరియు కళాశాలలో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు నరకయాతన అనుభవిస్తున్నారు. ప్రభుత్వం మరియు విద్యాశాఖ అధికారుల ఘోర నిర్లక్ష్యం, ముద్దు నిద్ర వల్లే ఈ దుస్థితి దాపురించిందని విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల పేరెంట్స్ కమిటీ తీవ్ర అసహనం మరియు ఆగ్రహం వ్యక్తం చేశారు.పాఠశాల గదులలో ఫ్యాన్లు లేకపోవడంతో తీవ్రమైన ఉక్కపోత, విపరీతమైన దోమల కాటుతో విద్యార్థులు రాత్రుళ్లు నిద్రలేక అనారోగ్యం బారిన పడుతున్నారు. విద్యార్థుల పట్ల ప్రభుత్వం వహిస్తున్న ఉదాసీనతను చూసి చలించిపోయిన పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు అర్షం రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు జాడి ఈశ్వర్ నేతకాని, కమిటీ సభ్యులు రాజేందర్, దుర్గం సమ్మయ్య గార్లు మరియు ప్రముఖులు కోడెపాక రాజు, సత్యనారాయణ గార్లు కలిసి తక్షణమే స్పందించారు. పిల్లల బాధలను స్వయంగా చూసి తట్టుకోలేక, అందరూ కలిసి తమ స్వంత ఖర్చులతో సీలింగ్ ఫ్యాన్లను కొనుగోలు చేసి పాఠశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బందికి అందజేశారు. గురుకులంలో నెలకొన్న దారుణ పరిస్థితులు – భద్రత కరవు : మూత్రశాలలు, స్నానాల గదుల లేమి: హాస్టల్‌లో విద్యార్థులకు కనీసం బాత్ రూమ్స్ లేకపోవడం అత్యంత దారుణం. అత్యవసర పరిస్థితుల్లో విద్యార్థులు బకెట్ చేతపట్టుకుని ప్రాణాలకు తెగించి పక్కనే ఉన్న అడవిలోకి వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. తలుపులు, కిటికీల కొరత: గదులకు సరైన తలుపులు, కిటికీలు లేకపోవడంతో అడవి ప్రాంతం నుండి విషసర్పాలు, కీటకాలు లోపలికి వచ్చే ప్రమాదం పొంచి ఉంది. వేలాడుతున్న విద్యుత్ తీగలు : ప్రతి రూమ్ లోనూ స్విచ్ బోర్డులు ప్రమాదకరంగా బయటకు వేలాడుతున్నాయి. విద్యార్థులు పొరపాటున వాటిని తాకితే కరెంట్ షాక్ వచ్చే తీవ్ర ముప్పు పొంచి ఉంది. అడవి ప్రాంతంలో ఉన్న ఈ హాస్టల్ పిల్లలకు ఎలాంటి రక్షణ లేకుండా పోయింది.ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ, స్థానిక జిల్లా మాతృమూర్తి, గౌరవ మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క గారు మరియు జిల్లా కలెక్టర్ గారు ఈ సమస్యలపై స్పందించకపోవడం, కనీసం ఇటువైపు కన్నెత్తి



చూడకపోవడం అత్యంత విచారకరమని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు తమ నిద్ర మత్తు వీడి, ఈ అడవి ప్రాంత గురుకుల విద్యార్థుల ప్రాణాలతో ఆడుకోకుండా తక్షణమే శాశ్వత వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం పట్టించుకోని తరుణంలో విద్యార్థుల క్షేమం కోసం ముందుకు వచ్చి స్వంత నిధులతో ఫ్యాన్లను వితరణ చేసిన పేరెంట్స్ కమిటీ బృందానికి, దాతలకు పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఆర్టీసీ హమాలి కార్మికుల కూలీరేట్లను పెంచాలి
### -ఆర్టీసీ హమాలి వ్యవస్థలో ప్రైవేట్ ఏజెన్సీల రద్దు చేయాలి
### -పి.సురేష్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి - ఆర్టిసి పోర్టల్ కార్మికుల డిమాండ్స్ పత్రం ఆవిష్కరణ




**మహబూబ్‌నగర్. జూలై 20(మీడియా టుడే):-**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న పోర్టల్ కార్మికులకు ప్రైవేట్ ఏజెన్సీలు చెల్లిస్తున్న కూలీరేట్లు ఏమాత్రం పారదర్శకంగా లేవని ఆర్టీసీ హమాలి కార్మికులకు తక్షణమే ప్రభుత్వం కూలిరేట్లను పెంచాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి.సురేష్ డిమాండ్ చేశారు. సోమవారం మహబూబ్ నగర్ ఆర్టీసీ బస్టాండు ప్రాంగణంలోని కార్గో కేంద్రం ఎదుట ఈనెల 21న హైదరాబాద్ ఎంజీబీఎస్ వద్ద జరగనున్న ఆర్టీసీ హమాలి కార్మికుల రాష్ట్ర మహాసభల ఆర్టీసీ పోర్టల్ డిమాండ్స్ పత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ:- నైజాం ప్రభుత్వంలో బస్ సర్వీస్ ఏర్పడ్డ నాటి నుండి నేటి వరకు అన్ని ఆర్టీసీ బస్టాండ్లలో ప్రయాణికుల సరుకులు చేరవేస్తూ హమాలి పోర్టర్లు ప్రజలకు గొప్ప సేవలు అందిస్తున్నారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఏఎన్ఎల్ మరియు ఇతర పార్సెల్ సర్వీసెస్ తెలంగాణ రాష్ట్రంలో 2020 సంవత్సరంలో టీజీఎస్ ఆర్టిసి కార్గో సర్వీసెస్ ఏర్పడినప్పటి నుండి ఆర్టీసీ హమాలి కార్మికులకు జీరో నుండి 50 కిలోల బరువు వరకు పది రూపాయల దిగుమతి పది రూపాయల ఎగుమతి కూలిరేటు ఇచ్చేదని అన్నారు. 2023 సంవత్సరంలో ఉన్నటువంటి కూలీ రేట్లను కూడా సగానికి తగ్గించారని దీనితో ఆర్టీసీ కార్మికుల జీవన భృతిని పూర్తిగా దెబ్బ తీశారని అన్నారు. ఆర్టీసీ హమాలీ వ్యవస్థను ప్రభుత్వం,ఆర్టీసీ సంస్థ యజమాన్యం నడిపేదని కాలక్రమేన ఆర్టీసీ హమాలి వ్యవస్థలోకి ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పజెప్పడం చేత ప్రైవేట్ ఏజెన్సీల కాంట్రాక్టర్లు కార్మికులకు సరైన కూలీ రేట్లు చెల్లించకుండా, ప్రభుత్వ ఆధీనంలో ఉన్నప్పటి కూలీ కంటే మరీ తక్కువ కూలి ఇస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం ప్రధాన రంగం ప్రయాణికుల సంఖ్య పెరగటానికి సరుకు రవాణానే ప్రధాన కారణమని కావున ప్రభుత్వం హమాలీ కూలీరేట్లను 20 రూపాయలకు పెంచాలని, ప్రతి పోర్టల్ కార్మికుడికి ప్రభుత్వం నుండి రెండు జతల యూనిఫాం అందించాలని ఆర్టీసీ ఆస్పత్రుల్లో వైద్య సదుపాయాలకై హెల్త్ కార్డులు ఇవ్వాలని భోజనం చేసేందుకు ఆర్టీసీ డిపోల వద్ద హమాలి రెస్ట్ రూమ్ ఏర్పాటు చేయాలని అమాలి కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు ఉచిత బస్సు పాసులు సౌకర్యం కల్పించాలని ప్రమాద బీమా సౌకర్యం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 21న హైదరాబాదులో జరుగుతున్న ఆర్టీసీ హమాలీ కార్మికుల రాష్ట్ర మహాసభలకు కార్మికుల పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఆర్టీసీ కార్గో హమాలీ కార్మికులు రాములు, ఆంజనేయులు, గిరి,రవి, నరేష్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగు కు రైతులు దరఖాస్తు చేసుకోవాలి
### ప్రాంతీయ ఉద్యాన అధికారిణి స్వాతి

**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: జులై 20**

నీటి వసతి ఉండి ఆయిల్ పామ్ తోటలు సాగు చేయాలనీ అనుకునే రైతులు సంబంధిత ఉద్యాన, తెలంగాణ ఆయిల్ ఫెడ్ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూర్యాపేట డివిజన్ ప్రాంతీయ ఉద్యాన అధికారిణి కట్ట స్వాతి ఒక ప్రకటన లో తెలియజేశారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి కోదాడ డివిజన్ కు 210 ఎకరాలు లక్ష్యం నిర్దేశించారని అందుకు అనుగుణంగా రైతుల నుండి దరఖాస్తులు తీసుకుంటున్నా మని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేసుకునే రైతులకు ఒక ఎకరానికి మొక్కల నిమిత్తం 11001/- రూపాయలు, తోట యాజమాన్యం, అంతర పంటల కొరకు సంవత్సరానికి 4200/-చొప్పున నాలుగు సంవత్సరాలకు గాను 16800/- రూపాయలు, డ్రిప్ పరికరాలకు ఎకరాకు 22518/- రూపాయల చొప్పున మొత్తం 50918/- రూపాయలు రాయితి ఉద్యాన శాఖ ద్వారా లభిస్తుందని తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులు సూర్యాపేట, చివ్వేంల, పెన్ పహాడ్, ఆత్మకూరు ఎస్ మండల రైతులు ఉద్యాన విస్తరణ అధికారి యారాల సుధాకర్ రెడ్డి 7981693700నెంబర్ లోను, లేదా టీ జి ఆయిల్ ఫెడ్ ఆఫీసర్ భవిష్య 9121869703 నెంబర్ లను సంప్రదించాలని కోరారు. ఎల్ ని నో ప్రభావం ఉంది కావునా రైతులు వరికి ప్రత్యామ్నాయం గా ఆయిల్ పామ్ తోటలను సాగు చేసుకుని 30 సంవత్సరాల పాటు నెల నెల నికర ఆదాయం పొందే అవకాశం ఉందని అన్నారు.



# అంగన్వాడి టీచర్ కోమలకు శాలువాతో సన్మానం
### అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్

**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే జూలై 20**

గణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రెండో వార్డు సభ్యులు తిక్క సంపత్ ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్ కు శాలువాతో సన్మానం ఈరోజు గణపురం మండల కేంద్రంలోని 1వ వార్డు( పోచమ్మ వాడ) 5వ సెంటర్ అంగన్వాడి టీచర్ గా బాధ్యతలు చేపట్టిన కుక్కమూడు కోమల బాబు కి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించడం జరిగింది అంగన్వాడి టీచర్ గా సేవా భావంతో యువతకు ఆదర్శంగా నిలుస్తున్న అంగన్వాడి టీచర్ ను సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆయమ్మ పల్నాటి సరోజన పాషికంటి శైలజ పాల్గొన్నారు



# మైనర్ బాలికపై లైంగిక దాడి

## పోక్సో కేసు నమోదు

**అశ్వారావుపేట, జులై 20 (మీడియా టుడే):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం ఉసిర్లగూడెం గ్రామానికి చెందిన 16 ఏళ్ల మైనర్ బాలికపై లైంగిక దాడి జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు అశ్వారావుపేట పోలీసులు నిందితుడు కోర్స సంతోష్ (23)పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పోలీసుల వివరాల ప్రకారం, బాధితురాలు గత నెల రోజులుగా ఉసిర్లగూడెం గ్రామంలోని తన బంధువుల ఇంట్లో ఉంటూ అశ్వారావుపేటలోని ఓ ప్రైవేట్ దుకాణంలో ఉద్యోగం చేస్తోంది. ఇటీవల తన బంధువును పరామర్శించేందుకు అశ్వారావుపేట ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లిన ఆమె, తిరిగి ఉసిర్లగూడెం గ్రామానికి వెళ్లేందుకు నిందితుడిని సహాయం కోరినట్లు తెలిసింది.ఈ క్రమంలో బైక్‌పై తీసుకెళ్తున్న నిందితుడు పాత మామిళ్లవారిగూడెం శివారు వద్ద పొలం దారిలోకి మళ్లించి మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం ఆమెను ఉసిర్లగూడెం గ్రామంలోని తన అన్న ఇంటి సమీపంలో దింపి అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు సమాచారం.ఇంటికి చేరుకున్న తర్వాత బాధితురాలు తీవ్ర మనోవేదనతో ఉండటాన్ని గమనించిన కుటుంబ సభ్యులు ఆరా తీయగా జరిగిన విషయాన్ని వారికి వివరించినట్లు తెలిసింది. దీంతో బాధితురాలి తల్లి సోమవారం అశ్వారావుపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు పోక్సో చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బాధితురాలికి వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు నిందితుడిని పట్టుకునేందుకు చర్యలు చేపట్టినట్లు సమాచారం.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి



**చిగురుమామిడి మండల రిపోర్టర్ మీడియా టుడే , జూలై 20**

హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని 17 వార్డుకు చెందిన రామక మహేశ్వరి (55) కరీంనగర్ సన్ డ్రయిజ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బ్రెయిన్ స్ట్రోక్తొ 4 రోజుల క్రితం అనారోగ్యంతో బాదపడుతూ మరణించిన విషయం తెలిసి కుటుంబ సభ్యులను సిపిఐ సీనీయర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పరమార్శించి సంతాపం సానుభూతి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ జాగీర్ సత్యనారాయణ, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనగాం రాజ్ కుమార్, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ తోపాటు రామక శ్రీనివాస శర్మ,వారి కుటుంబ సభ్యులు రామాక పుజా మణికంఠ శర్మ,రామక శ్రీకణ్య,రామకశేశారాణి,రామక లక్ష్మి శంకరయ్య శర్మ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయ నగర్‌లో ఇళ్ల కూల్చివేత తాత్కాలికంగా నిలిపివేత..

## బాధితులకు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ భరోసా

**కుత్బుల్లాపూర్ ప్రతినిధి.. మీడియా టుడే జూలై 20**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సాయిబాబా నగర్ డివిజన్‌లోని శివాలయ నగర్, సర్వే నంబర్ 49లో నివసిస్తున్న నిరుపేదల ఇళ్లను రెవెన్యూ అధికారులు అక్రమ నిర్మాణాల ంటూ కూల్చివేస్తున్నారన్న సమాచారంతో స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా కూల్చివేత పనులు చేపడుతున్న స్థానిక డిప్యూటీ తాసిల్దార్ సుధాకర్ గారూ మరియు ఇతర రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులతో ఆయన మాట్లాడి, నిర్మాణాల కూల్చివేతను తాత్కాలికంగా నిలిపివేయాలని కోరారు. అలాగే జిల్లా కలెక్టర్ మనో చౌదరితో మాట్లాడి బాధితుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.దీంతో రెవెన్యూ అధికారులు కూల్చివేత చర్యలను తాత్కాలికంగా నిలిపివేసి వెనుదిరిగారు. బస్తీవాసులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కు తమ సమస్యపై స్పందించి అండగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు....

# అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

## ప్రిన్సిపాల్ జై కిషన్ ఓజ

**మంథని, జూలై 20 (మీడియా టుడే)**

మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జై కిషన్ ఓజ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీలు బాటనీ-1, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్-1, ఇంగ్లీష్-1, మ్యాథమెటిక్స్-1, ఫిజిక్స్-1, పొలిటికల్ సైన్స్-1, తెలుగు-1, జువాలజీ-1 చొప్పున ఖాళీలు ఉన్నట్లు ఆయన తెలిపారు. సంబంధిత సబ్జెక్టుల్లో కనీసం 55 శాతం మార్కులతో పీజీ ఉత్తీర్ణతతో పాటు నెట్/సెట్/పీహెచ్‌డీ అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తులను జూలై 22, 2026 బుధవారం సాయంత్రం 4 గంటలలోపు మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.ఇంటర్వ్యూలు జూలై 23, 2026 గురువారం ఉదయం 10 గంటల నుంచి పెద్దపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

# మునగాల యస్ ఐ ని ఘనంగా సన్మానించిన నర్సింహా పురం గ్రామ పంచాయతీ పాలక వర్గం



**మునగాల జులై 20 (మీడియా టుడే) రిపోర్టర్**

ఇటీవల నూతనంగా మునగాల మండల యస్ ఐ గా పదవి బాధ్యతలు స్వీకరించిన. సంజీవ రెడ్డి ని నర్సింహాపురం గ్రామ పంచాయతీ సర్పంచి డాక్టర్ వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రెడ్డబోయిన ప్రశాంత్,వార్డ్ సభ్యులు షేక్ అజీజ్ మియా,పచ్చిపాల నరేష్, వీరబోయిన నరేష్, గ్రామ పెద్దలు రేవూరి బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ నినో ప్రభావంలో ప్రత్యామ్నాయ కార్యాచరణపై సుదీర్ఘ సమీక్ష

## ప్రతీకూల పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల సాగు ఎంతో ఉత్తమం

### ప్రభుత్వ ప్రధాన సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి హితవు -పాల్గొన్న ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు



**నిజామాబాదు జులై 20 (మీడియా టుడే ప్రతినిధి):**

సూపర్ ఎల్ నినో కారణంగా వర్షాభావ పరిస్థితులు నెలకొని ఉన్న ప్రస్తుత ప్రతీకూల పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల సాగు ఎంతో శ్రేయస్కరమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి హితవు పలికారు. ఈ మేరకు గ్రామగ్రామాన క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావ తీవ్రతను తగ్గించేందుకు రూపొందించిన ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై సోమవారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సమీక్ష సమావేశం ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ఎమ్మెల్సీ బి.మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు భూపతి రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, పైడి రాకేశ్ రెడ్డి, తోట లక్ష్మీకాంత్ రావు, రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిక్ అన్సారి, నగర మేయర్ కే.ఉమారాణి, ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్, రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు ఇలా త్రిపాఠి, ఆశిష్ సంగ్వాన్, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఎస్పీ రాజేష్ చంద్ర, వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఉద్యానవన, ఆర్.డబ్ల్యు.ఎస్, భూగర్భ జలాలు, విద్యుత్ తదితర శాఖల అధికారులు, ఆదర్శ రైతులు పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లాలోని శ్రీరాంసాగర్, నిజాంసాగర్, కౌలాస్ నాల, పోచారం, సింగీతం, కల్యాణి, రామడుగు, అలీసాగర్, మంచిప్ప, మాసాని తదితర ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, భూగర్భ జలాల స్థితి, తాగునీటి సరఫరా తీరుతెన్నులు, ప్రత్యామ్నాయ పంటల సాగు, ఆరుతడి పంటలకు అందిస్తున్న ప్రోత్సాహం, విద్యుత్ డిమాండ్ - సరఫరా తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్రంగా చర్చించారు. తక్కువ నీటితో ఏయే పంటలను సాగు చేయవచ్చు, ప్రస్తుత పరిస్థితుల్లో ఎలాంటి పంటలు వేయవచ్చు అనే విషయాలను వ్యవసాయ శాత్రవేత్తలతో పాటు, ఆదర్శ రైతులు తమ అనుభవపూర్వక అంశాలను వివరించారు. ఎల్ నినో నేపథ్యంలో చేపట్టనున్న ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళిక గురించి కలెక్టర్లు ఇలా త్రిపాఠి, ఆశిష్ సంగ్వాన్ లు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ,ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులకు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తోందని తెలిపారు. రైతు బాగుంటేనే సమాజంలోని అన్ని వర్గాల వారు బాగుంటారని, అందుకే ప్రస్తుత పరిస్థితులను రైతులు సమర్ధవంతంగా ఎదుర్కొనేలా వారికి అధికార యంత్రాంగం యావత్తు తోడ్పాటును అందిస్తూ అండగా నిలిచేలా ప్రభుత్వం అన్ని ఉమ్మడి జిల్లాలలో ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై ఉన్నత స్థాయిలో సమీక్షలు ఏర్పాటు చేయించిందని తెలిపారు. ప్రభుత్వ అభిమతానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి ఎల్ నినో ప్రభావాన్ని సమర్ధవంతంగా ఎదుర్కోవాలని సూచించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను పరిరక్షిస్తూ, తాగునీటి అవసరాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, రైతులను ఆరుతడి పంటల సాగు వైపు ప్రోత్సహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. తక్కువ నీటితో సాగయ్యే ఆయిల్‌పామ్, కందులు, నువ్వులు, వేరుశనగ, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, కూరగాయలు, ఉద్యాన పంటల సాగును చేపట్టేలా అవగాహన కల్పించాలని సూచించారు. తీగజాతి, పందిరి కూరగాయల సాగుకు, పాడి పెంపకానికి ప్రభుత్వం నుండి రాయితీ ఇప్పించేలా కృషి చేస్తామన్నారు. అదేవిధంగా ఈ పంటలను కోతులు, అడవి పందులు వంటి వాటి బెడద నుండి కాపాడుకునేందుకు వీలుగా సోలార్ ఫెన్సింగ్ కోసం సబ్సిడీ అందించేలా చొరవ చూపుతామని అన్నారు. కోతులు, అటవీ జంతువులు జనావాసాలలోకి రాకుండా అటవీ ప్రాంతాల్లో విరివిగా పండ్ల మొక్కలు నాటాలని, వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అయితే ఉమ్మడి జిల్లాలోని జలాశయాల్లో ఆశించిన స్థాయిలో నీటి నిల్వలు లేవని, భూగర్భ జలాలు రోజురోజుకూ గణనీయంగా తగ్గుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి రైతుకు భూగర్భ జలాల పరిస్థితి, సాగునీటి లభ్యత, ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు, వర్షాభావ పరిస్థితులపై స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు. ఎక్కడ కూడా తాగునీటి కొరత తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని, చుక్క నీరు కూడా వృధా కాకుండా ప్రజల్లో చైతన్యం పెంపొందించాలని అన్నారు. శాసన మండలి సభ్యులు బి.మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ఎల్ నినో పరిస్థితులు కొత్త కాకపోయినప్పటికీ, దాని ప్రభావం బారి నుండి రైతులను, ప్రజలను కాపాడేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఇప్పటికే 45 శాతం లోటు వర్షపాతం నెలకొని ఉన్నందున ప్రతీకూల పరిస్తుతులను అధిగమించేందుకు చేపట్టాల్సిన చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను కార్యోన్ముఖులను చేశారు. ప్రస్తుత తరుణంలో పంటల వైవిధ్యం పాటించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని హితవు పలికారు. పరిస్థితులకు అనుగుణంగా పంట విధానాలలో మార్పులు చేయాలని, వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్, కూరగాయలు, ఆరుతడి పంటల సాగు చేపడితే అధిక లాభాలు పొందవచ్చని సూచించారు. ఇదివరకటి తరహాలో ఉమ్మడి జిల్లాలో చెరకు పంటను ప్రోత్సహించే దిశగా, ఎన్.సీ.ఎస్.ఎఫ్ ఇతర చక్కర పరిశ్రమల పునరుద్ధరణ విషయమై దృష్టిని కేంద్రీకరిస్తామని అన్నారు. ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్, రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా మాట్లాడుతూ, ప్రకృతి వైపరీత్యాలను నిలువరించే శక్తి ఎవరికీ ఉండదని, అయితే ముందస్తుగానే అప్రమత్తమై ప్రత్యామ్నాయ కార్యాచరణను చేపడితే చాలా వరకు విపత్తు ద్వారా చేకూరే నష్టం నుండి బయటపడగల్గుతామని అన్నారు. ఈ దిశగా ప్రభుత్వం అన్ని జిల్లాలలో ప్రత్యామ్నాయ కార్యాచరణ అమలుకై విస్తృత స్థాయిలో కృషి చేస్తోందని అన్నారు. వర్షాభావం వల్ల నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రస్తుత తరుణంలో పంటల మార్పిడి వైపు దృష్టి సారించాలని రైతులకు సూచించారు. ఉమ్మడి జిల్లాలో ఆదర్శ రైతులు ఉన్నారని, ప్రతీకూల పరిస్థితులను ఎదుర్కోవడంలోనూ వారు సమర్థులేనని అన్నారు. ఇప్పటికే 72 శాతం విస్తీర్ణంలో పంటలు విత్తుకున్నారని, అయితే మిగితా 28 శాతం విస్తీర్ణంలో ఆరుతడి పంటలు వేయాలని హితవు పలికారు. ఈ మేరకు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. శాఖల వారీగా ప్రత్యామ్నాయ ప్రణాళిక రూపొందించడమే కాకుండా, దానిని పకడ్బందీగా అమలు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. భూగర్భ జలాలను పెంపొందించేందుకు సోక్ పిట్స్, వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ పెద్ద ఎత్తున నిర్మించేలా చూడాలన్నారు. నిజామాబాద్ కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఇప్పటికే అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశామని అన్నారు. పంటల మార్పిడి, ఆరుతడి పంటల సాగుపై రైతు వేదికల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. వరికి ప్రత్యామ్నాయంగా తక్కువ నీటి వనరులతో అధిక ఆదాయాన్ని అందించే పంటలను సాగు చేసేలా రైతులను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. అదేవిధంగా ఎక్కడ కూడా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేశామని, అవసరమైన చోట యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకునేలా అధికారులను సన్నద్ధం చేశామని అన్నారు. కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, ప్రతీకూల పరిస్థితుల నేపథ్యంలో ఉద్యానవన పంటల సాగు వైపు దృష్టిని కేంద్రీకరిస్తే ఎంతో ప్రయోజనమని అన్నారు. కూరగాయలు, పప్పుదినుసులు, ఆయిల్ పామ్ వంటి పంటల సాగుకు ముందుకు రావాలని రైతులకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఆయిల్ పామ్ సాగు వల్ల తక్కువ నీటి వసతి, సులభమైన యాజమాన్య పద్ధతులతో దీర్ఘకాలం పాటు అధిక మొత్తం ఆదాయం పొందవచ్చని సూచించారు. అంతర పంటలను సాగు చేసుకునే వెసులుబాటు ఉందని, ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున రాయితీ అందిస్తోందని గుర్తు చేశారు. ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, టి.లక్ష్మీకాంత్ రావు, పైడి రాకేశ్ రెడ్డిలు మాట్లాడుతూ, తమ నియోజకవర్గాలలో నెలకొన్న పరిస్థితుల గురించి ప్రస్తావిస్తూ, ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలపై సూచనలు చేశారు. రైతులకు ఫసల్ బీమా వర్తించేలా చూడాలని, సబ్సిడీపై విత్తనాలు, డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యాలు కల్పించాలని, తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా భూగర్భ జలాలను పెంపొందించాల్సిన ఆవశ్యకతపై తెలంగాణ జలసిరి పేరిట రూపొందించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్ పర్సన్ డాక్టర్ కవితా రెడ్డి, నుడా చైర్మన్ కేశ వేణు, అదనపు కలెక్టర్లు వి.భుజంగరావు, వెక్టర్, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీ.ఆర్.ఓ గీత, ఉమ్మడి జిల్లాకు చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జూనియర్ కాలేజ్ ..ప్రిన్సిపల్ గా కొనసాగిస్తున్న ..టీ. దిలీప్ కుమార్ వెంటనే బదిలీ చేయాలని

## తెలంగాణ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ టిఆర్ఈఐఎస్‌సెక్రెటరీకి విజ్ఞప్తి

**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే జూలై 20:**

కొడకండ్ల మండలంలో తెలంగాణ టిజిఆర్ఎస్ జె సి రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ గా కొనసాగింపబడుతున్న దిలీప్ కుమార్ ను వెంటనే అక్కడి నుండి బదిలీ చేయాలని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవికుమార్ రాష్ట్ర విద్యాశాఖకు విజ్ఞప్తి చేశారు గతంలో రెండు సార్లు జనగామ జిల్లా కలెక్టర్ కు విన్నపించిన ఫలితం లేదన్నారు...రాష్ట్ర ముఖ్యమంత్రి వద్ద ఉన్న విద్యాశాఖ రాష్ట్రంలో ఎంతో వేగంగా విద్యాశాఖ పరుగులు తీస్తున్న.... సమయంలో ఈ విషయాన్ని గమనించకపోవడం శోచనీయం ..గత ప్రభుత్వము చేసిన తప్పిదాలు ఈ ప్రభుత్వం కూడా చేస్తున్నది అనడానికి ఇది నిదర్శనం... గత ప్రభుత్వంలో డిప్టేషన్ మీద 14...11.2022. నాడు టీజీఆర్జెసి రెసిడెన్షియల్ బాలికల స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ కి ప్రిన్సిపాల్ గా వచ్చిన .టీ .దిలీప్ కుమార్ ను ఇంతవరకు అక్కడనే ఉంచడం ఆశ్చర్యం కలగజేస్తుంది 2022లో డిప్యూటేషన్ మీద వచ్చిన ప్రిన్సిపల్ నాలుగు సంవత్సరాలు గడుస్తున్న బాలికల స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలోలో ఉన్న అతనిని ఇంతవరకు మార్చకపోవడమో. శో చనీయం .బాలికల రెసిడెన్స్ లో ఉండవలసిన మహిళ.. ప్రిన్సిపల్ గా.. బదులు.. మేల్ ప్రిన్సిపల్ గా ఉండడం వలన వారి సమస్యను వారి బాధలను వారి ఇబ్బందులను చెప్పుకోవలసిన బాలికలు చెప్పలేక ఇబ్బందులు పడుతున్నట్టుగా... జిల్లా అధికారులు గానీ విద్యాశాఖ అధికారులు గాని పట్టించుకోకపోవడం ఎంతవరకు కరెక్ట్ అని అన్నారు అసలు బాలికల రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో ఉండవలసిన( మహిళా) ప్రిన్సిపల్ ను ఎందుకు ఏర్పాటు చేయలేకపోతున్నారనేదే ప్రశ్న... నాలుగు సంవత్సరాలు గడుస్తున్న.. డిప్టేషన్ మీద వచ్చిన (మేల్) ప్రిన్సిపాల్ ను బాలికల వద్ద ఉంచడము కరెక్టే కాదు అని నిలదీశారు అలాగైతే అనేక అరాచకమైన దుష్కర్యాలు జరిగే ప్రమాదం ఉందని వెంటనే. ప్రభుత్వం. బాలికల స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలు ఉన్న ప్రిన్సిపాల్ ను తక్షణమే బదిలీ చేసి అందులో ఉన్న మేల్ ఫ్యాకల్టీ కూడా



బదిలీ చేసి మొత్తం ఫిమేల్ ఫ్యాకల్టీ తో పాటు ఫిమేల్ (మహిళ) ప్రిన్సిపాల్ ఏర్పాటు. చేయాలని ..బాలికల రెసిడెంట్ స్కూల్ అండ్ జూనియర్ లో ఏ దుష్కార్యం జరిగిన ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని.. తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవికుమార్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# వర్షపు నీటి చుక్కను భద్రపరచడం ప్రతి ఒక్కరి బాధ్యత

## మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది



**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్ జులై 18**

వర్షపు నీటి సంరక్షణ ద్వారా భూగర్భ జలాలను పరిరక్షించ డంతో పాటు భావితరాలకు నీటి భద్రత కల్పించవచ్చని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. నీటి సంరక్షణపై చిన్నారుల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పునకు దోహదపడతాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "క్యాచ్ ది రైన్ -- సేవ్ వాటర్" అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం సూర్యాపేటలోని జీఆర్ వివేకావాణి పాఠశాలలో వర్షపు నీటి సంరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు చిత్రలేఖన (డ్రాయింగ్), ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. హనుమంత రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మొరిశెట్టి నివేదిత లక్షాది మాట్లాడుతూ, వర్షాకాలంలో కురిసే ప్రతి చుక్క నీటిని సద్వినియోగం చేసుకోవడం నేటి అవసరమని అన్నారు. ప్రతి ఇంటి వద్ద, విద్యాసంస్థల్లో, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో వర్షపు నీటిని ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసి వర్షపు నీటిని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమం లో వార్డు కౌన్సిలర్ లు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, నాగుల వాసు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ హాస్టల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

## సిపిఎం నేతల డిమాండ్.బి



**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ జూలై 20**

చిన్నంబావి:- ఎస్సీ హాస్టల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సిపిఎం చిన్నంబావి మండల నేతలు డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని కొప్పునూరు ఎస్సి హాస్టల్లో సందర్శించి,విద్యార్థులతో సిపిఎం నేతలు మాట్లాడటం జరిగింది.బిఈ సందర్భంగా సిపిఎం పార్టీ నేతలు ఎం.ఆది,బి.కుమార్ మాట్లాడుతూ... హాస్టల్ ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి నోచుకోలేదని అన్నారు. నేటికీ యూనిఫామ్స్,నోట్ బుక్స్ అందలేదు. ప్రభుత్వం హాస్టల్లో నెలకు ఒకసారి విద్యార్థులకు మెడికల్ చెకప్ నిర్వహించాలని ఉన్న నేటికీ విద్యార్థులకు హెల్త్ క్యాంపులు నిర్వహించకపోవడం సిగ్గుచేటు అన్నారు. విద్యార్థులకు ఆట వస్తువులు ఏర్పాటుచేసి, ట్యూటర్ ను నియమించాలని అన్నారు.ఇన్వేటర్,స్వీపర్, నైట్ వాచ్ మెన్ ను,మూత్రశాలలు,మరుగుదొడ్ల కు లైట్స్ ఏర్పాటు చేయాలని, గత సంవత్సరం నవంబర్ నుంచి నేటికి విద్యార్థులకు అందాల్సిన కాస్మొటిక్ చార్జీలు అందకపోవడం ఏంటని ప్రశ్నించారు.తక్షణమే హాస్టల్ సమస్యలు పరిష్కరించే విధంగా ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఉండాలని వారు డిమాండ్ చేశారు.హాస్టల్ సందర్శించిన వారిలో సిపిఎం పార్టీ నేతలు బాలస్వామి,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ రాయితీ మాయాజాలం జర్నలిస్టుల జేబులకు చిల్లు !

**కుత్బుల్లాపూర్ ప్రతినిధి మీడియా టుడే జూలై 20**

1/3 రాయితీకి మంగళం.. సగం ధరకంటే ఎక్కువే వసూలుఎక్స్‌ప్రెస్‌లో 55శాతం, ఎలక్ట్రిక్ బస్సుల్లో 60శాతం బాదుడుబస్సు పాస్‌లో ఒకటి.. టికెట్ మిషన్‌లో మరొకటి ! సాఫ్ట్‌వేర్ సాకుతో అదనపు వసూళ్లు.. బెంబేలెత్తుతున్న విలేకరులు ప్రజా సమస్యల పరిష్కారం కోసం, సమాజ హితం కోసం అహర్నిశలు శ్రమించే జర్నలిస్టులకి ఆర్టీసీ షాక్ ఇస్తోంది. జర్నలిస్టులకు ఇచ్చే ప్రయాణ రాయితీల్లో నిశ్శబ్దంగా కోత విధిస్తూ, వారిపై అదనపు భారాలు మోపుతోంది. గతంలో అమలైన 1/3 (మూడో వంతు) రాయితీని కాగితాలకే పరిమితం చేస్తూ, క్షేత్రస్థాయిలో సగం కంటే ఎక్కువ ధరను వసూలు చేస్తుండటంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్టేట్ అక్రిడిటేషన్ నిబంధనల ప్రకారం జర్నలిస్టులకు టికెట్ ధరలో కేవలం 33 నుండి 35 శాతం మాత్రమే వసూలు చేయాలి. కానీ, ప్రస్తుతం ఆర్టీసీ దాదాపు 50 శాతం (1/2 ధర) కంటే ఎక్కువే వసూలు చేస్తోంది. బస్సు పాస్‌ల మీద స్పష్టంగా 1/3 రాయితీ అని ముద్రిస్తున్న అధికారులు, టికెట్ ఇష్యూయింగ్ మిషన్లలో (టిమ్స్) మాత్రం ఆ మేరకు సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేయకపోవడమే ఈ దోపిడీకి కారణమని తెలుస్తోంది.

**ఎక్స్‌ప్రెస్, ఎలక్ట్రిక్ బస్సుల్లో చుక్కలు.**

సాధారణ పల్లె వెలుగు బస్సుల కంటే ఎక్స్‌ప్రెస్, ఎలక్ట్రిక్ సర్వీసుల్లో జర్నలిస్టులకు రాయితీ భారం భారంగా మారింది. ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో వీటిలో జర్నలిస్టుల నుంచి ఏకంగా 53 శాతం నుండి 55 శాతం వరకు టికెట్ ధర వసూలు చేస్తున్నారు. అంటే రాయితీ 50 శాతం కూడా ఉండటం లేదు. ఎలక్ట్రిక్ బస్సుల్లో పర్యావరణ హితం పేరిట వచ్చిన ఈ బస్సుల్లో జర్నలిస్టులకు అసలైన షాక్ తగులుతోంది. ఇక్కడ ఏకంగా 60 శాతం ధర వసూలు చేస్తూ, కేవలం 40 శాతం రాయితీతోనే సరిపెడుతున్నారు.

**కండక్టర్లతో వాగ్వివాదాలు.. మిషన్లదే తప్పు!**

బస్సుల్లో రాయితీపై కండక్టర్లను ప్రశ్నిస్తే.. మేమేం చేయలేం.. మిషన్లలో (టిమ్స్) ఫీడింగ్ ఎలా ఉంటే అలాగే టికెట్ వస్తుందని వారు చేతులెత్తేస్తున్నారు. రాయితీ లెక్కల్లో స్పష్టత లేకపోవడంతో నిరంతరం జర్నలిస్టులకు, కండక్టర్లకు మధ్య వాగ్వివాదాలు చోటుచేసుకుంటున్నాయి. దూరాన్ని బట్టి లెక్కించాల్సిన రాయితీలు అస్తవ్యస్తంగా మారుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వార్తల సేకరణ కోసం జిల్లా కేంద్రాలకు, ఇతర పట్టణాలకు నిరంతరం ప్రయాణించే విలేకరులకు ఈ టికెట్ భారం గుదిబండగా మారింది. అతి తక్కువ జీతాలతో పని చేసే జర్నలిస్టులు, తమ సంపాదనలో





ఎక్కువ భాగం ప్రయాణాలకే వెచ్చించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**జర్నలిస్టు సంఘాల డిమాండ్..**

ఆర్టీసీ యాజమాన్యం తక్షణమే స్పందించి అన్ని రకాల బస్సుల్లో (ఎక్స్‌ప్రెస్, ఎలక్ట్రిక్ సహా) పాత పద్ధతిలో మూడోవంతు రాయితీని పక్కాగా అమలు చేయాలని జర్నలిస్టులు, జర్నలిస్టు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. యూజర్ చార్జీల నుంచి జర్నలిస్టులకు మినహాయింపు ఇవ్వాలని, టికెట్ మిషన్లలో సాఫ్ట్‌వేర్ లోపాలను సరిదిద్దాలని కోరుతున్నాయి. ప్రభుత్వ పెద్దలు స్పందించి ఈ రాయితీ కోతకు అడ్డుకట్ట వేయాలని జర్నలిస్టులు కోరుతున్నారు.

# "సర్" ప్రక్రియ మనందరి బాధ్యత..!

## పార్టీ శ్రేణులకు నర్సారెడ్డి భూపతిరెడ్డి పిలుపు



**కుత్బుల్లాపూర్ ప్రతినిధి మీడియా టుడే జూలై 20**

సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలను అమలు చేయాలి కాంగ్రెస్ శ్రేణులంతా క్షేత్ర స్థాయిలో పని చేయాలి సీఎం రేవంత్ రెడ్డి , టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బౌరంపేట్ డివిజన్ (295) కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు అర్కల విజయ్ గౌడ్ ఆధ్వర్యంలో డివిజన్ కో ఆర్డినేటర్లు, బూత్ కో ఆర్డినేటర్లతో నిర్వహించిన "సర్ (ూ×=)" ప్రత్యేక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న లిమాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు జాబితా తొలగించకుండా చూడాలని పేర్కొన్నారు. బీఎల్ఓలతో పార్టీ బీఎల్ఏలు సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగేలా నాయకులు చూడాలని సూచించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=) ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ఓటర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా ఓటర్ల జాబితా నుంచి తొలగిపోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎస్ఐఆర్ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం ఉండొద్దన్నారు. కాంగ్రెస్ శ్రేణులు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ూ×= పై అవగాహన సమావేశాలు నిర్వహించి, ఓటర్లకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ూ×= ప్రక్రియను అత్యంత కీలక అంశంగా పరిగణించిందన్నారు. ూ×= ప్రక్రియ తుది దశలో ఉందన్నారు. అత్యంత కీలకమన్నారు. ఓటర్ల.ఎన్యూమరేషన్ ఫారాలను తీసుకుని ఆన్ లైన్.చేసేంతవరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నర్సారెడ్డి వీరారెడ్డి ,జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సదానందం,నర్సారెడ్డి బాల్ రెడ్డి,బేంబడి హనుమంత్ రెడ్డి,వెంకట్ రెడ్డి,శామీర్పేట్ ప్రకాష్ రావు, పోచి మహేష్,మన్నే కుమార్,యాదగిరి,సాల్మన్ రాజు, పోచంపల్లి బాలరాజు,బైండ్ల దయానంద్,కోటేశ్వరరావు, , వెంకట్ రెడ్డి, రాజు, మధులత రెడ్డి, షరీఫ్, రజియా, కమలమ్మ పాల్గొన్నారు.

# చిల్లర్గిలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించిన డీఎస్పీ విఠల్ రెడ్డి

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం జూలై 20**

బాన్సువాడ సబ్ డివిజన్ డీఎస్పీ విఠల్ రెడ్డి పిట్లం మండలం చిల్లర్గి గ్రామాన్ని సందర్శించి గ్రామస్థులతో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు సైబర్ నేరాల నివారణ, సీసీ కెమెరాల ప్రాధాన్యత, రోడ్డు ప్రమాదాల నివారణ, హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలు, గంజాయి వంటి మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు.సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఓటీపీ, బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం పిన్ వంటి గోప్యమైన సమాచారాన్ని ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు నేరాల నియంత్రణకు ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు.యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గంజాయి విక్రయం లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు అందించాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, తద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులతో సమన్వయంగా పనిచేయాలని, ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని డీఎస్పీ విఠల్ రెడ్డి




విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గ్రామస్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ జాప్యంపై గళమెత్తిన జర్నలిస్టులు

## నేడు చలో కలెక్టరేట్' కు టీయూడబ్ల్యూజే హెచ్-143 పిలుపు.

### జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా..



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 20**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే హెచ్-143) ఉద్యమ కార్యాచరణను మరింత వేగవంతం చేసింది. జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడంలో జరుగుతున్న జాప్యంపై నిరసన వ్యక్తం చేస్తూ మంగళవారం ఉదయం 10:30 గంటలకు జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించే "చలో కలెక్టరేట్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం ఇల్లంతకుంట మండల ప్రెస్ క్లబ్‌లో పిలుపు నిచ్చారు అనంతరం టీయూడబ్ల్యూజే హెచ్-143 సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఇల్లంతకుంట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా పాల్గొని సభ్యత్వాలను నమోదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు

# ఏలినో తుఫాను ప్రభావంతో రైతులు ఆరుతడి పంటలు వేయాలని దూషించిన ఏవో : అంజనీదేవి

**మీడియా టుడే వలిగొండ జూలై : 20**





యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని గొల్లెపల్లి నా తాళ్ల గూడెం వెల్వర్తి అరూర్ గ్రామాలలో సోమవారం రోజు ప్రస్తుత ఎలినో వలన వాతావరణ పరిస్థితుల అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు మండల వ్యవసాయ అధికారి అంజనీ దేవి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎలినో ప్రభావం ఆగష్టు, సెప్టెంబర్ మాసంలో తీవ్రంగా ఉంటాయని, అధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశం ఉన్నందున వర్షాలు కూడా పడే అవకాశం లేనందున భూగర్భ జలాలు అడుగంటే అవకాశం ఉన్నందున వరి వరి పంట సాగు చేసే రైతులు ఇతర ఆరు తడి పంటలు వేసుకోవాలని సూచించడం జరిగినది. ఒక ఎకరం వరి పండించే నీటితో ఇతర పంటలు 5 నుండి 6 ఎకరాలు వంటలు పండించవచ్చని రైతులకు తెలిపారు. కావున రైతులు వరి వేసి నష్టపోవద్దని చెప్పారు, రైతులు కందులు , పేసర్లు , కూరగాయలు ఆయిల్ ఫామ్ సాగుకు మొగ్గు చూపాలని చెప్పడం జరిగినది . ఈ కార్యక్రమం లో ఏఇఓ శృతి, పంచాయతీ సెక్రటరీ అనూష రైతులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయిలో మెరిసిన మర్కుక్ వాలీబాల్ క్రీడాకారులు

## క్రీడాకారులను సన్మానించిన బిజెపి మండల అధ్యక్షుడు సాయి రెడ్డి రామ్ రెడ్డి

**మర్కుక్ జూలై 20 మీడియా టుడే**



సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఇషా ఫౌండేషన్ నిర్వహించిన గ్రామోత్సవం జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించారు. అందులో భాగంగా మార్కుక్ వాలీబాల్ టీం మొదటి మరియు మూడవ స్థానంలో నిలిచింది. విషయం తెలుసుకున్న మర్కుక్ మండల బిజెపి అధ్యక్షుడు సాయి రెడ్డి రామిరెడ్డి క్రీడాకారులకు శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ ఈ విజయంతో పొంగిపోకుండా మరింత కష్టపడి నైపుణ్యాలు నేర్చుకొని రాష్ట్ర ,జాతీయ స్థాయిలో రాణించాలని క్రీడాకారులను కోరారు అందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తారని తెలియజేశారు.వారితోపాటు నాయకులు ములుగు రాజు,సంతోష్ కుమార్,సంజీవ్ రెడ్డి, కిషోర్ రెడ్డి, బాలకృష్ణ, సంతోష్ గౌడ్, బాలరాజు,గణేష్, నరేష్,మురళి, కృష్ణమూర్తి,క్రీడాకారులు కుమార్,చింటూ,,మహేష్ భాస్కర్,వంశి, నవీన్,శ్రీపాల ",శ్రీకాంత్, రాకేష్,ప్రవీణ్,అంజి,గణేష్,కరుణాకర్,వెంకట్, సాయి , తదితరులు పాల్గొన్నారు.

# పాండురంగాశ్రమ ఉత్సవాలకు కలెక్టర్ కు ఆహ్వానం

**మర్కూక్ జూలై 20 (మీడియా టూ డే**



సిద్ధిపేట జిల్లా మర్కూక్ మండలం భావనందాపూర్ లో తెలంగాణ పండరీపురంగా పేరుగాంచిన శ్రీ పాండురంగాశ్రమ 95వ ఆషాడి ఉత్సవాల ఆహ్వాన పత్రికను జిల్లా కలెక్టర్ కే. హైమావతికి అందజేశారు.ఆశ్రమ నిర్వాహక వర్గ సభ్యులు అప్పాల భావానంద శర్మ భావానందపూర్ సర్పంచ్ నరిగే సత్యమ్మ రమేష్ పిఆర్ టి యు సిద్దిపేట జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి ఆదరాసుపల్లి శశిధర్ కలెక్టర్ ను కలిసిఆహ్వానించారు.తెలంగాణ ప్రాంతంలో భక్తోత్సవంగా జరుగుతున్న పాండురంగ ఆశ్రమ ఉత్సవాలకు తప్పనిసరిగా రావాలని నిర్వాహకులు కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉత్సవాలకు తప్పనిసరిగా విచ్చేసి స్వామివారి దర్శనం చేసుకుంటానని తెలిపారు.

# ప్రజావాణి పిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

## డి.ఆర్.ఓ ఏ.నిర్మల-ప్రజావానికి 116 ఫిర్యాదుల స్వీకరణ



**మహబూబ్‌నగర్. జూలై20(మీడియా టుడే):-**

ప్రజావాణిలో అర్జిదారుల నుండి వచ్చిన దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఏ.నిర్మల అధికారులకు ఆదేశించారు.సోమవారం ఎన్ .ఐ.సి వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఏ.నిర్మలా అర్జిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జిదారుల సమస్యలను సావధానంగా విన్నారు. ప్రతి సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని అర్జిదారులకు ఆమె భరోసా ఇచ్చారు.ఈ ప్రజావాణిలో మున్సిపల్, పంచాయతీరాజ్, జిల్లా సంక్షేమం, వ్యవసాయం, పౌరసరఫరాల శాఖ, భూ సర్వే రికార్డులు, గృహ నిర్మాణం, రోడ్డు రవాణా, పోలీస్, గిరిజన అభివృద్ధి శాఖ, విద్య, వైద్య ఆరోగ్యం తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 116 వినతులను అధికారులు స్వీకరించారు.

# చిన్నమారూర్ లిఫ్ట్ లో కాపర్ చోరీపై సమగ్రమైన విచారణ జరిపించినిందితులను అరెస్టు చేయాలి.బి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి జబ్బార్ డిమాండ్.



**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ జూలై 20**

చిన్నంబావి:- చిన్న మారూర్ లిఫ్టులో జరిగిన దొంగతనంపై ఆదివారం సాయంత్రం సిపిఎం బృందం సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి జబ్బర్ మాట్లాడుతూ...వేల ఎకరాల సాగుకు ఈ లిఫ్టుఉపయోగపడుతుందని ఇలాంటి కీలకమైన ప్రాజెక్టుకు వరుసగా దుండగులు లక్ష్యంగా చేసుకొని అనేకసార్లు దొంగిలిస్తున్నారంటే వీటిపై అధికారులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో అనేకసార్లు ఇలాంటి సంఘటనలు జరిగిన పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏంటని ప్రశ్నించారు. లిఫ్ట్ దగ్గర సీసీ కెమెరాలు, సెక్యూరిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జరిగిన సంఘటనపై ఉన్నతాధికారులతో వారు ఫోన్లో మాట్లాడారు. తక్షణమే దుండగులను గుర్తించి చర్యలుతీసుకోవాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.సందర్శించిన వారిలో సిపిఎం బృందం నేతలు ఎం.ఆది, కుమార్,దర్గా స్వామి,వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సెకండరీ గ్రేడ్ టీచర్లకు మండల స్థాయి ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం



**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ జూలై 20**
చిన్నంబావి మండలంలోని సెకండరీ గ్రేడ్ టీచర్లకు మూడు రోజుల మండల స్థాయి ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమాన్ని కోర్సు డైరెక్టర్ పీష్వా రాజేందర్ రావు తొలి పలుకులతో ప్రారంభించారు. ఈశిక్షణకార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్లుగాశివరాముడు, శివ శంకర్, రమేష్ బాబు, కరుణాకర్, అనిత, రేణుక గారు పాల్గొని ఎస్ జి టి ఉపాధ్యాయులకు సమగ్ర శిక్షణ అందిస్తున్నారు. ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయుల బోధనా నైపుణ్యాలు అభివృద్ధి చెందడంతో పాటు, విద్యార్థుల అభ్యాస ఫలితాలు మెరుగుపడతాయి అన్నారు.

# కష్టకాలంలో స్నేహానికి నిలువెత్తు నిదర్శనం

## సంతోష్ కుటుంబానికి రూ.45,400 ఆర్థిక సహాయం

**పినపాకజూలై 20(మీడియా టుడే ):**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం క్రాస్‌రోడ్డులో మానవత్వానికి, స్నేహానికి మరోసారి నిలువెత్తు నిదర్శనం కనిపించింది. ఇటీవల విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడిన శ్రీ బాలాజీ ఫ్లెక్స్ ప్రింటింగ్ షాప్ నిర్వాహకుడు సిరిగద్దె సంతోష్ ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే ఏడూళ్ళ బయ్యారం క్రాస్‌రోడ్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఇంటి యజమానులు, వ్యాపారులు, స్నేహితులు, దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆర్థిక సహాయ సేకరణ చేపట్టారు. అందరి సహకారంతో మొత్తం రూ. 45,400 సేకరించి, సంతోష్ వైద్య ఖర్చుల నిమిత్తం ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టకాలంలో మనలో ఒకరికి మనమంతా అండగా నిలవాలనే సంకల్పంతో ఈ సహాయ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఒక్కొక్కరి చిన్న సహాయం కలిసొచ్చి ఒక కుటుంబానికి పెద్ద భరోసాగా మారిందన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఇంటి యజమానికి, ప్రతి వ్యాపారికి, ప్రతి దాతకు, ప్రతి మిత్రుడికి ఏడూళ్ళ బయ్యారం క్రాస్‌రోడ్ కమిటీ కుర్రాళ్లు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సిరిగద్దె సంతోష్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని మళ్లీ అందరి మధ్యకు రావాలని ఆకాంక్షించారు.

# విద్యా వ్యవస్థని భ్రష్టు పట్టిస్తున్న ముఖ్యమంత్రి.

## మోడల్ స్కూల్లలో సౌకర్యాలు శూన్యం

## చ కేజీబీవీ ల పరిస్థితి దుర్భరం

**కోస్గి మీడియా టుడే జూలై 20 :**






సీఎం రేవంత్ రెడ్డి ఏ మొహం పెట్టుకుని ఈరోజు కోడంగల్కు వస్తున్నారని కోడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన గుండుమాల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ ను విధ్యార్థినీలు ఉండే హాస్టల్ గదులను పరిశీలించారు. పాఠశాలలో పరిశీలించారు. అనంతరం అక్కడే ఉన్న స్టోర్ రూం, ఇతర సౌకర్యాలపై ఆరా తీశారు. పాఠశాలలో విద్యార్థులకు తినే అన్నంలో పురుగులు వస్తున్నాయని, పాఠశాలలోని హస్టల్ లో విద్యార్థుల సంఖ్యకు తగిన వాష్ రూంలు లేవని అన్నారు. విద్యార్థులకు తినే అన్నంలో పురుగులు రావడంపై హాస్టల్ సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం పదేళ్ళు అధికారంలో ఉన్నప్పుడు విద్యారంగాన్ని ఉన్నత స్థాయిలో ఉంచితే ఇప్పుడు సియం విద్యాశాఖ మంత్రిగా ఉండి తన నియోజకవర్గంలోనే పాఠశాలలను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. నేడు కోడంగల్ నియోజకవర్గానికి వస్తున్న సియం రేవంత్ ఏం అభివృద్ధి చేశాడని ప్రజలకు చెప్తారని ప్రశ్నించారు. లగచర్ల రైతులను మోసం చేశానని చెప్తావా, నీ సోదరుడి అండదండలతో ఇసుక మాఫియాను నడిపిస్తూ కోట్లు దండుకుంటునామని చెప్తావా లేదా పాఠశాలలను మూసి వేసి విద్యా వ్యస్థను నిర్వీర్యం చేశానని చెప్పడానికి కోడంగల్కు వచ్చానని చెపావా అని ప్రశ్నించారు. అంతకుముందే పాఠశాలను తనిఖీ చేయడానికి వచ్చిన ఎడి శ్రీనివాస్ రెడ్డితో మాట్లాడారు. పాఠశాలలను పట్టించుకోకుండా గాలికి వదిలేశారా అని ప్రశ్నించారు. సియం నియోజకవర్గంలో విధ్యాశాఖ మంత్రి జిల్లాలోనే పాఠశాలల పరిస్థితి ఇలా ఉంటే రాష్ట్రంలో విధ్యా ఎలా ఉందో ఈ దృశ్యం అద్ద పడుతోందని అన్నారు. ఏడాది నుండి విధ్యార్థులకు ఎందుకని నాన్ వెజ్ అందించడం లేదని ప్రశ్నించగా సిబ్బంది సరైన సమాధానం ఇవ్వకపోవడంతో వారి తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలికల హాస్టల్ లోకి మగవాళ్ళనుఎందుకు రానిస్తున్నారని వార్డెన్ ను ప్రశ్నించగా ఆమె సమాధానాన్ని దాట వేశారు. సియం దృష్టికి తీసుకెళ్ళి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేలా చూడాలని ఎడి శ్రీనివాస రెడ్డిని కోరారు. కెజిబివిల్లో కూడా సదుపాయాలు సరిగ్గా లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం తరగతులను పరిశీలించి విధ్యార్థులతో మాట్లాడారు. మీకు ఏవైన సమస్యలు ఉన్నాయా, బోజనం సరిగ్గా పెడుతున్నారా అని అడగగా ఆదివారం వరకు భోజనంలో పురుగులు వచ్చాయని సోమవారం నుండి బియ్యం మార్చడంతో ఇప్పుడు సరిగ్గా ఉందని సమాధానం ఇచ్చారు. విధ్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ, ప్రభుత్వ బడులను బలహీన పరుస్తున్న సియం రేవంత్ రెడ్డి తన పదవికి రాజినామా చేసి తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మాజి ఎమ్మెల్యే హాస్టల్ లోకి వెళ్ళి పరిశీలిస్తాం అనగానే సిబ్బంది గేటు తెరవకపోవడంతో వీరారం గ్రామ మాజి సర్పంచ్ తిరుపతి, మాజి జడ్పిటిసి మహిపాల్, కోస్గి బారాస నేత వెంకట్ నర్సిములుహాస్టల్ సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ తప్పులను దాచి పెట్టడానికి మమ్మల్ని లోపలికి రానివ్వరా అంటూ ప్రశ్నించారు. బాలికల హాస్టల్ అన్న విశయం తమకు తెలుసు అని, వారంతా పాఠశాలలో ఉన్నప్పుడు గదులు చూపించడానికి మీకు ఇబ్బంది ఎందుకని వారి తీరుపై ఆగ్రహం వ్యక్తం చెయ్యగా కాసేపు ఉద్రిక్తత ఏర్పడడంతో నలుగురిని లోపలికి పంపించగా గులాభి శ్రేణులు శాంతించారు. అనంతరం అక్కడే ఉన్న మీడియాను కూడా హాస్టల్ సిబ్బంది లోపలికి అనుమతించకపోవడంతో మీడియా ప్రతినిధులు వారి తీరు పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రవి గౌడ్, జగన్ రెడ్డి, విజయ్, మల్లేష్, శరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌కు ప్రజావానిలో, జగిత్యాల మున్సిపల్ కమీషనర్ పైన పిర్యాదు

### నిద్రలో ఉన్న జగిత్యాల మున్సిపాలిటీ

### అక్రమ కట్టడాల పైన 5 రోజులు గడిచిన చర్యలు తీసుకొని మున్సిపల్ సిబ్బంది

**జగిత్యాల మీడియా టుడే- జూలై 20**
జగిత్యాల 12 వ వార్డులో, గత 30 సంవత్సరాల క్రితం, భవిష్యత్తు తరాలను ముందుగా అలోచించి, హౌసింగ్ బోర్డులో 60 ఫీట్ల రోడ్లు నిర్మించితే, మున్సిపల్ వారు,ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా పర్మిషన్ ఇచ్చి, 60 ఫీట్ల రోడ్డు పైన అక్రమ నిర్మాణాలు చేపట్టి, రోడ్డు పై పిల్లర్లు వేసిన ఎలాంటి చర్యలు తీసుకోవడము లేదు, సెట్ బ్యాక్ లేకుండా,రోడ్లపైన నిర్మాణాలు చేసిన విషయములో తేది 15.07.2026 రోజున జగిత్యాల మున్సిపల్ కమిషనర్ ను పంతం లష్మినారాయణ,కలిసి, అక్రమ నిర్మాణంల గురించి దరఖస్తు ఇచ్చినా, నేటి వరకు ఎలాంటి చర్యలు, తీసుకొనందున, ఈరోజు ప్రజావానిలో జిల్లా కలెక్టరేకు, జగిత్యాల మున్సిపల్ కమీషనర్ పై చర్యలు తీసుకొని, భవిష్యత్ తరాలకు, అలోచించి, హౌసింగ్ బోర్డు నిర్మించిన 60 ఫీట్ల రోడ్లు అక్రమనకు గురికాకుండా, చూడాలాని, ఇప్పటికైనా సెట్ బ్యాక్, పెట్టాలని, రోడ్డుపైన నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను ఆపాలని, ప్రజావానిలో 12 వ వార్డ్ కు చెందిన,సీనియర్ సీటిజెన్ పంతం లష్మినారాయణ, మున్సిపల్ కమీషనర్ పైన కలెక్టరేకు ధరఖాస్తు ఇచ్చినారు. దీనిపైన ప్రజలలో జగిత్యాల మున్సిపల్ పైన విభిన్న రకాలుగా మాట్లాడు కొనుచున్నారు





# కొంపల్లి మున్సిపాలిటీ సమస్యలపై ప్రత్యేక దృష్టి

## సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ జి.సృజన



**కుత్బుల్లాపూర్.మిడియా టుడేజులై.20**
288 కొంపల్లి డివిజన్ లో నెలకొన్న పలు సమస్యలపై సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ జి. సృజన ప్రత్యేక దృష్టి పెట్టారు. సోమవారం నాడు వన్ డే--వన్ వార్డ్' కార్యక్రమంలో భాగంగా కొంపల్లి సర్కిల్-56 పరిధిలోని కొంపల్లి వార్డ్ లోని నార్త్ ఎన్‌సీఎల్ కాలనీ అక్కడి అన్ని పార్టీల నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని పలు కాలనీలను సందర్శించిన కమిషనర్ స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పట్టణ సమస్యలను ప్రత్యక్షంగా గుర్తించి త్వరితగతిన పరిష్కరించేందుకు ఉద్దేశించబడిందని అధికారులు తెలిపారు. అనంతరం ఎస్ఎన్ఆర్ గార్డెన్స్‌లో జరిగిన సమావేశంలో డివిజన్ లోని ఉన్న డ్రైనేజీ,పారిశుధ్యం,వీధి దీపాలు,రోడ్లు,పార్కులు తదితర అంశాలపై స్థానికులు పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. ప్రజలతో నేరుగా మమేకమై సమస్యల పరిష్కారానికి కృషి చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. వర్షాకాల రావడంతో ఎక్కడ కూడా నీరు నిల్వ ఉండకుండా ముందస్తు చర్యలు చేసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్, డిప్యూటీ కమిషనర్ లావణ్య,సంబంధిత. అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు సభ్యులు,రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీ సంఘాల సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత





**రాయికల్-మీడియా టుడే-జూలై 20:**
రాయికల్ మండలం కొత్తపేట నాగాలయ ఆవరణలో, మూటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో, శివాజీనగర్ శివాలయ ఆవరణలో విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ రాయికల్ ప్రఖండ ఆధ్వర్యంలో బజరంగ్ దళ్ సేవా సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దర్మ పరిరక్షణతో పాటు పర్యావరణ పరిరక్షణకు శ్రీకారం చుట్టినట్లు... పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట, మూటపల్లి, శివాజీనగర్ ల సర్పంచులు మీనుగు రాజగంగు అంజయ్య, సంగెం కీర్తన రమేష్, బోదాసు చంద్రశేఖర్, ఉప సర్పంచ్ బోదాస్ రాజేష్, కార్యదర్శి మహమ్మద్ అమీర్, బజరంగ్ దళ్ కార్యకర్తలు వినయ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మర్కూక్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏసిపి





**మర్కుక్ జులై 20 మీడియా టుడే**
గజ్వేల్ ఏ సి పి ఖ. నర్సింలు, వార్షిక తనిఖీ నిమిత్తం మర్కూక్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణ మొత్తం పరిశీలించి, స్టేషన్‌లోని అన్ని విభాగాలను తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు, రికార్డులు, కేసు ప్రాపర్టీ, స్టేషన్ ఆవరణలో ఉన్న కేసు సంబంధిత వాహనాలను పరిశీలించారు. అదేవిధంగా, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులతో గౌరవప్రదంగా, మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. మర్కూక్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న సైబర్ క్రైమ్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, సీసీటీఎన్ఎస్ (జజుచీూ) తదితర విభాగాల పనితీరును సమీక్షించి, సంబంధిత సిబ్బందికి అవసరమైన సూచనలు అందజేశారు .అలాగే, పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే ఆర్థిక నేరాలు, దొంగతనాలు మరియు ఇతర నేరాల దర్యాప్తు విషయంలో మర్కూక్ ఎస్ఐ ూఖ యూనస్ అహ్మద్ అలీ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బందికి పలు సూచనలు చేసి, దర్యాప్తును నిష్పాక్షికంగా, వేగవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ వార్షిక తనిఖీలో గజ్వేల్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ రవి రాజు కూడా పాల్గొన్నారు.

# బైక్ దొంగను పట్టించిన సీసీ కెమెరాలు

**రాయికల్-మీడియా టుడే-జూలై 20:**
రాయికల్ పట్టణానికి చెందిన పారిపెల్లి మల్లయ్య తన ఇంటి మందు ఈ నెల 18 మద్యాహ్నం తన బైక్ హీరో హెచ్‌ఎఫ్ డీలక్స్ ను పార్క్ చేసి ఇంట్లోకి వెళ్ళి.... సాయంత్రం బయటకు వచ్చి చూడగా బైక్ కనిపించలేదు. బైక్ గురించి చుట్టుపక్కల వెతుకగా దొరకగక పోవడంతో పిఎస్ లో ఫిర్యాదు చేశాడు. ఎస్సై సుధీర్ రావు కేసు నమోదు చేసి పట్టణంలోని సీసీ కెమెరాలను పరిశీలించగా యువకుడు బైక్ దొంగిలించి వెళ్తున్న దృశ్యాలు కనిపించాయి. వీటి ఆధారంగా నిందితుడిని గుర్తించి నమ్మదగిన సమాచారం మేరకు కొత్తపేట గ్రామంలో వాహనాలను తనిఖీ చేయుచుండగా నిందితుడు బైక్ తో తారసపడ్డాడు. పోలీసులను చూసి నిందితుడు పారిపోయే ప్రయత్నం చేయగా పోలీసులు పట్టుకొని విచారించగా నిందితుడు తన పేరు దేవసోత్ సంతోష్ అని మొగలంపల్లి తాండా, మండలం బాన్సువాడ, జిల్లా కామారెడ్డి అని తెలిపి తాను చేసిన నేరం ఒప్పుకున్నాడు. ఎస్సై సుధీర్ రావు నిందితుడి నుండి బైక్ ను స్వాధీనం చేసుకొని... అరెస్టు చేసి పిఎస్ కు తరలించారు.





# SIR ప్రక్రియలో బీూలు అప్రమత్తంగా వ్యవహరించాలి: నల్లెంకి ధన్ రాజ్ గౌడ్



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్)**
**జూలై 20 న్యూస్**
కేఎల్ఆర్ గారి ఆదేశాల మేరకు డాక్టర్స్ కాలనీ డివిజన్‌లోని భగత్ సింగ్ నగర్‌లో బూత్ స్థాయి ఏజెంట్లు (బీూలు) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ూ×= ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయడం, ఓటర్ల జాబితాలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ మాట్లాడుతూ, బీూలు సంబంధిత బీూలతో సమన్వయంతో పనిచేసి ఓటర్ల జాబితాలో ఎలాంటి అవకతవకలు చోటుచేసుకోకుండా చూడాలని సూచించారు. ూ×= ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆయన కోరారు. సమావేశంలో బీూలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103